సమావేశము - VI
వాల్యూము - 1
నెం. 3

వెల : రూ. 91-00
09 సెప్టెంబర్, 2020
బుధవారం,
(శక సం. 1942,
భాద్రపద బ. - 7)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	జీరో అవర్	...	21
3.	ప్రభుత్వ బిల్లులు :	...	28
	(a) 2020, తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల పదవుల రద్దు బిల్లు.		
	(b) 2020, తెలంగాణ భూమిపై హక్కులు మరియు పట్టాదారు పాసు పుస్తకాల బిల్లు.		
	(c) 2020, తెలంగాణ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు.		
	(d) 2020, తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు.		
4.	కోవిడ్-19 (కరోనా వైరస్)పై లఘు చర్చ	...	40

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఆరవ సమావేశము - మూడవ రోజు)

బుధవారము, సెప్టెంబర్ 9, 2020

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR. SPEAKER:- Please resume your seats.

ప్రశ్న నెం.440

సర్వ శ్రీ/శ్రీమతి హరిప్రియ బానోత్, పద్మ దేవేందర్ రెడ్డి, యం.అజ్మీర రేఖ, సుంకె రవిశంకర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) కళ్యాణలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు లబ్ధి పొందిన కుటుంబాలు / వ్యక్తుల సంఖ్య ఎంత;

(బి) సదరు పథకానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత;

(సి) ఆ వివరాలేమిటి ?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ గంగుల కమలాకర్):- (ఎ) 2014-15 నుండి 20-21లోని ఈ తేదీ వరకు బి.సి.లు, ఇబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనారిటీలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఇప్పటివరకు రూ.7,14,575 కుటుంబాలు ప్రయోజనం పొందాయి.

వరుస సంఖ్య	శాఖ	ప్రయోజనం పొందిన కుటుంబాల సంఖ్య
1	బి.సి. సంక్షేమ శాఖ	**304206**
2	మైనారిటీల సంక్షేమ శాఖ	**162079**
3	గిరిజన సంక్షేమ శాఖ	**94193**
4	పెద్యూలు కులాల అభివృద్ధి శాఖ	**154097**
	మొత్తం	**714575**

(బి) 2014-15 నుండి 2020-21లోని ఈ తేదీ వరకు బి.సి.లు, ఇబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనారిటీల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిమిత్తం ఇప్పటివరకు ప్రభుత్వం రూ.5556.44 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేసింది.

(సి) 2014-15 నుండి 2019-20 సంవత్సరం వరకు బి.సి.లు, ఇబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనారిటీల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద శాఖల వారీ వివరాలను సభా సమక్షంలో పేర్కొన్న విధంగా క్రింద ఉంచడమయింది.

వరుస సంఖ్య	శాఖ	ఖర్చు చేసిన మొత్తం (రూ. కోట్లలో)
1	బి.సి. సంక్షేమ శాఖ	**2523.68**
2	మైనారిటీల సంక్షేమ శాఖ	**1197.65**
3	గిరిజన సంక్షేమ శాఖ	**701.11**
4	పెద్యూలు కులాల అభివృద్ధి శాఖ	**1134.01**
	మొత్తం	**5556.44**

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): اسپیکر صاحب! کورونا پر بولنے کے لئے ہماری پارٹی کو صرف چھ منٹ دئے گئے ہیں۔ میں بیس سال سے اس ہاؤز میں ممبر ہوں۔ ماضی میں ایسا کبھی نہیں ہوا۔ اس سے پہلے 11-15 سیاسی پارٹیاں بھی ہوتی تھیں تو بھی ایسا کبھی نہیں ہوا بلکہ ہمیں بولنے کے لئے درکار وقت دیا جاتا تھا۔ اگر میں آداب صاحب، کیسے ہیں صاحب؟ خیریت سے ہیں صاحب؟ شکریہ صاحب بولوں تو چھ منٹ ختم ہو

جائیں گے۔ "سی۔او۔آر۔او۔این۔اے۔" بولنے تک چھ منٹ ختم ہو جاتے۔ صاحب! اگر ایسا ہے تو ٹھیک ہے، آپ لوگ خود ہی ہاؤز کو چلائیے، ہم لوگ یہاں آئیں گے بھی نہیں۔ یہ صحیح نہیں ہے صاحب۔ آپ کو انصاف کرنا چاہئے۔ آپ بتائیے کہ اگر اے پی اسمبلی میں کسی پارٹی کا ایک ہی ممبر ہوتا تب بھی کسی اہم موضوع پر اس کو کم از کم تیس منٹ بات کرنے کا موقع دیا جاتا تھا۔ اس وقت میں نے اپنے پانچ ممبروں کو لے کر ہاؤز میں اپنی پارٹی کی قیادت کی تھی۔ آج ہم چھ منٹ میں کورونا پر کیا بولیں گے صاحب؟ آپ بولئے کہ کیا یہ کوئی انصاف ہے؟

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! آپ جانتے ہیں کہ کورونا پر مکمل بحث 90 منٹ کی ہے۔ اس میں پارٹیوں کے ممبروں کی تعداد کے حساب سے وقت دینے کا فیصلہ کیا گیا ہے۔ اس سے زیادہ اس میں کچھ بھی نہیں ہے۔ پارٹیوں کے ممبروں کی جو تعداد ہے، اس لحاظ سے وقت طے کیا گیا ہے۔ جملہ 90 منٹ کو مختلف پارٹیوں کے درمیان تقسیم کیا گیا ہے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): اسپیکر صاحب! میں کچھ بھی نہیں بولوں گا۔ آپ خود سوچئے کہ کورونا کی وجہ سے آج ساری دنیا تھم گئی ہے۔

World has stopped, everything has stopped, people are dying, economy is falling, people are losing jobs and health workers are losing their lives. On such an important issue, where the world is at halt, do you want to give us only six minutes for discussion?

صاحب! میں آپ سے لڑنا نہیں چاہتا۔ .I do not want to fight آپ کا اختیار ہے۔ آپ جو بولیں گے، ہم وہ سنیں گے۔ آپ ہمیں چھ منٹ بات کرنے کا موقع دے رہے ہیں، ٹھیک ہے۔ ہم چھ منٹ ہی بول کر چلے جائیں گے۔ لیکن یہ اچھا نہیں ہے۔ ہم اتنا بول رہے ہیں، لیکن اس کے بعد بھی آپ ہمیں مائک نہیں دے رہے ہیں۔ میں پانچ مرتبہ ایم ایل اے منتخب ہوا ہوں، مگر میں نے ایسا کبھی نہیں دیکھا۔ یہ بات صحیح ہے کہ یہ Question Hour ہے، لیکن کورونا ایک اہم موضوع ہے جس پر ہمیں بولنا پڑے گا۔ ہم خاموش کیسے بیٹھیں گے؟ ایسا نہیں ہو سکتا۔ آپ نے Bulletin جاری کیا ہے جس میں ہماری پارٹی کے لئے صرف چھ منٹ دئے گئے ہیں۔

MR. SPEAKER:- Please cooperate Akbar Saab. Please cooperate.

SRI AKBARUDDIN OWAISI:- Sir, I am not fighting, I am only requesting you to kindly look into it.

ہم اتنا بولنے کے بعد بھی آپ ہمیں مائک نہیں دینا چاہتے۔

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! یہ Question Hour چل رہا ہے۔ Question Hour کو چلنے دیجئے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): صاحب! یہ ایک بہت ہی اہم اور ضروری بات ہے۔

You have laid a paper and if you want to go by the rules, then I will take out the rule book and also mention what the relevant rule says. I can protest on that.

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! Question Hour ہونے دیجئے۔

جناب اکبر الدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): ٹھیک ہے صاحب یہ Question Hour ہے۔ لیکن آپ کورونا پر بات کرنے کے لئے اگر ہمیں صرف چھ منٹ دیں گے تو ہم چھ منٹ میں کیا بولیں گے صاحب؟

MR. SPEAKER:- Please cooperate Akbar Saab. Please cooperate.

SRI AKBARUDDIN OWAISI:- Sir, I am sorry to say that if this is how democracy is going to run and this House is going to run, then God save the democracy and the House.

کورونا جو اتنا اہم مسئلہ ہے، اس پر بات کرنے کے لئے ہمیں اتنا کم وقت دیا جا رہا ہے، یہ بہت ہی غلط بات ہے صاحب۔ آپ نے اس کے لئے Bulletin جاری کیا ہے۔ یہ چھ منٹ کا وقت تو ہمارے لئے بالکل ہی ناکافی ہے۔ آپ ہمیں بولنے کے لئے مائک بھی نہیں دے رہے ہیں۔ آج جس انداز سے یہاں پر کام ہو رہا ہے، وہ مستقبل میں ایک مثال بن جائے گی اور بعد میں بھی ایسا ہی انداز اختیار کیا جائے گا۔ یہ کوئی اچھا precedent نہیں ہے۔ آج اس طرح سے ہاؤز کو چلایا جا رہا ہے تو مستقبل میں کوئی بھی کسی بھی طرح اس ہاؤز کو چلا سکتا ہے۔ ہمارا چھ منٹ کا وقت بھی آپ کسی اور پارٹی کو دے رہے ہیں صاحب۔

10.10 ఉ. **శ్రీమతి బానోతు హరిప్రియ:-** యత్ర నార్యంస్తు పూజ్యంతే తత్ర దేవతా రమంతే – స్త్రీలు పూజింపబడిన చోట దేవతలు ఉంటారని అంటారు. కానీ ఆ స్త్రీనే ఒక నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డగా పుడితే , ఆ నిరుపేద తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లి అనేది భారమని భావిస్తున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వరమే ఈ కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం. బడుగు, బలహీన, హరిజన, గిరిజన, మైనారిటీ బ్యాక్వర్డ్ కుటుంబాలకు ఈ కళ్యాణ లక్ష్మి పథకమనేది ఒక వరంగా మారింది. ఈ పథకం ద్వారా ఎన్నో సామాజిక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బాల్య వివాహాలు అరికట్టగలిగాము. భ్రూణ హత్యలు కూడా తగ్గాయి. ఈ చెక్కులు ఇచ్చే సమయంలో ఎంతో మంది నిరుపేద తల్లిదండ్రులు వాళ్ల కళ్ల నిండా నీళ్లు నింపుకొని, వారి గుండె నిండా ధైర్యంతో కేసీఆర్ గారు మా దైవం అని చెప్పిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే ఈ నిరుపేద కుటుంబాలకు అమౌంటు అందే విషయంలో కొంత జాప్యం జరుగుతోంది. ఆ జాప్యం లేకుండా వాళ్ల పెళ్లి రోజున లేదంటే కనీసం పెళ్లయిన తర్వాత నిర్దిష్ట గడువులోగా ఈ మొత్తాన్ని అందించే విధంగా భవిష్యత్తులో ఏవైనా ప్రతిపాదనలున్నాయా? దయచేసి మంత్రిగారు చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీమతి యం. పద్మా దేవేందర్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. పేదింటి ఆడబిడ్డ పెళ్లి కోసం, ఆ పెళ్లికి ఆర్థిక చేయూతనిచ్చి, ఆ బిడ్డ తల్లిదండ్రులకు అండగా నిలబడడం కోసం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కళ్యాణ లక్ష్మి పథకాన్ని తీసుకురావడం జరిగింది. ముందు రూ.50 వేలతో మొదలుపెట్టి, తర్వాత రూ.75 వేలు చేసి, తదనంతరం రూ.1,00,116 చేసి పేదింటి ఆడబిడ్డ పెళ్లి ఖర్చు నిమిత్తం ఇవ్వడం జరిగింది. దేశంలో ఎక్కడా కూడా లేని పథకం ఇది, చాలా మంచి పథకం. దీని ద్వారా బాల్య వివాహాలను అరికట్టగలిగాము. ముఖ్యంగా మేము భయపడిందేమంటే సంక్షేమ పథకాలకు ఇబ్బంది వస్తుందేమోనని అనుకున్నాం కానీ ఇంత ఆర్థికమాంద్యంలో కరోనాను సమర్థవంతంగా ఒకవైపు ఎదుర్కొంటూనే ఎక్కడా కూడా ఈ సంక్షేమ పథకాన్ని ఆపకుండా కొనసాగించడం జరిగింది. మొన్నటికి మొన్న మా నియోజకవర్గంలో దాదాపుగా ఏడెనిమిది వందల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇంత ఇబ్బందికరమైన పరిస్థితులున్నా ఈ సంక్షేమ పథకాన్ని ఆపకుండా కొనసాగించడం ఒక గొప్ప విషయంగా భావిస్తున్నాం. మంత్రిగారిని పర్టిక్యులర్‌గా రెండు, మూడు ప్రశ్నలు అడగదలుచుకున్నాను. బర్త్ సర్టిఫికేట్ దగ్గర చాలా ఇబ్బందులు పడుతున్నారు. చదువుకోని వారు ఈ సర్టిఫికేట్‌ను ఎక్కడ నుండి తీసుకురావాలి? వాళ్లు హాస్పిటల్స్ నుంచి తీసుకొస్తే కొన్ని సందర్భాలలో రిజెక్ట్ అవుతోంది. కావున దీనికి సంబంధించి కొంత స్పెషల్ ప్రొవిజను పెడితే బాగుంటుంది. ప్రేమ వివాహాలు/కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు ఆ పెళ్లిళ్లను ఆమోదించడం లేదు. ఆ సందర్భంలో ఆ అమ్మాయికి కళ్యాణ లక్ష్మి వర్తించడం లేదు కాబట్టి దీనికి ఒక ప్రొవిజను పెడితే బాగుంటుంది. మంత్రిగారు జిల్లాల వారీగా వివరాలు ఇచ్చారు. నియోజకవర్గాల వారీగా వివరాలు ఇస్తే, మేము పబ్లిక్‌లోకి పోయినపుడు, కళ్యాణలక్ష్మి పథకానికి ప్రభుత్వం ఇంత ఖర్చు చేస్తోందని చెప్పుకునే అవకాశం మాకుంటుంది. కాబట్టి నియోజకవర్గాల వారీగా కూడా వివరాలు ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి అజ్మీరా రేఖ:- అధ్యక్షా, వాస్తవానికి ఈ కొవిడ్-19 పరిస్థితుల్లో కూడా నేను మొన్న ఏజన్సీ ప్రాంతంలో ఒక్కొక్క మండలంలో 300 చెక్కులు ఇస్తే చాలా సంతోషపడ్డారు.

ఎందుకంటే ఒక్కొక్క ఇంట్లో రెండు రెండు చెక్కులు కూడా ఇవ్వడం జరిగింది. ఆడపిల్ల గురించి ఎవ్వరూ ఆలోచించలేదు. గతంలో చూశాం, ఆడపిల్ల పుడితే ఎంతో మంది తల్లిదండ్రులు బాధ పడేవారు, స్పెషల్‌గా ట్రైబల్స్ అయితే అమ్మాయిలను అమ్ముకునే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు ఈ కళ్యాణలక్ష్మి పథకం అమలు చేయడం వల్ల ఆడపిల్ల పుట్టినా ఎంతో మంది పేద తల్లిదండ్రులు కూడా సంతోషపడుతున్నారు. ఈ పథకం క్రింద ఇచ్చే మొత్తాన్ని పెళ్లి రోజే ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే, పేదవారు తమ ఆడపిల్ల పెళ్లి చేయడానికి బయటి నుంచి అప్పులు తెచ్చి చేస్తున్నారు, ఆ అప్పులకు వడ్డీ కట్టడం జరుగుతోంది. కాబట్టి కళ్యాణలక్ష్మి చెక్కును పెళ్లి రోజే ఇస్తే బాగుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సుంకె రవి శంకర్:- ధన్యవాదాలు అధ్యక్షా. 18 ఏళ్ల క్రితం ములుగు జిల్లా, భాగ్యతండాలో ఉన్నటువంటి పరిస్థితులు గుర్తుకొస్తున్నాయి. ఒక మనసున్న మహోన్నత వ్యక్తి పాలనాదక్షుడైతే ఈవిధమైన ఉపయోగకరమైన పథకాలు పుట్టుకొస్తాయని ఈ రాష్ట్రాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని చూస్తే గుర్తుకొస్తోంది. ఈ కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేయడం వల్ల రాష్ట్రంలో బాల్య వివాహాలు లేకుండా పోయాయి. నోబెల్ శాంతి పురస్కార గ్రహీత సత్యార్థి ప్రకాష్, ఆనాడు ఎంపిగా ఉన్న నేటి ప్రధాన మంత్రి మన రాష్ట్రానికి వచ్చినపుడు - ఈ ప్రపంచంలో, ఈ దేశంలో బాల్య వివాహాలు లేనటువంటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలోని తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని మన ప్రభుత్వాన్ని, కేసీఆర్ గారిని అభినందించడం జరిగింది. బడుగు బలహీన వర్గాల జీవితంలో వెలుగులు నింపి వారి జీవితాలను బాగు చేసే విధంగా ఈ పథకం అమలవుతోంది. 18ఏళ్ల క్రితం పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే భూములు కుదువబెట్టి, లేదా ఇళ్లు అమ్ముకుని చేయవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకం రూ.50 వేలతో మొదలైంది, నేడు లబ్ధిదారులు రూ. 1,00,116 లు తీసుకోవడం జరుగుతోంది. మా నియోజకవర్గంలో మొన్నటికి మొన్న పది రోజుల్లో ఈ పథకం క్రింద సుమారుగా రూ.7 కోట్లు పంపిణీ చేశాం. గౌరవ మంత్రివర్యులను సూటిగా అడుగుతున్నదేమంటే, ఒక నిర్ణీత గడువు లోపుల ఈ మొత్తాన్ని ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలు అందిస్తే బాగుంటుందని మనస్ఫూర్తిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- గౌరవ మహిళా సభ్యులు హరిప్రియ గారు, పద్మా దేవేందర్ రెడ్డిగారు, అజ్మీరా రేఖ గారు, అలాగే గౌరవ సభ్యులు రవి శంకర్ గారు మాట్లాడుతూ కొన్ని ప్రశ్నలు అడిగారు. ఏ తల్లిదండ్రులైనా తమ బిడ్డ పెళ్లి ఘనంగా చేయాలని అనుకుంటారు. ఆర్థికపరమైన ఇబ్బందులున్నపుడు తమ బిడ్డ కోసం భూమి కుదువబెట్టడం, చివరికి అప్పుకు అప్పు, మిత్తికి మిత్తి అయి భూమి అమ్ముకునే పరిస్థితి ఉండేది. అటువంటి నిరుపేదలను ఆదుకోవడానికి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ ప్రపంచంలో ఎన్నో దేశాలున్నాయి, ఆ దేశాలలో ఎన్నో రాష్ట్రాలున్నా ఎవరికీ రాని ఆలోచన చేసి పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. ఇది చాలా సంతోషకరమైన విషయం.

కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి లబ్ధిదారుల జిల్లాల వారీ సమాచారంతోబాటు నియోజకవర్గాల వారీగా కూడా సమాచారం ఇవ్వాలని సభ్యులు కోరారు. ఆ డేటా కూడా ఉంది, త్వరలోనే అన్ని నియోజకవర్గాలకు పంపిస్తాం. ఎక్కడా కూడా ఇబ్బంది లేదు. కళ్యాణ లక్ష్మి చెక్కు పెళ్లి మండపంలోనే ఇస్తే బాగుంటుందని అన్నారు. డెఫినెట్‌గా అలానే ఇస్తాం, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమేరకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ పథకానికి సంబంధించి చాలా అప్లికేషన్స్ వస్తున్నాయి. క్రింది స్థాయిలో ఎంక్వైరీ చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. ట్రాన్స్‌పరెన్సీ ఉండాలని సమగ్రంగా ఎంక్వైరీ చేస్తున్నాం, దాని వల్ల కొంత ఆలస్యం జరుగుతోంది. సమాచారం ఎప్పుడు అప్‌లోడ్ అయితే అప్పుడు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కరోనా వల్ల ఆర్థిక ఇబ్బందులున్నా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంత ఆర్థిక ఇబ్బందులున్నా ఇలాంటి పథకాలు ఆగకూడదని ఈ కరోనా సమయంలో

రూ.1100కోట్లు రిలీజ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అప్ టు డేట్ ఇవ్వడం జరిగింది. పేదింటి ఆడబిడ్డల పెళ్లి ఘనంగా జరుపుకోవాలని, సోదరీమణులకు ఇబ్బంది కలుగకూడదని, ఆర్థికపరమైన ఇబ్బందులున్నా రూ.1100 కోట్లు ఇవ్వడం జరిగింది. కావున ఆడబిడ్డల తరపున నేను ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

గౌరవ సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రేమ వివాహాలు చేసుకున్న అమ్మాయిల సమస్యను ఎలా పరిష్కరిస్తారని అడిగారు. నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అమ్మాయి ప్రేమ వివాహం చేసుకున్నా తల్లి పేరు మీదే చెక్కు ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ అమ్మాయి పేరు మీద ఇవ్వాలంటే ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లవలసి ఉంటుంది. అలాంటి అవకాశం ఉంటే అమలు చేస్తాం.

సాధ్యమైనంత వరకు పెళ్లి మండపంలోనే చెక్కు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. బర్త్ సర్టిఫికేట్ లేని వాళ్లకు ఇబ్బంది కలుగుతోందన్నారు. బర్త్ సర్టిఫికేట్ లేని వారికి ఆల్‌రెడీ ఆధార్ కార్డు మీదే క్లియర్‌గా శాంక్షన్ చేస్తున్నాం. ఎక్కడ ఇబ్బంది ఉన్నా ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. గత పదిహేను రోజుల వరకు ఉన్న దరఖాస్తులను పరిశీలించి అప్‌డేటెడ్‌గా ఇచ్చాం. ఇది చాలా శుభ పరిణామం. నిరుపేద ఆడబిడ్డల పక్షాన నేను ఒక మంత్రిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మేము చెక్కులు ఇస్తున్నపుడు ఆడ బిడ్డల తల్లిదండ్రుల కళ్లల్లో ఆనంద భాష్పాలు రాలుతున్నాయి. తల్లిదండ్రులను, అన్నలను పెళ్లికి డబ్బులు అడిగినా ఇవ్వలేదు, మా ముఖ్యమంత్రి గారు ఒక తోబుట్టువుగా, ఒక మేనమామగా ఆదుకుంటున్నారని ఆనంద భాష్పాలు రాలుస్తున్నారు. చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.444 (2)

సర్వశ్రీ కె.పి.వివేకానంద్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి.. ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సమాచార సాంకేతిక విజ్ఞాన మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) టి హబ్ నుండి సాధించిన విజయాలేమిటి;

(ఆ) ఇప్పటి వరకు టి హబ్ క్రింద ఏర్పాటైన స్టార్టప్ కంపెనీలు, కల్పించిన ఉద్యోగాల సంఖ్య ఎంత;

(ఇ) టి హబ్ విజయం తర్వాత, టి హబ్-2 ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఈ) టి హబ్-2 కోసం నిర్ణయించి లక్ష్యాలు, వాటి వివరాలేమిటి?

మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సమాచార సాంకేతిక విజ్ఞాన మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):- (అ) టిహబ్ 2015, నవంబరులో ఏర్పాటు చేయడమయింది. గత ఐదు సంవత్సరాలలో దేశంలోనే పెద్ద, .ఉత్తమ టెక్నాలజీ ఇంక్యుబేటర్‌గా రూపొందింది. ఈ కాల పరిమితిలో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీల సంఖ్య 400 నుండి 2000 కి మించి పెరిగింది. టి హబ్ ద్వారా 400 కి పైబడిన కంపెనీలు కార్పోరేట్ వినూత్న కార్యక్రమాలను చేపట్టాయి.

(ఆ) టి హబ్ 1120 స్టార్టప్ కంపెనీలకు మద్దతు ఇవ్వగా అవి రూ.1800 కోట్లకు నిధుల సమీకరణలను పెంచి, 25000 మంది అభ్యర్థులకు ఉపాధి నిచ్చాయి.

(ఇ) అవునండీ

(ఈ) 4000 మంది ప్రజలకు 3.5 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని సమకూర్చడానికి రూ.276.22 కోట్ల మొత్తం వ్యయంతో రాయదుర్గం ప్రాంతంలోని 3 ఎకరాల భూమిలో టి హబ్ -II వ దశను నిర్మించడమవుతున్నది. 2020 సంవత్సరం చివరి నాటికి నిర్వహణలోకి వస్తుంది. నిర్ణీత సమయంలో 1000 కి పైబడిన స్టార్టప్‌లను ఏర్పాటు చేయడమవుతుంది.

శ్రీ కె.పి.వివేకానంద:- అధ్యక్షా, టి - హబ్ మన హైదరాబాదు నగరంలో సక్సెస్ అయి, రెండో టి - హబ్ ఈ సంవత్సరం చివరి నాటికి ప్రారంభోత్సవం చేసుకోబోవడం చాలా సంతోషం. పట్టణీకరణ తరుణంలో ద్వితీయ శ్రేణి నగరాలైన కరీంనగర్, వరంగల్, నిజామాబాదు వంటి నగరాలలో

ఉన్న ఔత్సాహికులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తోందా చెప్పాలని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. టి హబ్ 1120 స్టార్టప్ కంపెనీలకు మద్దతు ఇవ్వగా అవి రూ.1800 కోట్లకు నిధుల సమీకరణలను పెంచి, 25000 మంది అభ్యర్థులకు ఉపాధి ఇవ్వడం చాలా సంతోషం.

10.20 ఉ. అయితే దీంట్లో కొంతమంది స్టార్టప్స్ మొదట్లో కొంచెం ఉత్సాహంతో ప్రారంభించినా మధ్యలో అనేక కారణాల వల్ల వాళ్లు విత్‌డ్రా అయిపోయి ఇబ్బంది అవుతున్నది. అలాంటి వారిని కూడా గుర్తించి వారికున్న ఇబ్బందులు గానీ వారికి ఎదురవుతున్న సమస్యలు గానీ అన్ని విధాలుగా అంటే ఇన్‌సెంటివ్స్ ద్వారా గానీ టెక్నికల్‌గా కూడా అవసరమనుకుంటే ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కంపెనీలు హైదరాబాదు నగరంవైపు చూస్తున్నారు కాబట్టి వారికి సహాయం అందే విధంగా వారికి ఎక్కడైతే లోటుపాట్లు వస్తున్నాయో, సమస్యలు ఎదురవుతున్నాయో అలాంటి వారికి సాంకేతికంగా ఇంకా గ్యాప్స్ ఉంటే వాటిని ఫిలప్ చేసే విధంగా, వారిని ఉత్సాహపర్చడానికి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం ముందుకొస్తే మధ్యలో ఆగిపోయిన స్టార్టప్స్ కూడా ముందుకు తీసుకెళ్లడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మొదటి సమాధానంలో సుమారు 400 పైబడి కంపెనీలు కార్పోరేట్‌తో వివిధ కార్యక్రమాలు చేపట్టాయని చెబుతున్నారు. ఈ సక్సెస్ స్టోరీస్ ఏవైతే ఉన్నాయో వారిని అనేక ఇంజనీరింగు కళాశాలలు కానివ్వండి, ప్రభుత్వానికి సంబంధించిన కళాశాలలు కానివ్వండి వీరందరికీ సక్సెస్ స్టోరీస్ తెలియజేసినట్లైతే వారు దాని నుండి ప్రోత్సాహం పొంది ఈ రంగంలో ముందుకు రావడానికి అవకాశముంటుంది. కాబట్టి ఈ సక్సెస్‌ఫుల్ స్టార్టప్ స్టోరీస్‌ను చక్కగా ప్రచురించినట్లైతే అందరికీ ఈ యొక్క రంగంలో రావడానికి ఉత్సాహం ఉంటుంది. చివరగా నంబర్ ఆఫ్ స్టార్టప్స్ ఇప్పటికి కూడా టి-హబ్-1తోబాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా వారి చిన్నతనం నుంచే కోడింగ్, డీ కోడింగ్ స్టార్టప్స్ చేయాలని అనేక రంగాలలో ఉత్సాహం చూపుతున్నారు. అలాంటివారిని కూడా గుర్తించి ప్రత్యేకమైన సెల్ ఏర్పాటుచేసి ఉత్సాహం ఉన్నవారిని ప్రోత్సహించినట్లైతే తప్పకుండా మనం అనుకున్న లక్ష్యం నెరవేరడానికి అవకాశముంటుందని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. జీవన్ రెడ్డి:– అధ్యక్షా, టి-హబ్ అనేది గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారి మానసపుత్రిక. ఎందుకంటే టి-హబ్‌ను కేంద్రం కూడా అనేక సందర్భాలలో ప్రశంసించడం జరిగింది. అదే విధంగా తెలంగాణ వచ్చాక ఏమొచ్చిందంటే మనం గర్వంగా చెప్పుకునే అంశాలలో టి-హబ్ కూడా అగ్రభాగాన ఉన్నదని అనుకోవచ్చు. ఎన్నో కొత్త ఆవిష్కరణలకు వేదికైన టి-హబ్ విస్తరించే ప్రణాళికలో పురోగతి గురించి మంత్రి గారిని వివరించాల్సింగా తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఇటీవలి కాలంలో కరోనా సమయంలో కూడా కొన్ని నూతన ఆవిష్కరణలు జరిగాయి. వాటి గురించి కూడా సభకు తెలియజేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా టి-హబ్, వి-హబ్ అంటే తేడా ఏమిటనేది తెలియజేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మన ఐ.టి ఎగుమతులలో టి-హబ్ పాత్ర ఎంతవరకుందనేది సభకు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇటీవలి కాలంలో కేంద్ర మంత్రి పీయూష్‌గోయల్ గారు కూడా కొన్ని విషయాలను పేర్కొన్నారు. అనేక రాష్ట్రాలు మనం ప్రవేశపెట్టిన టి-హబ్‌ను అగ్రిమెంట్ చేసుకుని అమలు చేస్తున్నారు. కాబట్టి ఆయా రాష్ట్రాల వివరాలను కూడా తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనది వ్యవసాయ ఆధారిత ప్రాంతం, ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమనేది తమరికి తెలుసు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు వ్యవసాయం గురించి అనేక వేదికల మీద నూతన ఉత్పత్తుల డిమాండ్ల అంశాలు, స్టార్టప్ అంశాలకు సంబందించిన వాటిపై దృష్టి కేటాయించాలని చెప్పినట్లుగా నూతనంగా స్టార్టప్ కంపెనీలు వస్తున్నాయా అనేది సభకు తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సైదిరెడ్డి:– అధ్యక్షా, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలకు సి.ఇ.ఓలుగా మన భారతీయులు పనిచేస్తున్నారు. మన భారత దేశంలో చదివి అమెరికా లాంటి దేశాలకు వెళ్లి సి.ఇ.ఓలుగా ఉన్నారంటే వీటన్నింటికి కారణం మన దగ్గర ఒక ఎకో సిస్టం అనేది లేకుండా పోయింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మన యువతకు ఆశా

కిరణమైన మన ఐ.టి మంత్రి కేటీఆర్ గారు ఎకో సిస్టం ఏర్పాటు చేయడానికి మన ISB, IIIT వంటి కళాశాలలకు వెళ్లి అందరితో మాట్లాడి ఏది చేస్తే బాగుంటుందని చర్చించి టి-హబ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దీంట్లో భాగంగా రతన్‌టాటా గారు ఓపెనింగ్‌కు వచ్చినప్పుడు వారు చెప్పిందేమంటే T-Hub is the new face of India. అంటే రతన్ టాటా లాంటి వ్యక్తులు అంత గొప్పగా ఈ ప్రాజెక్టును పొగిడారు. నేను మన ఐ.టి శాఖ మంత్రిగారితో కలిసి దండు మల్కాపూర్ వెళ్లినప్పుడు యువ పారిశ్రామికవేత్తలను చేయడానికి అలాగే బ్రాండ్ హైదరాబాదు, బ్రాండ్ ఇండియాను తయారు చేయడానికి దేశం మొత్తం మీద మొదటి ప్రాజెక్టు టి-హబ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దీంట్లో రూరల్ యువతకు కూడా అవకాశాలు పెరగడానికి చర్చ చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే వాట్సాప్ లాంటి ఒక చిన్న యాప్ ప్రపంచం మొత్తంలో కొన్ని లక్షల జాబులను క్రియేట్ చేసింది. అట్లా చేయాలంటే మన దగ్గర స్టార్టప్ కంపెనీలు పెరగాలి. దాంట్లో భాగంగా ఇప్పటిదాకా ఎన్ని స్టార్టప్‌లు జరిగాయి, ఈ స్టార్టప్‌లు రూరల్ బేస్డ్ వారికి ఉపయోగపడుతుంది. అట్లాగే మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ప్రకారం అగ్రి బేస్డ్ ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా ఏమైనా చేస్తున్నారా? అలాగే టి-హబ్ మొదటి ఫేజ్ అయిపోయింది. సెకండ్ ఫేజ్‌కు వచ్చింది. ఈ సెకండ్ ఫేజ్ ఎప్పుడు మొదలవుతుంది? ఇప్పటివరకు టి-హబ్ ద్వారా వచ్చిన ఉద్యోగాలెన్ని వంటి వివరాలన్ని సభకు తెలియజేయాలని ఐ.టి మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. టి-హబ్‌లో టి-బ్రిడ్జ్ అనే దాని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో మన రూరల్ యువతకు ఉపయోగపడే విధంగా చూడటం గురించి కూడా వివరించాలని గౌరవ ఐ.టి మంత్రి గారిని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేకానంద గారు అడిగిన దానికి సమాధానంగా దాదాపుగా హైదరాబాదు కేంద్రంగా ఉన్న టి-హబ్‌లో రెండవ దశ 2020 చివరినాటికి అందుబాటులోకి వస్తుంది. కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ పట్టణాలకు కలిపి ఒక్కొక్కచోట పెద్దఎత్తున అంటే కరీంనగర్‌లో రూ.40 కోట్లు, నిజామాబాద్ రూ.50 కోట్లు, వరంగల్ రూ.60 కోట్ల చొప్పున పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వమే డబ్బులు సమకూరుస్తూ ద్వితీయ శ్రేణి పట్టణాలు ఏవైతే ఉన్నాయో అక్కడ కూడా రూరల్ ఇన్నోవేటర్స్, సోషల్ ఇన్నోవేషన్స్ కూడా రావలనే ఉద్దేశంతో చాలా పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని ఎంకరేజ్ చేస్తున్నాము. వివేకానందగారు కార్పోరేట్ ఇన్నోవేటివ్స్ సక్సెస్ స్టోరీస్‌ను షోకేస్ చేయమని చెప్పిన విధంగా తప్పకుండా చేస్తాము. వీటితోబాటు మన రాష్ట్రంలో ఇన్నోవేషన్స్ అనేవి కేవలం హైదరాబాదుకే పరిమితం కాకుండా పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ అని ఒక సంస్థను స్థాపించాము. దానికొక చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ కూడా ఉన్నారు. వారి ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్ అనే ఒక కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. తద్వారా ఆగస్టు,15వ తేదీనాడు జిల్లాలవారీగా యంగ్ ఇన్నోవేటర్స్‌ని, రూరల్ ఇన్నోవేటర్స్‌ని కూడా ఎంకరేజ్ చేస్తున్నాము. 120 కళాశాలలు అదే విధంగా వందల సంఖ్యలో పాఠశాలల్లో ఇప్పటికే ఈ కార్యక్రమం నడుస్తున్నది. ఇంకా కూడా దీనిని వ్యాపింపజేసే ప్రయత్నం చేస్తాము.

గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి గారు వి-హబ్ గురించి అడిగారు. విమెన్ ఇంక్లూజివ్ గ్రోత్ ఉండాలి, ఇన్నోవేషన్‌లో కూడా ఇంక్లూజివ్ అప్రోచ్ ఉండాలనే ఉద్దేశంతో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను కూడా మనం ఎంకరేజ్ చేసే దిశగా వి-హబ్ అనే ఒక ప్రత్యేక సంస్థను ఆనాడు గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌లో భాగంగా చేపట్టాము, అది ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్నది. ఎనిమిది రాష్ట్రాలతో ఇప్పటికే మనం MOUs కుదుర్చుకున్నాము. ఆ రాష్ట్రాలన్నింటికి ఇన్నోవేషన్‌లో మనం పార్ట్నర్‌గా వారితో ముందుకు పోతున్నాం, అందులో గోవా, అస్సాం మొదలైన రాష్ట్రాలు ఉన్నాయి. అంతే కాకుండా వ్యవసాయానికి సంబంధించి ఏమైనా కార్యక్రమాలు చేస్తున్నారా అని సభ్యులు జీవన్ రెడ్డి గారు, సైదిరెడ్డి గార్లు అడిగారు.

10.30 ఉ. గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు వేదికలు ఏవైతే ఎస్టాబ్లిష్‌చేస్తున్నారో, ఆ రైతు వేదికలకు ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇచ్చి, రైతులకు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని

అందించడం ద్వారా వారు ఎప్పుడు హార్వెస్ట్ చేస్తే బాగుంటుంది, ఎప్పుడు సో చేస్తే బాగుంటుంది, ఏ రకమైన పెస్ట్ ఇన్సిడెన్స్ ఎక్కువ ఉంటుంది అనే మెరుగైన సాగు పద్ధతులు నేర్చుకుంటారు. వీటన్నింటి మీద వారికి సమాచారాన్ని అందించే ప్రయత్నం చేస్తాం. వీటితోపాటు నేను ఇందాక చెప్పినట్లుగా డిసెంబర్ 2020 సంవత్సరం నాటికి రెండవ దశ సిద్ధం అవుతుంది. టి-బ్రిడ్జ్ అనే సంస్థ, టి-హబ్లో ఒక అంతర్భాగం. దీని ద్వారా కూడా ఇతర దేశాల నుండి వస్తున్నటువంటి స్టార్టప్లను మనం ఆహ్వానించడం, మన పిల్లలు కూడా ఇతర దేశాలకు వెళ్లేవిధంగా ఒక మాధ్యమాన్ని, ఒక వారధిని టి-బ్రిడ్జ్ ద్వారా చేస్తున్నాము. వీటితోపాటు Telangana Academy for Skill and Knowledge అనే సంస్థ ద్వారా ఔత్సాహిక పిల్లలు ఎవరైతే ఉన్నారో వారిని కూడా ప్రోత్సహిస్తున్నాము. ఈ రకంగా భారతదేశంలోనే ఏ రాష్ట్రం చేయనంత పెద్దమొత్తంలో ఉత్సాహవంతులైన యువతీయువకులకు అంకుర పరిశ్రమలను స్థాపించే వారందరికీ కూడా మన ప్రభుత్వం ఇస్తున్నంత పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఏ ప్రభుత్వం కూడా ఈ దేశంలో ఇవ్వడం లేదని చెప్పడానికి కూడా సంతోషిస్తున్నాను.

ప్రశ్న నెం.424(3)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మోజాం ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,కౌసర్ మొయినుద్దీన్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి & మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వక్ఫ్ భూములను సర్వే చేయడానికి రెండవ సర్వే కమీషన్ను ప్రభుత్వం నియమించిన విషయం, 2002లో కమీషన్ తమ సర్వేను ప్రారంభించి, 2014లో ప్రభుత్వానికి నివేదికను సమర్పించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) రెండవ సర్వే భూముల కోసం గెజిటు ప్రకటనలను జారీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యను చేపట్టలేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయితే, తెలంగాణలో వక్ఫ్ భూముల రెండవ సర్వే కోసం గెజిటు ప్రకటనలను జారీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి & మైనారిటీల సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం & వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి (**శ్రీ కొప్పుల ఈశ్వర్):-** (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I would like to ask few questions to the Hon'ble Minister for Minorities Welfare. First and foremost, I would like to reiterate Question B. The question is, "whether it is also a fact that the State Government has not initiated action to issue Gazette notification for the second survey of wakf land." The reply given by the Hon'ble Minister is "No". For Question C, " If so, the steps taken by the Government to issue Gazette notification for the second survey of Wakf lands in Telangana?" and the reply given by the Hon'ble Minister is "Does not arise".

Sir, the Survey Commissioner, Wakf has to conduct survey of all Wakf properties of the State and should prepare a list and submit the same to the Government. As per Section 5(1) of the Wakf Act 1995, on receipt of a report under sub-section (3) of Section 4, the State Government shall forward a copy of the same to the Wakf Board and as per Section 5(2) of the Wakf Act, 1995, the Wakf Board shall examine the report forwarded to it under sub section (1) and forward it back to the Government within a period of six months for publication in the Official Gazette. Sir, all the entries, which have been made in Second Survey report of Wakf, are in official capacity supported and by valid legal documents. We have posed this question seeking clarification from the Hon'ble Minister and the reply given by the Hon'ble Miniser is "Does not arise". How can it be Sir?

صاحب! اس کے لئے ایک قاعدہ اور قانون ہے جو میں نے آپ کو پڑھ کر سنایا۔ اس کے حساب سے اس procedure کو adopt کرنا پڑتا ہے اور اس procedure کو adopt کرکے آپ کو notify کرنا پڑتا ہے۔ یہاں منسٹر صاحب بول رہے ہیں کہ .Does not arise صاحب! اس وجہ سے اوقافی جائیدادیں تباہ و برباد ہو رہی ہیں اور ان کا کوئی پرسانِ حال نہیں ہے۔

Sir, I would like to ask few more questions. The first question is, how many Wakf institutions were inspected in the second survey? Second question is, how many acres of land was identified in the second survey? Third question is, what are the documents verified and supported in the claim for wakf lands by the Wakf Board? The fourth question is, whether the signature of M.R.O. is compulsory on the survey reports of the second survey of wakf lands? The fifth question is, till date how many second survey wakf institution land files were cleared and how many files are pending with the Revenue Department? Sir, I would also like to know the reasons from the Government for not initiating any process of notifying in the Gazette the lands, which were identified in the second survey. I would like to have specific answers for these questions.

محترم اسپیکر صاحب! یہاں ہو یہ رہا ہے کہ یہ رپورٹ 2014ء میں دی گئی اور 2014ء سے لے کر اب 2020ء آ گیا۔ رپورٹ دینے کے بعد...

The due procedure is, the Wakf Board's employee should go, verify and reconcile with the Revenue Department and then give it to the Government. Government has to issue Notification, and if no objections are received, then the Gazette has to be published. Once the Gazette is published, there is a specific time period where anyone can challenge. If the Gazette is not challenged within the specific period of time, then it cannot be challenged again.

اب ہو یہ رہا ہے کہ یہ لوگ نہ process کر رہے ہیں اور نہ ہی گزٹ طبع کر رہے ہیں۔ اوقافی جائیدادوں کا دوسرا سروے ہونے کے بعد...

Legally we cannot fight the battle. We are losing the battle and as such we are losing the lands.

تو اسپیکر صاحب! اسی لئے میں آپ سے گزارش کروں گا کہ آپ منسٹر صاحب کو specific answers دینے کے لئے بولئے، اور اس میں جو بھی کارروائی کرنا ہے، جلد کیجئے اور اوقافی جائیدادوں کا تحفظ کیجئے۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు ప్రత్యేకంగా వక్ఫ్ భూములకు సంబంధించిన మూడు, నాలుగు ప్రశ్నలు అడగడం జరిగింది. వక్ఫ్ భూములకు సంబంధించి ఖచ్చితంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. మొట్టమొదట చెప్పాలంటే, తెలంగాణ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం. అన్ని వర్గాలను, మతాలను, కులాలను గౌరవించి అన్ని వర్గాల యొక్క ఆస్తులను పరిరక్షించే బాధ్యతతో కూడుకున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ఈ వక్ఫ్ భూములను సర్వే చేయడానికి Survey Commission of Wakf ప్రారంభించిన తరువాత వక్ఫ్ యాక్ట్ 1954 ప్రకారం ఈ సర్వే 1962లో ప్రారంభించి 1973 వరకు ఈ సర్వే పూర్తి చేసుకొని అప్పటికే 3,929 ప్రాంతాలలో 77,539 ఎకరాల వక్ఫ్ భూములున్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ భూమిని సర్వే చేసి 1982 నుండి 2002 వరకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇది మొదటి సర్వే సార్.

రెండవ సర్వే – 2002లో రాష్ట్ర ప్రభుత్వం రెండవసారి సర్వే చేయించమని Survey Commission of Wakf ను కోరగా, వీళ్లు సర్వే పూర్తిస్థాయిలో జరిపించి ఈ సర్వే రిపోర్టును 2016లో పూర్తిచేసి అందజేయడం జరిగింది. ఈ రెండవ సర్వేలో గుర్తించిన ప్రాపర్టీస్ ఏవైతే ఉన్నాయో, వాటిలో 3072 ఎకరాల భూములున్నట్లుగా, 13,610 ప్రాంతాలలో

ఆస్తులున్నట్లుగా గుర్తించడం జరిగింది. ప్రభుత్వం ఈ వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించినటువంటి భూములను వెరిఫికేషన్ చేయించి పంపమని కోరడం జరిగింది. వెరిఫికేషన్ చేయించిన తరువాత వారు మళ్లీ ప్రభుత్వానికి పంపించడం జరిగింది. పంపించినటువంటి రిపోర్ట్‌లో అనేక అభ్యంతరాలు ఉన్నాయి. దీనిని గెజిట్ నోటిఫికేషన్‌కు పంపలేము, కాబట్టి ప్రత్యేకంగా ఒక్కొక్క ఆస్తుల వారిగా, పర్‌ఫెక్ట్‌గా ఈ అభ్యంతరాలన్నీ తొలగిస్తూ మళ్లీ రిపోర్ట్ పంపించాలని ప్రభుత్వం కోరింది. ఈ వెరిఫికేషన్‌ని స్క్రీనింగ్ చేసి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌కు పంపవలసి ఉంది. ఆ పని జరుగుతుంది. ఈ రెండో సర్వేలోని ప్రాంతాలను ఇప్పుడు వెరిఫై చేస్తున్నారు. ఆ పని కూడా కంటిన్యూయేషన్‌లో ఉంది.

10.40 ఉ. రెండవ సర్వేలోని ప్రాంతాలను ఇప్పుడు వెరిఫై చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పనులు జరుగుతున్నాయి. ఈ వక్ఫ్ చట్టంలో ఉన్నటువంటి విషయం ఒకసారి చూసినట్లయితే ఒకసారి ఈ వక్ఫ్ ప్రాపర్టీ గెజిట్‌లోకి వచ్చినట్లయితే దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు చేయడానికి వీలు లేదని చట్టంలో పొందుపరచబడి ఉంది. ఇది తొందరపడి, హడావుడిగా చేసే విషయం కాదు. కాబట్టి ఒకటికి రెండుసార్లు వెరిఫికేషన్ చేస్తూ, పూర్తి చేయడం జరుగుతుంది. ఎంతో జాగ్రత్తతో ఈ పని చేయడం జరుగుతుంది. కొంత సమయం పట్టినప్పటికీ, కచ్చితంగా ప్రభుత్వం ఈ పనిని పూర్తి చేస్తుందని మనవి చేసుకుంటున్నాను. దీనికి సంబంధించి అనేక చర్యలను ఇప్పటికే తీసుకోవడం జరిగింది. ఇందాక గౌరవ సభ్యులు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి, వీటికి రక్షణ లేదు అని చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలు అందుకు సంబంధించిన రికార్డులను స్క్రీనింగ్ మరియు డిజిటలైజేషన్ చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ సహాయం కోరగా వాళ్లు ఐఐటి, రూర్కీ మరియు సిడబ్ల్యుసి వారి సహకారంతో వక్ఫ్‌బోర్డు ఆస్తులను జియో ట్యాగింగ్ చేస్తున్నారు. డిమార్కేషన్ కూడా చేస్తున్నారు.

ఇప్పటివరకు రెండవ సర్వేలో 13,151 ప్రాంతాలకు గాను, ఇప్పటికే 4,126 ఆస్తులకు సంబంధించిన పనులను పూర్తి చేయడం జరిగింది. ఇంకా మిగిలిన 9,025 ఆస్తులకు సంబంధించిన వివరాలు సేకరించవలసి ఉన్నది. దీనికి సంబంధించిన పనులు కూడా జరుగుతున్నాయి. కోవిడ్–19 వలన ఆరునెలల నుండి పనులు సరిగా జరగడం లేదు. తక్కువ సమయంలో ఈ సర్వే పనులను కూడా పూర్తి చేసి, వక్ఫ్ ప్రాపర్టీస్‌కి సంబంధించి ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా, భూకబ్జాలకు అవకాశం లేకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో బాధ్యత తీసుకుంటుందని, సకాలంలో పనులను పూర్తి చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI:- Sir, through you I would like to thank the Hon'ble Minister for giving a detailed reply on the subject. He has given detailed reply as to how many properties belonging to Wakf Institutions have been identified in the second survey. He said that the work has started in respect of 426 properties and the work in respect of 926 is yet to be started. Through you, I would like to request the Hon'ble Minister Saab to please spell out a specific time for completion of this entire process of issuing the Gazettee Notification. This has been pending since 2016 onwards. Now, I would like to go by what the Hon'ble Minister Saab had said on the Floor of the House that work for 426 properties has been completed. Sir, as far as my knowledge goes, nothing as such has happened and the Wakf Board always says that they don't have employees to do this work and the files have not been processed. But anyway I sail with the Minister Saab. I may be wrong and he might be correct because he was saying it on the Floor of the House

Sir, through you I would like to recall that the Hon'ble Chief Minister Saab on the Floor of this House had said that "to protect the wakf properties, we will confer Judicial powers on Wakf Board". I would like to ask the Minister Saab for clarification.

سی ایم صاحب نے وقف بورڈ کو judicial powers دینے کا وعدہ کیا تھا۔ میں جاننا چاہتا ہوں کہ یہ وعدہ کب پورا ہوگا،

وقف بورڈ کو کب judicial powers دئے جائیں گے اور کب اوقافی جائیدادوں کا تحفظ کیا جائے گا۔

Sir, since last twenty years, I have been screaming and shouting for protection of wakf properties, saying that large number of buildings housing Microsoft, ISB, Wipro, International Airport etc. have come up on wakf land.

پوری اوقافی جائیدادیں چلی جا رہی ہیں۔ جب تک ہم وقف بورڈ کو judicial powers نہیں دیں گے، اس وقت تک ہم اوقافی جائیدادوں کا تحفظ نہیں کر سکیں گے۔ وقف کے پہلے سروے کے مطابق تقریباً 77,000 ایکڑ زمین ہے، جبکہ دوسرے سروے میں، جیسا کہ ابھی منسٹر صاحب نے اپنے جواب میں بتایا کہ 3,072 ایکڑ زمین کی نشاندہی کی گئی ہے۔

13,000 are the total institutions, which have wakf land but the acreage of wakf land is 3,000.

اگر گزٹ جاری نہ کیا جائے تو یہ 3,000 ایکڑ زمین بھی چلی جائے گی۔

Sir, through you I would like to request the Hon'ble Chief Minister Saab to kindly call for a meeting. Let us see where the encroachments are and who the encroachers are. As it is a vast subject, let us sit together and identify as to how best we can protect the wakf properties. We need to protect the wakf properties. Sir, recently an article was published in a newspaper in this regard.

جملہ ایک لاکھ کروڑ روپئے کی اوقافی جائیدادیں ہیں۔ میں کہوں گا کہ ایک لاکھ کروڑ روپئے نہیں بلکہ دس لاکھ کروڑ روپئے کی اوقافی جائیدادیں ہیں جو تباہ و برباد ہو رہی ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ اس سلسلہ میں ایک میٹنگ بلائیے اور وقف بورڈ کو judicial powers دینے کا جو وعدہ کیا گیا تھا جلد سے جلد وہ دیجئے۔ شکریہ۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- గౌరవ సభ్యులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీగారు చెప్పినట్లు ఇందులో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. దీనిని తప్పకుండా సకాలంలో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము. వారు కోరినట్లుగా వెంటనే ఒక సమావేశం ఏర్పాటు చేస్తాము. ఇందులో ఉన్న సాధకబాధకాలు చర్చించిన తరువాత, అధికారుల నుండి పూర్తి నివేదిక తెప్పించుకుని, దీనిని ఎలా రీస్టార్ట్ చేసి, ఎలా ఆస్తులను రక్షించాలనే విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. అదే విధంగా వారు వక్ఫ్ బోర్డుకి జ్యుడిషియల్ పవర్స్ గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారితో ఒకసారి ఈ విషయం చర్చించిన తరువాత, న్యాయశాఖను కూడా సంప్రదించవలసి ఉంటుంది. అన్ని అంశాలను పరిశీలించిన తరువాత, తప్పకుండా వారు కోరినట్లుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్న విషయంలో, ప్రభుత్వం వాటిని అరికట్టడానికి చాలా చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. దీనికి సంబంధించి ఇప్పటికే అక్రమాలు చేసిన వారిని గుర్తించి, వారిపైన కేసులు పెట్టడం, నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఇందుకు సంబంధించిన పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు, సిఇవోలు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వేల సంఖ్యలోనే ఆక్రమణదారులను గుర్తించి, నోటీసులు ఇవ్వడం జరిగింది. చాలామందికి ఎవిక్షన్ ఆర్డర్స్ కూడా ఇచ్చాము. ఒక ప్రత్యేక సమావేశం త్వరలోనే ఏర్పాటు చేసి, వక్ఫ్ భూములను కాపాడేందుకు అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ విషయంలో గౌరవ సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాము. అలాగే త్వరలో ఏర్పాటు చేయబోయే సమావేశంలో వారు తమతమ సూచనలు అందజేసినట్లయితే, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

10.50 ఉ. **MR. SPEAKER:-** From hearafter single supplementary will be allowed.

ప్రశ్న నెం . 443(04)

సర్వశ్రీ బాల్క సుమన్, చల్లా ధర్మారెడ్డి, బానోతు శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఇటీవల వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, కాలిబాటల సంఖ్య ఎంత;

(ఆ) వాటి మరమ్మతుల కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఇ) ఆ వివరాలేమిటి?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి):- (అ) రాష్ట్ర రోడ్ల క్రింద :

పగుళ్లు ఏర్పడటం, రోడ్డు కొట్టుకు పోవడం, ఉపరితలం దెబ్బ తినడం ద్వారా 1675.76కి.మీ. పొడవును వర్తింపచేస్తూ 664 రోడ్ల భాగాలు దెబ్బ తిన్నాయి.

రోడ్డు మీద గుంటలు పడటం, ఆప్రోచ్‌లు కోతకు గురవడం, బాడీ వాల్ దెబ్బ తినడం వల్ల 187 కల్వర్టులు/ కాలిబాటలు దెబ్బ తిన్నాయి.

ఒక వంతెన దెబ్బ తిన్నది.

జాతీయ రహదారి క్రింద :

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలి వర్షాలు, వరదల వల్ల తెలంగాణ రాష్ట్ర పిడబ్ల్యుడి నియంత్రణలోని జాతీయ రహదారులు/వంతెనలు/కాలిబాటల మొత్తం 40 భాగాలు దెబ్బ తిన్నాయి.

B) i) రాష్ట్ర రోడ్ల క్రింద :

పగుళ్ల వల్ల దెబ్బ తిన్న రోడ్లను పునరుద్ధరించడమయింది. వివరాలను అనుబంధం–ఏ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది. దెబ్బ తిన్న రోడ్డు భాగాలు/కాలిబాటలు/కల్వర్టులు, వంతెనల మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం అంచనాలను రూపొందించడమయింది.

ii) జాతీయ రహదారుల క్రింద :

ట్రాఫిక్ అంతరాయ ప్రదేశాలలో జాతీయ రహదారులపై దెబ్బ తిన్న భాగాల తాత్కాలిక పునరుద్ధరణ పనిని ఆర్ అండ్ బి శాఖ పూర్తి చేసింది. జాతీయ రహదారులపై గుంటలను కూడా పూడ్చడమయింది. తాత్కాలిక, శాశ్వత పునరుద్ధరణ కోసం నిధులను కేటాయించడానికి రాష్ట్ర పిడబ్ల్యుడి/ ఎన్‌హెచ్ఏఐ క్రింద జాతీయ రహదారులపై దెబ్బ తిన్న భాగాల వివరాలను హైదరాబాదులోని ఎంఓఆర్‌టిహెచ్/ హైదరాబాదులోని ఎన్‌హెచ్ఏఐ, ప్రాంతీయ అధికారికి పంపడమయింది.

(ఇ) వివరాలను అనుబంధాల రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం ఎ అడ్ బి – రాష్ట్ర రోడ్లకు సంబంధించిన వివరాలు.

అనుబంధం సి– జాతీయ రహదారులకు సంబంధించిన వివరాలు.

Details pertaining to State Roads
ANNEXURE -A

Sl. No.	Details of Breaches	District	Status
1	Kazipet - Peddammagadda at Km 4/2-4	Warangal Urban	Restoration completed
2	Alampur crossing to Ija Road	JogulambaGadwal	Restoration completed
3	Gundlapally - Pothur Road at Km 2/0-2	Karimnagar	Restoration completed
4	Uppal - Kothapally Road at Km 9/0	Karimnagar	Restoration completed
5	Manakondur - Husnabad at Km 13/2	Karimnagar	Restoration completed
6	NH44 to Kurumurthy Temple Road	Mahabubnagar	Restoration completed
7	Veldanda - Solipur Road at Km 9/8	Jangaon	Restoration completed
8	Sirikonda Branch Road at Km 1/0-2	Nizamabad	Restoration completed
9	Banswada - Bichkonda Road at Km 18/8	Kamareddy	Restoration completed
10	Jukkal - Madnoor Road at Km 4/2	Kamareddy	Restoration completed
11	Diversion Road at Km 4/8-10 of Kurla - Limboor Road	Kamareddy	Restoration completed
12	Dharur - Kotapally Road at Km 6/2-4	Vikarabad	Restoration completed
13	Vikarabad - Tandur diversion Road at Km 22/8-10	Vikarabad	Restoration completed
14	Bhadrachalam - Chandrapatla Road	BadadriKothagudem	Restoration completed
15	Gundala - Sainpally road at Km 27/4-6	BadadriKothagudem	Restoration completed
16	Gummunuru - Sarapaka - Laxmipuram - Mendikunta road at Km 11/2-4 & 11/6-8	BadadriKothagudem	Restoration completed
17	Peddanallabelly - CRF camp road at Gouraramat Km 2/8-10	BadadriKothagudem	Restoration completed
18	Ashwaraopet - Burgampad road	BadadriKothagudem	Restoration completed

ANNEXURE - B

FLOOD DAMAGE REPAIRS ON R&B ROADS DUE TO HEAVY RAINS FROM 14.08.2020 TO 25.08.2020

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
1	Adilabad	7	43.15	121.50	2	10.50					132.00
2	Boath	6	25.10	62.85	1	1.50	2	9.00			73.35
3	Khanapur	2	5.40	6.00	4	32.50					38.50
4	Asifabad	4	78.15	34.53			5	8.80			43.33
5	Sirpur	6	35.40	394.80							394.80
6	Bellampally	3	8.07	75.00							75.00
7	Chennur	6	12.41	364.50			2	51.50			416.00
8	Mancherial	1	1.22	36.00							36.00
9	Nirmal	8	39.40	39.00							39.00
10	Mudhole	12	66.60	344.50							344.50
11	Bhainsa	1	1.00	70.00							70.00
12	Nizamabad Rural	3	5.70	35.00	16	28.00					63.00
13	Nizamabad Urban	1	0.80	2.00	1	1.00					3.00
14	Bodhan	5	13.11	172.50							172.50
15	Armoor	15	21.73	56.00	4	14.00					70.00

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
16	Balkonda	14	32.20	207.60	9	34.40					242.00
17	Banswada	5	5.74	80.50							80.50
18	Kamareddy	5	7.35	137.00	3	7.00					144.00
19	Yellareddy	4	6.12	160.00							160.00
20	Bichkunda	2	0.70	13.00	2	2.00					15.00
21	Peddapally	18	85.00	54.50			5	37.50			92.00
22	Manthani	5	20.50	10.25							10.25
23	Dharmapuri	8	17.29	79.28							79.28
24	Vemulawada	9	46.90	1672.00							1672.00
25	Jagtial	18	75.53	1157.70							1157.70
26	Korutla	2	11.90	177.00							177.00
27	Karimnagar	4	8.60	276.50							276.50
28	Manakondur	17	26.50	518.20	12	679.00	1	65.00			1262.20
29	Choppadandi	5	45.00	220.00							220.00
30	Husnabad	5	8.70	227.90	6	37.00					264.90
31	Huzurabad	12	21.35	441.30	2	10.00					451.30
32	Medak	5	10.20	157.57							157.57

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
33	Andol	1	1.20	3.00							3.00
34	Narayankhed	4	8.00	9.30							9.30
35	Dubbak	9	22.50	2296.38							2296.38
36	Gajwel				1	120.00					120.00
37	Jangaon	6	19.10	298.00	9	260.62					558.62
38	Zaheerabad	1	4.20	9.00							9.00
39	Sangareddy	2	1.60	14.50							14.50
40	Siddipet	5	5.30	426.14	5	286.90	1	180.00			893.04
41	Mahabubabad	5	11.18	332.25	2	3.25					335.50
42	Yellandu	17	32.18	103.65	6	30.60	1	4.75			139.00
43	Dornakal	7	2.70	78.10	2	3.25					81.35
44	Palakurthy	8	0.41	70.50	6	79.50					150.00
45	Mulugu	8	7.77	221.35	8	87.15			1	400.00	708.50
46	Parkal	7	26.80	221.20	4	4.15					225.35
47	Wardhannapet	7	24.80	262.00	3	33.00					295.00
48	Narsampet	6	8.50	140.00	7	55.00					195.00
49	Warangal East	3	3.20	140.00							140.00

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
50	Warangal West	3	1.23	31.75							31.75
51	Stn Ghanpur	1	1.00	35.00							35.00
52	Bhadrachalam	7	5.57	165.10							165.10
53	JS Bhupalapally	2	6.00	324.55	1	0.45					325.00
54	Rajendranagar	5	9.03	797.03							797.03
55	Chevella	5	25.26	417.45							417.45
56	Ibrahimpatnam	7	11.45	303.53	2	10.00					313.53
57	Maheshwaram	4	7.70	246.08							246.08
58	Shadnagar	3	20.88	434.48							434.48
59	Kodangal	7	1.04	28.90							28.90
60	Pargi	8	2.56	98.50							98.50
61	Tandur	8	14.05	1036.39							1036.39
62	Vikarabad	11	12.28	121.50							121.50
63	Medchal	11	36.15	386.00	1	7.00					393.00
64	Qutubullapur	2	5.35	107.00							107.00
65	Aswaraopet	18	68.82	82.37							82.37
66	Kothagudem	15	24.25	90.28	1	7.00					97.28

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
67	Pinapaka	4	0.90	1.95	3	1.05					3.00
68	Sathupally	4	5.47	105.10	3	9.80	1	43.00			157.90
69	Madhira	20	35.70	149.40	2	5.00	2	22.50			176.90
70	Palair	7	55.00	41.00	1	5.00	2	12.00			58.00
71	Wyra	10	26.50	93.00	2	15.00					108.00
72	Alair	4	2.79	30.00	2	21.10					51.10
73	Bhongir	5	4.84	26.00	2	9.50					35.50
74	Devarakonda	10	32.10	33.50							33.50
75	Huzurnagar	6	0.26	30.20							30.20
76	Kodad	8	1.56	47.00							47.00
77	Miryalaguda	11	31.90	69.00							69.00
78	Munugode	6	6.95	23.97	3	17.40					41.37
79	Nagarjunasagar	17	52.10	63.66	1	10.00					73.66
80	Nakrekal	12	43.08	229.40							229.40
81	Nalgonda	20	19.20	56.50	1	2.00					58.50
82	Suryapet	2	0.48	35.00							35.00
83	Thungathurthy	7	1.44	81.70							81.70

Sl. No	Constituency	Road Surface damages			Culverts		Causeways		Bridges		Total Amount (Rs. in Lakhs)
		Nos.	Length (in Km)	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	Nos.	Amount (Rs. in Lakhs)	
84	Narayanpet	3	6.59	21.40	2	7.60					29.00
85	Jadcherla	6	3.90	80.00							80.00
86	Mahabubnagar	2	12.21	495.00							495.00
87	Devarakadra	2	3.68	83.26							83.26
88	Makthal	4	0.34	26.05	1	8.20					34.25
89	Gadwal	15	38.80	96.10	4	306.50					402.60
90	Alampur	11	28.85	216.50	17	200.50					417.00
91	Achampet	6	3.28	27.30							27.30
92	Kollapur	9	15.30	55.50	1	27.00					82.50
93	Nagarkurnool	7	14.93	42.70							42.70
94	Kalwakurthy	1	1.00	2.50							2.50
95	Wanaparthy	14	7.75	161.40							161.40
	Total	664	1675.76	19159.84	165	2490.42	22	434.05	1	400.00	22484.31

Annexure-C

Details of temporary/ permanent restoration on damaged National Highways under the control of R & B

S. No	NH No	NH Name	No of damaged stretches	Cost in Rs.Cr		Remarks (Length in Km)
				Cost of Temporary restoration	Cost of Permanent restoration	
1	365A	Khammam-Kuravi	3	0.5	4.5	1.5
2	353C	Sironcha - Mahadevpur - Parkal - Atmakur road	9	2.05	27.1	1.2
3	65	Hyderabad - Vijayawada road	1	1.16	8.5	7
4	163	Hyderabad - Warangal - Bhopalapatnam	1	0.005	0.25	0.4
5	30	Vijayawada - Jagadalpur Road	1	0.05	0.5	0.2
6	765	Hyderabad - Amangal - Kalwakurti - Achampet - Srisailam road	1	0.03	0.2	0.8
7	365B	Jangaon - Duddeda section	2	1.5	9.5	14
		Total	**18**	**5.30**	**50.55**	**25.1**

Annexure-C

Details of temporary/ permanent restoration on damaged National Highways under the control of NHAI

S. No	NH No	NH Name	No of damaged stretches	Cost in Rs.Cr		Remarks (Length in Km)
				Cost of Temporary restoration	Cost of Permanent restoration	
1	563	Jagityal-Karimnagar-Warangal-Khammam	9	1.44	21.78	22.69
2	63	Armoor - Mancherial section	1	0.02	0.08	0.2
3	365A	Kodad - Khammam section	1	1	2	30.4
4	365BB	Khammam - Ashwaraopet section	11	3	81	62.4
		Total	**22**	**5.46**	**104.86**	**115.69**

శ్రీ బాల్క సుమన్ :– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురవడం వలన కొన్ని రోడ్లు, కల్వర్టులు, లోయర్ లెవెల్లో ఉన్నటువంటి కాజ్‌వేలు దెబ్బ తిన్న మాట వాస్తవమే అని గౌరవ మంత్రిగారి సమాధానంగా చెప్పారు. ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున విస్తారంగా వర్షాలు కురిశాయి. మంచిర్యాల జిల్లాలో ఎక్కువ వర్షపాతం జరిగింది. చెన్నూరు నియోజకవర్గంలో తుంతుంగ్గ వాగు వద్ద లో లెవెల్లో ఒక బ్రిడ్జి ఉండడం వల్ల ఏదులబందం, సిర్సా, అల్గాం, పుల్లగామ, రొయ్యలపల్ల, జనగామ, నుండి చెన్నూరు వైపుకు దాదాపు ఏడు రోజులపాటు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా టీవీల్లో, పేపర్లలో కూడా రావడం జరిగింది. ఒక గర్భిణీని లోలెవెల్ కాజ్‌వే నుండి ట్రాక్టర్‌లో తీసుకువెళ్లిన పరిస్థితి ఏర్పడింది. మేము క్షేత్రస్థాయి పర్యటన చేసి చూసి రావడం కూడా జరిగింది. ఇటువంటి సంఘటనలు కేవలం నా నియోజకవర్గంలోనే కాకుండా ఇంకా చాలా నియోజకవర్గాల్లో ఉంది. ముఖ్యంగా బీమారం దాటిన తరువాత చెన్నూరు కొంత డ్యామేజ్ జరిగింది. అదేవిధంగా చెన్నూరు, బెల్లంపల్లి రెండు నియోజగవర్గాల్లో నీల్‌వాయ్ వాగు వద్ద ఎనిమిదిన్నర కోట్ల రూపాయలతో అర్ అండ్ బి శాఖ వారు ఒక బ్రిడ్జి నిర్మాణం చేశారు. కానీ, ఆ బ్రిడ్జికి అటు వైపు, ఇటువైపు లింక్స్ వదిలేశారు. అప్రోచ్ రోడ్లు వదిలేసేసరికి దానిపైన కూడా రాకపోకలు లేకపోవడం వలన వేమనపల్లి ప్రజలు చెన్నూరుకు రాలేని పరిస్థితి ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఇబ్బందులు ఉన్నాయి. రహదారులకు సంబంధించిన నివేదికను తెప్పించుకుంటున్నామని మంత్రిగారు చెప్పారు. జాతీయ రహదారులు, లో లెవెల్‌లో ఉన్న కాజ్‌వేస్, బ్రిడ్జిలు, కల్వర్టులకు సంబంధించిన ఎప్పటివరకు పూర్తి చేస్తారని గౌరవ మంత్రిగారిని చాలా మంది శాసన సభ్యులు దీనిపై చర్చను కోరుకుంటున్నారు. ప్రభుత్వం, సభాపతిగారు అంగీకరిస్తే చర్చ చేపడతారని ఆశిస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు వారి నియోజకవర్గం గురించి అడిగారు. అందుకు సమాధానం చెప్తాను. అంతకన్నా ముందు రాష్ట్రీయ రహదారులకు సంబంధించి మొత్తం 25 కి.మీ.ల రోడ్లు ఉన్నాయి. ఇటీవల జరిగిన వర్షాల కారణంగా ఇబ్బంది జరిగిన

మాట వాస్తవమే. అందులో 1675కి.మీ.ల పొడుగు గల రోడ్లలో 664 స్ట్రెచ్‌లు దెబ్బ తిన్నాయి. 165 కల్వర్టులు, 22 కాజ్‌వేలు, ఒక బ్రిడ్జి వర్షాల కారణంగా దెబ్బ తిన్నాయి. వర్షాలు కురుస్తున్న సమయంలో రాకపోకలకు అంతరాయం కలిగిన చోట్ల కోటి ఇరవై మూడు లక్షల రూపాయలతో తక్షణ చర్యలు చేపట్టాము. రాష్ట్రీయంగా దెబ్బ తిన్న రోడ్ల అంచనాలు తెప్పించుకున్నాము. దెబ్బ తిన్న రోడ్లను బాగుపరచడానికి ఇరవై రెండు కోట్ల రూపాయలు అవసరమవుతాయని మా డిపార్ట్‌మెంటు వారు ప్రపోజల్స్ ఇచ్చారు. దీనిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 3824 కి.మీ.ల జాతీయ రహదారులు ఉంటే, అందులో 1550 కి.మీ.లు ఆర్ అండ్ బి ఆధ్వర్యంలోను, 2273 కి.మీ.లు ఎన్.హెచ్.ఏ.ఐ. ఆధ్వర్యంలో ఉన్నాయి. సభ్యులు చెప్పినట్లు, ఈ రోడ్లు కూడా వర్షాలు కురవక ముందే దెబ్బ తిన్నాయి. జాతీయ రహదారులకు సంబంధించిన మెయింటెనెన్స్ జరగడంలేదు. జాతీయ రహదారుల సంస్థకు ఎన్ని మార్లు వారికి రిక్వెస్ట్ పంపించినా వారు నిధులు విడుదల చేయడంలేదు. రాష్ట్రీయ హైవేలను జాతీయ హైవేలుగా మార్చుకున్నారు. నెంబరింగ్ అయ్యింది, కానీ, మెయింటెనెన్స్‌కి మాత్రం నిధులు మంజూరు చేయడంలేదు. వర్షాలు కురవక ముందు దెబ్బ తిన్న 29 హైవే రోడ్లను గుర్తించి, రూ.214కోట్ల రూపాయల నిధులు అవసరమని గత సంవత్సరం నుండి నేషనల్ హైవేల వారికి పలు దఫాలుగా పంపించినప్పటికీ, నిధులు మంజూరు కాకపోవడంవల్లనే కొంత ఇబ్బంది జరుగుతున్నది. వర్షాల కారణంగా దెబ్బ తిన్న ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఉన్న 18 నేషనల్ హైవేలు దెబ్బ తిన్నాయి.

ఈ రెండింటినీ పూర్తి చేయడానికి ఇటు Ministry of Road Transport Highways (MoRTH) వారికి, National Highways వారికి రూ.155కోట్లు ఖర్చు అవుతుందని, నిధులు పంపించమని వారికి నివేదిక పంపించడం జరిగింది. ఏదేమైనప్పటికీ, మరొక్కసారి నేషనల్ హైవే వారితో గట్టిగా పర్స్యూ చేసి ఇటు వర్షాల వల్ల దెబ్బ తిన్న మరమత్తులు, వర్షాల కన్నా ముందే పీరియాడికల్‌గా నిధులు విడుదల చేయవలసి ఉన్నప్పటికీ, నేషనల్ హైవే వారు విడుదల చేయడంలేదు. ఈ రెండు విషయాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని, నేషనల్ హైవేల వారిని పర్స్యూ చేస్తాము.

గౌరవ సభ్యులు బాల్క సుమన్‌గారు అడిగినట్లు వారి నియోజకవర్గంలోని లోలెవెల్ బ్రిడ్జి వలన 9 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం జరిగిందని చెప్పారు. ఈ విషయంలో తప్పకుండా నివేదిక తెప్పించుకుంటాము. జోడువాడు, నీల్‌వాయ్ వాగు వద్ద కూడా ఇబ్బంది జరుగుతుందని అన్నారు. వారి నియోజకవర్గంలో ఒక బ్రిడ్జికి లింక్ అప్రోచ్ రోడ్లు లేవని అన్నారు. వీటన్నింటికి సంబంధించిన నివేదికను తెప్పించుకుని తగు చర్యలు చేపడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- Remaining Questions are postponed as it is already 11.00 AM.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- శ్రీ మల్లుభట్టి విక్రమార్క మరియు ఇతరులు రాష్ట్రంలో కరోన కారణంగా ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న టీచర్లకు జీతాల చెల్లింపు విషయం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

ఈరోజు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డిగారి జన్మదినం సందర్భంగా వారికి నా తరపున, సభ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

Now, Zero Hour. జీరో అవర్‌కు అరగంట సమయం కేటాయించబడినది. సభ్యులు సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాట్లాడవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

జీరో అవర్

11.00 ఉ. **శ్రీ దానం నాగేందర్ :-** అధ్యక్షా, నేను మున్సిపల్ శాఖకు సంబంధించిన ప్రశ్నను అడుగుతున్నాను. హైదరాబాదు నగరంలోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా మురికి వాడలలో గతంలో ఇచ్చిన ఎల్.ఆర్.ఎస్. ద్వారా డబ్బులు కట్టిన వారు చాలా మంది ఉన్నారు. ఉదాహరణకు

మా వద్దగాయత్రి హిల్స్ వెంకటగిరి ప్రక్కన ఉన్నది. ఎస్.బి.టి. నగర్ అనే పెద్ద స్లమ్‌లో నివసించే వారు గతంలో డబ్బులు కట్టారు. ఇక్కడ చిన్న సమస్య ఉన్నది. గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరేదేమంటే వెంకటగిరిలో రూ.3000ల చొప్పున గతంలో కట్టించుకున్నారు. గాయత్రి హిల్స్ వాళ్లు కట్టాలనుకున్నప్పుడు - in fact, I have already given representation to the Hon'ble Minister on this subject matter. అయితే అప్పుడు గాయత్రి హిల్స్‌లో మాత్రం రూ.15,000లు ఇవ్వడం జరిగింది. పక్కనే ఉన్న వెంకటగిరికి, దీనికి చాలా వ్యత్యాసం ఉన్నదని ఆ ప్రాంత ప్రజలలో ఆవేదన ఉన్నది కాబట్టి I request the Hon'ble Minister that without levying further burden on the common man, ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎల్.ఆర్.ఎస్. స్కీమ్ రావడం వల్ల హైదరాబాద్ నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి తరపున నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. బి.ఆర్.ఎస్.స్కీమ్ పెండింగ్‌లో ఉన్నది కాబట్టి దీనిని త్వరగా రిజాల్వ్ చేయడానికి మంత్రిగారు ఏమైనా చర్యలు తీసుకున్నారా? చర్యలు తీసుకుంటే చాలా బాగుంటుందనే ఆలోచన ప్రజలలో ఉంది కాబట్టి దయచేసి మంత్రిగారు దీని మీద స్పందించి ప్రజలలో కాన్ఫిడెన్స్ నింపడానికి ఒక స్టేట్‌మెంట్ ఇస్తే బాగుంటుదని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.తారకరామారావు:- గౌరవ సభ్యులు దానం నాగేందర్‌గారు ఎల్.ఆర్.ఎస్ మరియు బి.ఆర్.ఎస్. విషయంలో వారి నియోజకవర్గానికి సంబంధించిన సమస్య మరియు హైదరాబాద్ నగర ప్రజల సమస్య గురించి లేవనెత్తిన అంశాన్ని తప్పకుండా సానుకూలంగా పరిష్కరిస్తాము.

డా. ఎమ్.సంజయ్ కుమార్:- అధ్యక్షా, జగిత్యాల మున్సిపాలిటి ఏర్పడి ఇప్పటికి దాదాపు అరవై సంవత్సరాలవుతుంది. 1964వ సంవత్సరంలో ప్లాన్ చేసి 1989వ సంవత్సరంలో అక్కడ మాస్టర్‌ప్లాన్ గెజిట్ రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దానిని రివైజ్ చేయలేదు. చాలా ప్రాంతాలు ప్రైవేట్ మరియు ప్రభుత్వ స్థలాలుగా, అదే విధంగా ఎప్పుడో ప్రధానమంత్రి పి.వి.నరసింహారావుగారు రైల్వే స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అది ధర్మపురి రోడ్ సైడ్ ఉంటే ఇప్పుడు కరీంనగర్ రోడ్ సైడ్ రైల్వే స్టేషన్ కూడా వచ్చింది. అక్కడ చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నది. కొన్ని ప్రైవేటు ప్రాంతాలలో ఏరియా ఆసుపత్రులు అని చెప్పి దాదాపు 11 ఎకరాలలో ఏర్పాటు చేశారు. అవన్నీ దాదాపు 45 సంవత్సరాలు నుంచి మున్సిపాలిటి అనుమతులు లేకుండానే ఇళ్ల నిర్మాణం చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా అక్కడ మున్సిపాలిటీలో వేరే పార్టీ కార్యవర్గం ఉండేది. ఇటీవల కొత్త కార్యవర్గం వచ్చిన తర్వాత సమస్యలన్నింటి మీద దృష్టిపెట్టడం జరిగింది.. వీటిని పరిష్కరించాల్సిందిగా గౌరవ మంత్రిగారిని సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.తారకరావురావు:- అధ్యక్షా, డా.సంజయ్‌గారు జగిత్యాల పట్టణం యొక్క మాస్టర్ ప్లాన్‌లో కొన్ని సవరణలు దానిని అప్‌డేట్ చేయడం గురించి అడిగారు తప్పకుండా సానుకూలంగా పరిష్కరిస్తాము.

جناب اکبرالدین اویسی (SRI AKBARUDDIN OWAISI, CHANDRAYANGUTTA CONSTITUENCY):

محترم اسپیکر صاحب! میں آج کے اس زیرو آور میں اوقاف کی ایک بہت بڑی اور اہم جائیداد جو کئی برس سے قبضہ میں ہے اس کے تعلق سے بات کرنا چاہ رہا ہوں۔ ابھی کچھ دیر پہلے میرا سوال وقف بورڈ سروے کے سلسلہ میں تھا، لیکن میں نے اس کو اس میں شامل نہیں کیا۔ یہ ایک موقوفہ جائیداد ہے جس کا نام قدیم مسجد اور چلہ چھوٹا مولاعلی ہے۔

Old Masjid and Chilla Chinna Moulali - Gazette No. 6A was issued on 9th February, 1989. This is an attached Wakf land in Survey No.10/1 and 10/2 of Habsiguda village having an extent of Ac.84.39 Gts. Sir, in brief, I would like to say that this land ...

آپ کو سن کر حیرت ہوگی کہ یہ زمین عثمانیہ یونیورسٹی کے قبضہ میں ہے۔ اگر اس کی تاریخ دیکھی جائے تو...

Prior to establishment of Osmania University, this land in the survey number, which I had mentioned was there. The Inamdar claimed that the land was not acquired but the

other neighbouring land was acquired and the matter had gone to the Court. Sir, Osmania University filed a suit in O.S.No.1 in 1956 claiming that the subject land was acquired by the Nizam Government and the request for eviction of the person was in process. The Hon'ble High Court dismissed the OS in 1959 stating that the scheduled land was not acquired. Aggrieved by the said Order, Osmania University preferred an appeal in C.C.A.No.61 of 1959 which was also dismissed confirming the order in O.S.No.1. Sir, the Osmania University again requested the then Government of Andhra Pradesh for eviction of encroachers. Accordingly, the Tahasildar, Hayatnagar issued notices. Sir, again in that Act, an order was passed. Aggrieved by the said eviction order, Tahasildar, Hayatnagar then occupant preferred to go for an appeal with the Sub-Collector and before the Sub-Collector also, the same was dismissed. Later, they filed Writ Petition No.1539 of 1974 challenging the eviction proceedings of Tahasildar, Hayatnagar wherein again the High Court dismissed the Writ Petition. Aggrieved with the same, they preferred an appeal No.905 of 1975 wherein the Division Bench set aside the eviction Orders of Tahasildar, Hayatnagar. Aggrieved with the order of High Court in Appeal No.905 of 1975, Osmania University preferred Civil Appeal No.2031 of 1977 before the Hon'ble Supreme Court wherein the Supreme Court upheld the judgment of Division Bench in Appeal No.904 of 1975. This matter was again referred to the Advocate General by the Government. The A.G. said that this is not a fit case to be filed as a suit and it is time barred and there is no chance of success whatsoever and this was again done in the year 2002. Sir, the Registrar of Osmania University in the year 1950 recorded a statement stating that he has not seen documents of acquiring the land and does not remember the name of the officer taking charge of the land. Through you I request that...

یہ مسجد اور اس کے تحت 84 ایکڑ اراضی عثمانیہ یونیورسٹی نے اپنی زمین بول کر قبضہ کر لیا ہے، جبکہ سپریم کورٹ کا فیصلہ بھی آ چکا ہے۔

Please hand over this land to the Wakf Board.

اگر یونیورسٹی کے لئے زمین کم پڑ رہی ہے تو ٹھیک ہے صاحب۔۔۔

The Government can take the land on lease and at least give some money to the Wakf Board in lieu of that land.

کچھ تو کیجیے، یا نہیں تو وہاں پر اقلیتوں کے لئے ایک تعلیمی ادارہ قائم کر دیجیے۔

Through you, I request the Government to kindly take an appropriate action and see that this land is handed over to the Wakf Board.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీగారు చెప్పిన వక్ఫ్ లాండ్‌కు సంబంధించిన సమస్యకు సంబంధించి ఎంక్వైరీ రిపోర్టు తెప్పించి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

11.10 ఉ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి:**- అధ్యక్షా, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పుడు మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్‌ను కూడా కొత్త మండలంగా ప్రకటించడం జరిగింది. తర్వాత అన్ని మండలాలతో ఏర్పాటు కావలసిన గట్టుప్పల్ మండలం రాత్రికి రాత్రి కొన్ని రాజకీయ కారణాల వల్ల రద్దు అయింది. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో చిన్న మండలాలను చేయడం జరిగింది. గట్టుప్పల్ చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది. దాని చుట్టుపక్కల గ్రామాలలో 20 వేల జనాభా ఉంటుంది. ముఖ్యమంత్రి గారు గట్టుప్పల్ మండలంగా చేస్తామని అన్నారు. నేను ఎంఎల్ఏగా ఎన్నికైన 2 సంవత్సరాలలో ముఖ్యమంత్రి గారికి రిప్రజంటేషన్ కూడా ఇచ్చాను. హౌస్‌లో కూడా దాని గురించి మాట్లాడటం జరిగింది. నిన్న కూడా స్వయంగా వారికి రిప్రజంటేషన్ ఇద్దామని వెళితే నాకు అక్కడ వారితో కలిసే అవకాశం దొరకలేదు. మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకింత వివక్ష? ఇతర పార్టీల సభ్యులు

ఏదైనా కోరితే, వారు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు, కలవడం లేదు. సభలో జీరో అవర్‌లో గాని, క్వశ్చన్ అవర్‌లో గాని ప్రజలకు సంబంధించిన సమస్యల గురించి మాట్లాడినా వారు స్పందించడం లేదు.

గట్టుప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని దాదాపు 884 రోజుల నుంచి అక్కడి ప్రజలు నిరాహార దీక్ష చేస్తున్నారు. రెండు సంవత్సరాల నుంచి మాకు ఎంఎల్ఏ నిధులు మంజూరు చేయలేదు, ఒక పని చేయలేదు. రెండవసారి ఎన్నికల సందర్భంగా చండూరు వచ్చినప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన 15 రోజులలో గట్టుప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించారు. కనీసం వారితో కలిసే అవకాశమైన ఇవ్వమనండి, లేదంటే మండలం ఏర్పాటు చేయమని చెప్పండి. ఎన్నో సందర్భాలలో ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను కాబట్టి గట్టుప్పల్‌ను వెంటనే మండలంగా ఏర్పాటు చేయాలని మరొక్కసారి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- గౌరవ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, రామగుండం నియోజకవర్గంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతం. వారి విషయంలో సింగరేణి యాజమాన్యం చాలా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోంది. ఈ మధ్యకాలంలో సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికులు నలుగురు బ్లాస్టింగ్‌లో చనిపోయారు. వారు చనిపోయినప్పుడు సింగరేణి యాజమాన్యం గాని, కాంట్రాక్టర్ గాని పట్టించుకోనటువంటి సందర్భంలో నేను, మా జడ్‌పి ఛైర్మన్ పుట్ట మధు గారు ఆ విషయంలో రెండు రోజులు బాడీని అక్కడ ఉంచినా కూడా వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా విషయంలో సింగరేణి యాజమాన్యం స్పందించలేదు. మేము ప్రత్యక్షంగా దాంట్లో పాల్గొని ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. వారు ఎప్పుడు ప్రమాదాలకు గురై చనిపోతారో తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి వారికి రూ.50 లక్షల ప్రమాద బీమాను సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందా, లేకపోతే కాంట్రాక్టర్ చెల్లిస్తాడా? అనుకోకుండా జరిగే ఈ ప్రమాదాల వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. దీని విషయంలో సింగరేణి యాజమాన్యం తప్పకుండా శ్రద్ధ తీసుకుని అగ్రిమెంటును చేయాలని ప్రత్యేకంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ జీతాలు ఇవ్వడం లేదు. స్టేట్ కమిటీ లేబర్ యాక్ట్ వర్తించడం లేదని చెబుతోంది. సెంట్రల్ కమిటీకి సంబంధించిన వేతనాలు కూడా వర్తించడం లేదని అంటున్నారు. కోల్ ఇండియాలో సెంట్రల్ కమిటీ వేతనాలు ఇస్తున్నది. ఈరోజు పర్మినెంట్ కార్మికుల కంటే సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఎక్కువ మందిని తీసుకుని వారితో ఎక్కువ పనులు చేయించుకుంటున్నారు. కాబట్టి వారి విషయంలో సెంట్రల్ లేబర్ యాక్టును వర్తింపజేసే విధంగా చర్య తీసుకోవాలి. అలాగే హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే విధంగా తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి:- శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, సంబంధిత మంత్రి గారు సభలో లేరు కాబట్టి గౌరవ మంత్రి కేటీఆర్ గారు నేను చెప్పబోయే విషయం మీద దృష్టిసారించి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాల క్రితం కన్‌మెడ -జంగబాయిపల్లి కంబెట జంగబాయిపల్లి మధ్య రోడ్డు రూ.2.60 కోట్లతో మంజూరు చేయడం జరిగింది. శిలా ఫలకం వేసి పునాది కూడా వేయడం జరిగింది. ఇసుక డెప్త్ ఎక్కువగా ఉన్నందున డిజైన్‌లో మార్పు చేయడం వలన అమౌంటు ఎక్కువగా పెరిగిన కారణంగా ఇప్పటి వరకు దానిని పూర్తి చేయలేదు. మొన్న వర్షాలకు ఆ రెండు గ్రామాల మధ్య నీరు చేరడం వల్ల రాకపోకలకు ఇబ్బంది ఎదురైంది. అందువల్ల జంగబాయిపల్లి పోవడానికి ప్రజలకు ఇబ్బంది లేకుండా రాకపోకలకు పడవ ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ఆల్‌రెడి ఫైనాన్స్ సెక్రటరీ

గారి దగ్గర ఉంది. కాబట్టి దానిని తొందరగా క్లియర్ చేసి ఆ గ్రామ ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా మొన్న కురిసిన భారీ వర్షాలకు మా నియోజకవర్గంలోని వర్ణ, గౌడ్‌దేవుపల్లి, సీతారాంపేట ఏరియాలలో ఆర్ అండ్ బి మరియు పిఆర్‌కు సంబంధించిన రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఈ రోడ్ల వల్ల ఐదారు గ్రామాలకు సంబంధించిన ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వీటికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి రోడ్లను మరమ్మతులు చేయాలని కోరుతున్నాను.

ఈరోజు తండాలకు సంబంధించిన రోడ్ల నిర్మాణానికి కనీసం రూ.2 లక్షలు ఖర్చు పెడదామనుకున్నా కరోనా నేపథ్యంలో ఎంఎల్‌ఏల దగ్గర డబ్బులు లేవు. కాబట్టి దీనిమీద కూడా ప్రత్యేకంగా దృష్టిసారించాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని మరియు సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన విషయాన్ని సంబంధిత మంత్రి గారికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ రసమయి బాలకిషన్:- ధన్యవాదాలు అధ్యక్షా, జాతీయ రహదారి నెం.563 హన్మకొండ నుంచి జగిత్యాల వరకు ఉన్నది. ఈ జాతీయ రహదారిని 6 లైన్ల రోడ్డుగా తయారు చేయాలని గతంలోనే భూసేకరణ కూడా చేయడం జరిగింది. ముఖ్యంగా మానకొండూరు నియోజకవర్గంలో సుమారు 30 కిలోమీటర్ల వరకు విస్తీర్ణం ఉన్న రోడ్డు. ప్రతిరోజు కరీంనగర్ నుంచి విశాఖపట్నం వరకు వెళ్లే సుమారు 500 లారీలు అధిక లోడుతో వెళ్లడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడం జరిగింది. కనీసం మోటారు వాహనాలు కూడా ఆ రహదారిలో వెళ్లలేని పరిస్థితి ఉంది. గతంలో వినోద్‌కుమార్ గారు ఎంపిగా ఉన్నప్పుడు ఈ జాతీయ రహదారి 563 మీద ప్రత్యేకంగా చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించడం జరిగింది. భూసేకరణ చేసి రోడ్లకు మార్కు కూడా ఇచ్చి ఇప్పటికీ సంవత్సరం అవుతోంది. కాని ఎందువల్లనో అది పెండింగులో ఉన్నది. కాబట్టి దానిమీద ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆ రోడ్లను మరమ్మతులు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

(గౌరవ ప్యానెల్‌స్పీకర్ శ్రీ హనుమంతు షిండేగారు అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీ ఆరూరి రమేష్:- ధన్యవాదాలు అధ్యక్షా, వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అభ్యర్థన. ఈ ఇష్యూ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ మరియు మున్సిపల్ శాఖల మంత్రులకు సంబంధించినది. మొన్న కురిసిన వర్షాలలో అత్యధికంగా వరంగల్‌లో కురవడం జరిగింది. దానివల్ల వర్ధన్నపేట నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌లో ఉన్న అతిపెద్ద కోనారెడ్డి చెరువు బ్రీచ్ కావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో మిషన్ కాకతీయ ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న చెరువులు మరియు కుంటలను మరమ్మతులు చేయడం వల్ల ఇంత భారీ వర్షాలు పడ్డా ఏ ఒక్క చెరువు కుంట తెగలేదు. గత ప్రభుత్వంలో వేరే ఏజెన్సీ మీద విజిలెన్స్ కేసు ఉండటం వల్ల మేము మిషన్ కాకతీయ ద్వారా ఈ కోనారెడ్డి చెరువును మరమ్మతు చేయలేకపోయాం. అది నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ సమీపంలో ఉండి దానిని మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దే ప్రపోజల్ చేసినా విజిలెన్స్ కేసు వల్ల మేము పని పూర్తి చేయలేక పోయాం. అది దాదాపు 2,500 పైచిలుకు ఆయకట్టు ఉన్న చెరువు తెగడం వల్ల రైతాంగానికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఆ చెరువు తెగడం వల్ల కోనాపురం వెళ్లే పంచాయతీ రాజ్ రోడ్డు మరియు ఎన్‌హెచ్ 563 బ్రిడ్జి బ్రీచ్ అయింది. ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేశాం. మా మున్సిపల్ కొత్తగా ఏర్పడింది. ఆ మున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్లు దెబ్బతిని ఉన్నాయి. కాబట్టి ప్రత్యేకంగా వర్ధన్నపేట హెడ్‌క్వార్టర్ మున్సిపల్ పైన, కోనారెడ్డి చెరువుపైన ప్రత్యేక దృష్టిపెట్టి నిధులు మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.20 ఉ. **శ్రీ ఆత్రం సక్కు:**- అధ్యక్ష, ఆదివాసీల ప్రధాన సమస్య భూ సమస్య, నాటి కొమురం భీమ్ పోరాటం నుంచి మొన్న జరిగిన ఇంద్రవల్లి పోరాటం వరకు నేటికి ఆదివాసీల

ఆవేదన, ఆరాటం భూ సమస్య. ప్రధానంగా అటవీ భూమి, పోడు భూముల సమస్య ఇంకనూ కొనసాగుతున్నది. నూతన రెవెన్యూ చట్టం ద్వారా అయిన ఆదివాసీలు కాస్తు చేస్తున్న పోడు భూములకు అదే విధంగా అటవీ భూములకు పట్టాలిచ్చి ఆదివాసీలను అన్నీ విధాలుగా ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు ఆత్రం సక్కు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి అజ్మీర రేఖ :– అధ్యక్ష, నా నియోజకవర్గం మూడు జిల్లాల్లో ఉంది. జన్నారం పెద్ద మండలంలో 54వేల మంది నివసిస్తుంటారు. అక్కడ కేవలం ఏడు బెడ్స్‌తో పిహెచ్‌సి ఉంది. దానిని ముప్పై బెడ్స్‌కు పెంచితే బాగుంటుంది. ఎందుకంటే అక్కడి చాలా మంది గిరిజనులు, పేదలు ఉన్నారు. అక్కడ 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కావునా దానిని ముప్పై బెడెడ్ హాస్పిటల్‌గా మార్చాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి రేఖనాయక్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రాథోడ్ బాపురావు:– అధ్యక్ష, బజార్‌హత్నూర్ మండలంలోని దహెగామ్ ప్రాజెక్టు క్రింద ఇండ్లు కోల్పోవడం జరిగింది. వాటికి గానూ మన ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీ క్రింద దాదాపు 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అందులో ఎనిమిదిన్నర కోట్ల రూపాయలు మొదటి విడతలో భాగంగా విడుదల చేయడం జరిగింది. రెండవ విడతలో సుమారు పద్నాల్గున్నర కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉన్నది. మొదటి విడత నిధులతో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టారు. కానీ అవి పూర్తి కాలేదు. వర్షాకాలంలో చాలా కష్టాలు అనుభవిస్తున్నారు కాబట్టి, దయచేసి మిగతా నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు రాథోడ్ బాపురావుగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:– అధ్యక్ష, లాక్‌డౌన్ వల్ల కరోనా సమస్యల వల్ల ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు యాజమాన్యం వారు వేతనాలు చెల్లించక గత ఐదు, ఆరు నెలలుగా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్నది మన ప్రభుత్వం. దీనికి ఒక మెకానిజాన్ని ఏర్పాటు చేయాలి. చాలా మంది డిగ్రీలు, పై చదువులు చదివిన నిరుద్యోగ యువతరం ప్రైవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్నారు. ఇది తీవ్రమైన సమస్య అందరూ ఎమ్మెల్యేలకు వారు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ యాజమాన్యం వారు ఎవరూ కూడా ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల వేతనాల మీద కానీ, వారి భద్రత మీద కానీ దృష్టిపెట్టని పరిస్థితి ఉంది. అందుకనే దీని మీద ఒక పరిష్కార మార్గం కనుగొని , అవసరమైతే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యంతో మీటింగ్ ఏర్పాటు చేసి, వారికి వేతనాలు ఇవ్వగలుగుతామా లేదా, అనే విషయాన్ని మనం గనుక చూడకపోతే చాలా మంది ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. ప్రైవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న నిరుద్యోగ యువతరాన్ని ఆదుకునేందుకు ఒక సవివరమైన ప్రణాళికలు రూపొందించవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్ష, మా నియోజకవర్గంలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రవహించే గోదావరి నది మా నియోజకవర్గంలోని కన్నాయిగూడెం, ఏటూరినాగారం, మంగపేట గుండా ప్రవహిస్తున్నది. వరదలు వచ్చిన ప్రతి సందర్భంలో వందలాది ఎకరాల పంటపొలాలు గోదావరి ఉధృతికి కొట్టుకొపోయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం 02 జూలై, 2019వ సంవత్సరంలో 137కోట్ల రూపాయలు మంజూరు చేస్తు ఒక జీవోను విడుదల చేయడం జరిగింది. ఆ కరకట్ట నిర్మాణానికి కావాల్సిన అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ గౌరవ

ముఖ్యమంత్రిగారి అనుమతి కోసం పెండింగ్‌లో ఉంది. ఆల్రెడీ పనుల కోసం మంజూరు ఇచ్చారు. గతంలో మంజూరై పెండింగ్‌లో ఉన్న వర్క్స్ క్లోజింగ్ ఫైల్ ముఖ్యమంత్రిగారి దగ్గర పెండింగ్‌లో ఉంది సార్. అది వెంటనే క్లియర్ చేసి కరకట్ట నిర్మాణం చేసినట్లైతే ఈ మూడు మండలాల ప్రజలు ముఖ్యంగా ఏటూరి నాగారం, మంగపేట మండలాలకు కూడా ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో – మొన్న కూడా మీరందరూ చూశారు. వరద నీరు పెద్దఎత్తున గ్రామాలలోని ఇండ్లలో వచ్చాయి. కాబట్టి తక్షణమే పెండింగ్ ఫైల్‌ను క్లియర్ చేయాల్సిందిగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని తెలియజేస్తున్నాను. ఈ లెటర్ కూడా మీ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యురాలు డి.అనసూయ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి :– అధ్యక్ష, గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు అన్నీ విధాల ఆదుకుంటున్నారు. గద్వాల నియోజకవర్గం అదేవిధంగా జోగులాంబ జిల్లాల్లో రెండున్నర లక్షల ఎకరాలపైన నీటి పారుదల జరుగుతుంది. కృష్ణానది, తుంగభద్ర రెండు నదుల మధ్య ఉన్నందుకు మాకు నీటి సదుపాయం పెద్దయెత్తున్న అందుబాటులో ఉంది. అదేవిధంగా విద్యుత్తు డిమాండ్ కూడా పెద్ద ఎత్తున ఉంది. విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా మాకు సబ్‌స్టేషన్ల నిర్మాణాలు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీర్వాదంతో చాలా జరిగాయి. చాలా మంది రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు సొంతంగా తెచ్చుకుని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రభుత్వపరం చేసుకుని వాటి నిర్వహణ బాధ్యతలను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

డా.యం. ఆనంద్:– అధ్యక్ష, మా వికారాబాద్ నియోజకవర్గంలో దారురూ నాగసముద్రంలో ఉన్న బ్రిడ్జి మొన్న భారీ వర్షాలకు కొట్టుకొపోవడం జరిగింది. దానితో తాండురూ, వికారాబాద్ ప్రాంతాల మధ్య రాకపోకలు పదిరోజుల వరకు నిలిచిపోయాయి. ఇది మొదటిసారి కాదు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం కూడా బ్రిడ్జి ఒకసారి కొట్టుకుపోవడం జరిగింది. కొత్త బ్రిడ్జి నిర్మాణం గురించి ప్రపోజల్ పంపించారని నాకు సమాచారం ఉంది. దాని శాశ్వత పరిష్కారంగా అక్కడ నూతన బ్రిడ్జి నిర్మాణం చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు ఆనంద్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బానోతు శంకర్ నాయక్:– అధ్యక్ష ఇటీవల భారీ వర్షాల వల్ల పాడైన పంట పొలాలు ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఆకేరువాగు మరియు మున్నేరు వాగు పరిసర ప్రాంతాల్లో చాలా పేద రైతుల వరిపొలాలు కోతకు గురవడం జరిగింది. అలాగే పేదవాళ్ల పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు కొట్టుకుపోవడం జరిగింది. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు శంకర్‌నాయక్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్ :– అధ్యక్ష, ఆగస్టు మాసంలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో మా నియోజకవర్గంలో ప్రవహించే మున్నేరు, ఆకేరు మరియు పాలేరు వాగుల వరద ఉధృతి వలన 4,950 ఎకరాల వరి, పత్తి, పెసర పంటలు కొట్టుకుపోయి భారీ ఇసుక మేటలు ఏర్పడి భూమి కోతకు గురై రైతుల తీవ్ర నష్టం గురైనారు. దయచేసి వారి నష్టపరిహారం ఇచ్చే కార్యక్రమం చేయాలి. నాటువేసిన పొలాలు, కరుకుకు వచ్చిన పొలాలు కొట్టుకుపోయాయి. భూమి మళ్లి సేధ్యానికి యోగ్యం కాకుండా అయ్యింది. తప్పకుండా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా 563 జాతీయ రహదారి కోతకు గురై ప్రయాణం చేయలేని పరిస్థితి ఉంది. యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఎన్నో లారీలు పడిపోతున్నాయి. వెంటనే కనీసం ప్యాచ్‌వర్కు చేసినా బాగుంటుంది. వర్షాభావానికి ఆర్ అండ్ బి రోడ్లు

కొట్టుకుపోయాయి. కల్వర్టులు కోట్టుకుపోయాయి. రాకపోకలు ఇప్పటికీ సాగడం లేదు. వీటిమీద ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది, కాబట్టి మరమత్తులు చేపట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్ష గౌరవ శాసన సభ్యులు డియస్ రెడ్యానాయక్ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

MR. SPEAKER:- Now, Tea Break for 15 mintutes.

(Then the House adjourned at 11.30 a.m., for Tea Break)

11.50 ఉ. (The House re-assembled at 11:50 A.M.)

(Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER:- Please resume your seats. Now, I will take up the Government Bills. I request the Chief Minister to move the motion for leave to introduce the Telangana Rights in Land and Pattadar Pass Books Bill, 2020.

GOVERNMENT BILLS:

TELANGANA RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS BILL, 2020.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Rights in Land and Pattadar Pass Books Bills, 2020".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Rights in Land and Pattadar Pass Books Bills, 2020".

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

THE TELANGANA ABOLITION OF THE POSTS OF VILLAGE REVENUE OFFICERSBILL, 2020.

MR. SPEAKER:- Now, I request the Chief Minister to move the motion for leave to introduce the Telangana Abolition of the Posts of Village Revenue Officers Bill, 2020.

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Abolition of the Posts of Village Revenue Officers Bill, 2020".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Abolition of the Posts of Village Revenue Officers Bill, 2020.

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

THE TELANGANA MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2020.

MR. SPEAKER:- Now, I request the Minister for Information Technology, Electronics & Communications, Municipal Administration & Urban Development and Industries & Commerce to move the motion for leave to introduce the Telangana Municipal Laws (Amendment) Bill, 2020.

SRI K. TARAKA RAMA RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipal Laws (Amendment) Bill, 2020".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipal Laws (Amendment) Bill, 2020".

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

THE TELANGANA PANCHAYAT RAJ (AMENDMENT) BILL, 2020

MR. SPEAKER:- Now, I request the Minister for Panchayat Raj, Rural Development and Rural Water supply to move the motion for

leave to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2020.

SRI ERRABELLI DAYAKAR RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2020".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipal Laws (Amendment Bill, 2020".

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

మిస్టర్ స్పీకర్:– రెవెన్యూ బిల్లుల గురించి ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):– అధ్యక్షా, ఈ రోజు ఒక చారిత్రాత్మకమైన, అద్భుతమైన ప్రగతి బాటలు వేసి, తరతరాలుగా ప్రజలు అనుభవిస్తున్న బాధలకు చరమగీతం పాడి, ముఖ్యంగా రైతులకు, నిరుపేదలకు, నోరులేని వారికి అద్భుతమైన, సరళీకృతమైన, అవినీతిరహితమైన ఒక కొత్త చట్టాన్ని ఈ శాసనసభలో ప్రతిపాదిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన రోజు నేను ఎంత సంతోషంగా ఉన్నానో ఈరోజు కూడా అంతే సంతోషంగా ఉన్నానని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మనం పుడతాం, జీవితంలో అనేక కార్యక్రమాలు చేస్తాం. ఈరోజు మొత్తం రాష్ట్రంలో ఒక కుటుంబం అని కాకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి వర్తించే ఈ బిల్లు చాలా మంచి బిల్లు. సభలో తమరి ద్వారా ప్రవేశపెట్టి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు వివరాలు చెప్పే అవకాశం లభించడం తప్పకుండా నా పూర్వ జన్మ సుకృతమని నేను భావిస్తున్నాను. ఇది సామాన్యమైన విషయం కాదు.

ఈ మధ్య నవీన కాలంలో అనేక ఉత్పత్తి సాధనాలు వచ్చాయి. ఒక 30, 35 ఏళ్ల క్రితం ఆటోరిక్షా అంటే ఏమిటో మనకు తెలియదు. కానీ ఈరోజు అవి లక్షల్లో ఉన్నాయి. ప్రభుత్వోద్యోగులు ఒక కాలంలో ఒక శాతం మాత్రమే ఉండేది. ప్రైవేటు ఎంప్లాయిస్ కూడా అంతే. వైశ్య వర్గానికి చెందిన కొద్దిమంది మిత్రులు మాత్రమే వ్యాపారాన్ని వృత్తిగా స్వీకరించి బ్రతికేవారు. మిగిలిన 95 శాతం, 96 శాతం రకరకాల రూపాలలో కేవలం భూమి మాత్రమే ఉత్పత్తి సాధనంగా వ్యవసాయదారులుగానో, వ్యవసాయ కూలీలుగానో ఆ భూమి చుట్టే మనిషిజీవితం తిరిగింది. ఒకప్పుడు ఆర్గనైజ్డ్ అగ్రికల్చర్ లేదు. కంద మూలాలు తవ్వుకొని తిన్న రోజుల నుంచి ఎప్పుడైతే ఆర్గనైజ్డ్‌గా మనిషిగత ఐదారు వేల సంవత్సరాలుగా వ్యవసాయం చేయడం మొదలు పెట్టాడో అప్పటి నుండి ఈ భూమి ఒక ఉత్పత్తి సాధనంగా గుర్తింపబడి దాని ప్రాధాన్యత పెరిగింది. అనేక వందల సంవత్సరాలుగా దీని మీద అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈరోజు కూడా మన రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. గిరిజన సోదరులకు సంబంధించిన పోడు భూములు, వారి మీద అప్పుడప్పుడు అటవీశాఖ అధికారులు దాడులు చేయడం, అయ్యో, మమ్మల్ని కొట్టి చంపుతున్నారని వాళ్లు ఏడవడం, హద్దులు సరిగా లేకపోవడం, గట్ల పంచాయితీ, చెట్ల పంచాయితీ, పుట్టల పంచాయితీ, తలకాయలు పగలడం, హత్యలు చేసుకోవడం వరకు వ్యవహారం చాలా దూరం పోయింది. భూసంస్కరణలను ఒక పద్ధతిలో ఛానలైజ్ చేయాలనే ప్రయత్నాలు చరిత్రలో చాలా జరిగాయి. షేర్షా సూరి నుంచి ల్యాండ్ రిఫార్మ్స్ మొదలయ్యాయి. మన భారత సమాజంలో షేర్షా సూరి నుంచి మొదలుపెడితే అక్బర్ గారి పీరియడ్‌లో తోడర్‌మల్ అనే వ్యక్తి అనేక సంస్కరణలు తెచ్చారు.

12.00 మ. బ్రిటీష్ హయాంలో రైత్వారీ పద్ధతి వచ్చి థామస్ మన్రో, కెప్టెన్ రీగ్ అనే వాళ్లు కూడా కొన్ని పద్ధతులు ప్రవేశపెట్టారు. అలాగే మన తెలంగాణ కాంటెక్స్ట్‌లోకి వస్తే సాలార్‌జంగ్ నెం.1. సాలార్‌జంగ్ గురించి చాలా మందికి తెలియదు. సాలార్‌జంగ్ ఒక్కడే అనుకుంటారు కానీ ముగ్గురు సాలార్‌జంగ్‌లు ఉండేవారు. అందరికంటే ముఖ్యమైన వ్యక్తి సాలార్‌జంగ్ నెం.1. ఆయనే మన చివరి నిజాం రాజు. ఉస్మాన్ మీర్ ఆలీఖాన్ తండ్రి మహబూబ్ అలీ పాషాతోబాటు ప్రధానమంత్రిగా పనిచేసిన వ్యక్తి. మన హైదరాబాదు నగరంలో గానీ తెలంగాణ రాష్ట్రంలో గానీ కనబడే అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలు, అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలు

సాలార్‌జంగ్ గారి కాంట్రిబ్యూషన్‌తోనే జరిగిందనేది చరిత్ర. వారు చాలా అద్భుతాలు చేశారు. మన తెలంగాణలో కనిపించే రైల్వే స్టేషన్‌లు, పెద్ద పెద్ద ఆసుపత్రులన్నీ వారి హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. దీని తరువాత 1940లో మన దగ్గర కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జాగీర్దారుల మీద భూపోరాటాలు జరిగాయి. ఈ విధంగా జాగీర్ల రద్దు, 1950 చట్టాలు కావచ్చు 1971లో స్వర్గీయ పి.వి.నరసింహారావు గారు ప్రవేశపెట్టిన భూ సంస్కరణలు కావచ్చు, పెత్తందారీ వ్యవస్థ రద్దు కావచ్చు 1985లో స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ప్రవేశపెట్టిన పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు కావచ్చు ఆ తరువాత గ్రామాధికారుల వ్యవస్థలో వివిధ రకాల మార్పులు కావచ్చు 2002లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెవెన్యూ పంచాయతీ శాఖలను కలిపి ఒకటే శాఖ చేయడం కావచ్చు, 2007లో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెవెన్యూ, పంచాయతీ శాఖలను ఒకటి చేయడం బాలేదని భావించి పంచాయతీరాజ్ శాఖను, రెవెన్యూ శాఖను సెపరేట్ చేయడం వంటివి మార్పులు చెందుతూ వచ్చాయి. ఇక్కడ నేను వ్యక్తుల పేర్లు చెప్పదల్చుకోలేదు, నాకు అవసరం లేదు. సందర్భం కూడా కాదు. కానీ ఎందుకో ఏమో వీళ్లందరూ 20వ సెంచరీ నుంచే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందినప్పటికీ దాంట్లో ఇంటర్‌వెన్షన్స్ తీసుకురాలేదు. ఒకవేళ తెస్తే చాలా సమస్యలు పోయేవి. సమస్యలు పోకపోగా ఇంకా సమస్య జఠిలమైంది. కొంత మంది వ్యక్తుల చేతులలో అధికారం కేంద్రీకృతమై కొన్ని మాఫియా వ్యవస్థలు పుట్టుకొచ్చాయి. చాలా పెద్ద దురాగతాలు మొదలయ్యాయి. కోట్ల రూపాయలు చేతులు మారడం, అంతులేని అవినీతి జరగడం, పేద ప్రజలైతే మహాయాతన పడటం, రెవెన్యూ శాఖ రైతుల మధ్య ఒక శత్రుపూరిత భావన వచ్చి పరిస్థితి చాలా ఘోరంగా తయారైంది. ఒక ఎమ్మార్వో మీద రైతు పెట్రోలు పోసి తాను కూడా పెట్రోలు పోసుకొని చనిపోవడం మనమే కళ్లారా చూడటం జరిగింది. భరించడానికే వీలుగాని పరిణామాలు తలెత్తాయి. అసైన్డ్ భూములను కొంత మంది పేదలకు పంపిణీ చేస్తే వాటిని కూడా కొన్ని గద్దలు తన్నుకుపోవడం వంటి కార్యక్రమాలు ఎన్నెన్నో జరిగాయి. అరాచకాలు కంటిన్యూ అవుతుంటే గత ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి తప్ప గత ప్రభుత్వాలు ఒక శాశ్వత పరిష్కారం చేయలేదు. మొత్తమే చేయలేదని నేను అనడం లేదు. వాళ్లు కొంత చేసే ప్రయత్నం చేశారు కానీ అవి ఫలితం చూపెట్టలేదు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన మూడు సంవత్సరాలుగా ఈ రెవెన్యూ చట్టం మీద తీవ్రమైన కసరత్తు చేస్తున్నాము. ఇది ఒక్కరోజు చేసిన పని కాదు. చాలా కాంప్లికేటెడ్ ఇష్యూ, కోటాను కోట్ల ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య కాబట్టి పరాచికాలు ఆడటానికి వీలు కాదు. చాలా పకడ్బందీగా చేయాలి. అందువల్ల అనేక రకాల ఆలోచనలు చేసి భూ రికార్డుల ప్రక్షాళన అనే కార్యక్రమం మొదలు పెట్టాం, కానీ ఆరోజు ఉన్న పరిస్థితులను బట్టి కొంత దూరం మా ప్రయాణం జరిగిన తరువాత మాకు మేమే అప్పుడు శాసనసభ రద్దు చేసుకొని ప్రజలముందుకు వెళ్లడం జరిగింది. అందువల్ల ఆ టర్మ్‌లో భూ రికార్డుల ప్రక్షాళన ఆగిపోయింది. ఎన్నికలు జరిగి మరలా మేం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత మేమంతా కొంత మేరకు ప్రక్షాళన చేయగా దాంట్లో కొంత ఫలితం మాత్రమే వచ్చింది. కానీ అనుకున్నంత ఫలితం రాలేదు, ప్రజల బాధలు తప్పలేదు.

గత ఆరేడు మాసాల నుంచి ప్రజలు కరోనాతో ఇబ్బంది పడుతున్న సంగతి అందరికీ తెలుసు. ఈ వైరస్ మొత్తం ప్రపంచాన్నే పట్టి పీడిస్తున్నది. మన రాష్ట్రానికి ప్రత్యేకం కాదు. యావత్ ప్రపంచాన్ని, దేశాన్ని పట్టి పీడిస్తున్నది. అందులో మనం కూడా కరోనా బాధతో ఉన్నాము. అందువల్ల కూడా ఈ కార్యక్రమం కొంత కుంటుపడింది. గత మూడు మాసాలుగా నేను, మన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు, చాలామంది ఉన్నతాధికారులు, న్యాయశాఖ కార్యదర్శి సంతోష్ రెడ్డి గారు, CMOలో ఉండే ప్రముఖ అధికారులందరు కలిసి రాత్రింబవళ్లు ఇంటర్నల్ చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నాము. రెవెన్యూ శాఖలో ఉద్యోగులు వివిధ స్థాయిలలో పనిచేస్తున్నారు. వాళ్లతో కూడా మాట్లాడాలి. పరిపాలకుడిగా అది మా బాధ్యత. వాళ్లకు ఏమీ చెప్పకుండా గొంతు పిసికేసినట్లు కాకుండా వాళ్లను నేనే పిలిచి ప్రభుత్వ

ఉద్దేశం గురించి చెప్పగా వారు సహృదయంతో ప్రభుత్వం ఏ చట్టం తెచ్చినా మేం సహకరిస్తామని చెబుతూ ఒకటే మాట ఏమిటంటే మా గౌరవం పోకుండా, ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చూడాలని చెప్పారు. నేను పూర్తి స్థాయిలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ హామీ ఇస్తున్నాను. కొత్త చట్టం తేవడం వలన కేవలం ప్రజలకు మంచి జరుగుతుంది, ప్రజలకు అవినీతి బాధలు తప్పుతాయి తప్ప ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ఎలాంటి ఢోకా ఉండకపోగా తరతరాలుగా బానిసలుగా పనిచేస్తున్న మచుకూరీ వ్యవస్థ గురించి మనకు తెలుసు. మచుకూరీలనే తరువాత రకరకాల పేర్లు పెట్టి ఈ మధ్య వారిని VRA (Village Revenue Assistant) అని పిలుస్తున్నారు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత VRAల గురించి సమీక్షచేస్తే వారికి నెలకు కేవలం రూ.5వేలు, 6వేలు మాత్రమే జీతం కింద చెల్లిస్తున్నారని చెబితే రాష్ట్రంలో వివిధ రకాల ఉద్యోగులకు జీతాలు పెంచాం కాబట్టి వాళ్లకు కూడా జీతం పెంచుదామని ఆలోచించి నెలకు రూ.10వేలు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో VRAలు 20వేలా 292 మంది ఉన్నారు. కొత్త చట్టం అమలులోకి వస్తే వారి సంగతేంటని బెంబేలెత్తుతున్నారు. నేను వారికి చెప్పిందేమంటే టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, VRAలను ఇబ్బంది పెట్టి ఎడారిలో వదిలేయడం ఉండదు. అనేక ఇతర ప్రభుత్వ శాఖలలో అంటే రెవెన్యూ వ్యవస్థకు ఎంత మంది అవసరమో అంత మందిని తీసుకొని మిగతా వారిని ఇతర శాఖలలో భర్తీ చేయడానికి అధికారులు నిర్ణయం తీసుకుంటారు. వీరికి సంబంధించి గౌరవ సభ్యుల సూచనలు కూడా తీసుకొని వాటన్నింటిని పరిగణనలోనికి తీసుకొని ఫైనల్ డెసిషన్ తీసుకుంటాము. కానీ VRAలకు నేను చెబుతున్న తీపి కబురు ప్రస్తుతం పది వేల రూపాయల జీతం తీసుకొని పనిచేస్తున్న వారందరినీ వాళ్ల స్థాయికి తగినట్లుగా తప్పనిసరిగా స్కేల్ ఎంప్లాయీస్‌గా వాళ్లందరికీ స్కేల్స్ ఇస్తాము. వాళ్ల కుటుంబాలు బాగు పడతాయి, జీవితాలు బాగు పడతాయి. కొందరు ఇరిగేషన్ శాఖలో సర్దుబాటు అవుతారు. కొందరు పంచాయతీరాజ్ శాఖలో సర్దుబాటు అవుతారు, మరి కొందరు మునిసిపల్ శాఖలో సర్దుబాటు అవుతారు.. ఈ విధంగా వివిధ శాఖలలో ఖాళీలను బట్టి సర్దుబాటు చేయడం జరుగుతుంది. రాబోయే మూడు, నాలుగు మాసాలలో చీఫ్ సెక్రటరీగారే చూసుకుంటారు. రెవెన్యూ శాఖకు మంత్రిని కేటాయించకుండా నా దగ్గరే పెట్టుకున్నది కూడా ఈ ప్రక్షాళన గురించే తప్ప వేరే ఉద్దేశం కాదు.

12.10 ఎందుకంటే ఇవన్నీ చిక్కులున్నాయి కాబట్టి,
మ. సమగ్రంగా అవగాహన చేసుకోవాలి కాబట్టి, కొంత బరువైనప్పటికీ మాదగ్గరనే పెట్టుకొని ప్రయత్నం చేశాం. అధ్యక్షా, తమరు ఇప్పుడే మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ మరియు రెవెన్యూ చట్టాలు ప్రవేశపెట్టడానికి అనుమతించడం జరిగింది. ఈ చట్టాల సారాంశం అంతా ఒకటే. శాఖలు వేరైనా దీనికే వర్తించి ఉంటుంది కాబట్టి, తమరి అనుమతితో ఆ శాఖల మంత్రులు కూడా ప్రవేశపెట్టడం జరిగింది. అవి కూడా కలిపే, objects and aims చెబుతాను.

అధ్యక్షా, ఇందాక మనవి చేసినట్లు, వేరే చర్చ ఒకటి ఉంది. బిల్లును సమగ్రంగా రూపొందించి సభ ముందు పెట్టాం. ఈరోజు, రేపు సభ్యులందరు సమగ్రంగా అధ్యయనం చేసుకునే అవకాశం ఉండాలి. కాబట్టి ఈరోజు, రేపు రెండు రోజులు బాగా చదువుకోవచ్చు, కన్సల్ట్ చేసుకోవచ్చు. శుక్రవారం బిల్లును చర్చకు చేపట్టడానికి తమరు అనుమతించారు. శుక్రవారం మొత్తం దీనికే డెడికేట్ చేసి ఈ బిల్లుపై విస్తృతంగా చర్చించి ఆమోదించుకుందాం.

అధ్యక్షా, ఇందులో ఉండే, salient features ఒకపావు గంటలో వివరిస్తాను. So that the House can go for other business. శుక్రవారం మళ్లీ చెబుతాను, కానీ ముఖ్యమైన features చెబుతాను. తెలంగాణ యావత్ ప్రజలందరు కూడా బయట ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చట్టం ఈరోజే ప్రవేశపెడుతున్నారు, ఏమి చెబుతారని ప్రజల్లో బయట చాలా ఉత్కంఠ నెలకొని ఉంది. దీనికి సంబంధం లేనివారే లేరు కాబట్టి, ప్రజలందరిలో కూడా ఉత్కంఠ నెలకొని ఉంది. దీనిలో జరగబోయేది ఏమిటంటే, ఇప్పుడున్నవన్నీ కూడా అల్‌మోస్ట్ తక్కువ అయిపోయి, ఒకటే ఒకటి అద్భుతమైనటువంటి, Electronic interventionతో ఉండేటువంటి ధరణీ పోర్టల్ ఒకటి వస్తుంది. అన్ని వివరాలతో కూడుకున్నటువంటి ధరణీ పోర్టల్ వస్తుంది. ఆ ధరణీ పోర్టల్ రెండు భాగాలుగా ఉంటుంది. ఒకటి Agriculture, రెండు

Non-Agriculture lands. అధ్యక్షా, సభ్యుల సమాచారం కొరకు మనవి చేస్తున్నాను. తెలంగాణ యొక్క land mass, ఆంధ్రావాళ్లు మనదగ్గర బలవంతంగా ఆ ఏడు మండలాలు అప్రజాస్వామికంగా తీసుకున్న తరువాత, మోడీ గారి ప్రభుత్వం కనీసం మనల్ని కన్‌సల్ట్ చేయకుండా ఈ మండలాలు మననుండి లాగి వారికి ఇచ్చిన తరువాత మిగిలినటువంటి land mass ప్రకారంగా సుమారు లక్షా పన్నెండు వేల స్క్వేర్ కిలోమీటర్లు (1.12 lakhs Sq. Kms.) ఉంటుంది that is equivalent to రెండు కోట్ల, 75 లక్షల ఎకరాలు (2.75 Crores Acres), తెలంగాణ రాష్ట్రం యొక్క భూభాగం. భూమి నాలుగు క్యాటగిరిలో ఉంటుంది. ఉదాహరణకు వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమి. మొత్తం వ్యవసాయం జరుగుతుందా, లేదా అనేది ప్రక్కకు పెడితే arable land, మనం cultivable land అని అంటాం. సుమారుగా అది ఒక కోటి యాభై ఐదు లక్షల నుండి కోటి అర్వై ఐదు లక్షల వరకు ఉంటుంది. రికార్డుల ప్రకారం తెలంగాణలో 66.56లక్షల ఎకరాల అటవీ భూములుంటాయి. తరువాత ప్రభుత్వ భూములనే ఒక క్యాటగిరి ఉంటుంది. దాని తదనంతరం గ్రామ కంఠం అనే క్యాటగిరి ఉంటుందనేది తమరికి తెలుసు, తమరు గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా కూడా పని చేశారు. అలాగే ఆబాదీ అంటే నివాస ప్రాంతాలు. అలాగే పట్టణాలు, పట్టణాల క్రింద ఉండే భూమి ఉంటుంది. అలాగే public utilities అంటే, అనేకమైనటువంటి ప్రాజెక్టులు కావచ్చు, సాగునీటి కాలువలు కావచ్చు, జాతీయ రహదారులు కావచ్చు, రైల్వే లైన్స్ కావచ్చు, పవర్ లైన్స్ కావచ్చు, అనేక కార్యాలయాలు కావచ్చు, పాఠశాలలు, కళాశాలలు, కంపెనీలు కావచ్చు, పరిశ్రమలు కావచ్చు ఇవన్నీ కావచ్చు, వాటి క్రింద కూడా స్థలం ఉంటుంది. ఇట్ల అనేక రూపాలలో ఉంటుంది.

మొత్తంమీద ఒకటి – వ్యవసాయ భూమి, రెండు – అటవీ భూమి, మూడు – వ్యవసాయేతర భూమి. ఈ ధరణీ పోర్టల్ లో రెండు భాగాలుగా ఉంటుంది. ఒకటి – వ్యవసాయ భూమి, రెండు – వ్యవసాయేతర భూమి. ఈ పోర్టల్ పూర్తి పారదర్శకంగా ప్రపంచంలో ఏ దేశంలో, ఏ మూలలో, ఎవరైనా సరే ఓపెన్ చేసి చూసుకోవచ్చు. దానిలో interfere కావడానికి ఉండదు. కానీ, రెండు అధికారాలు ప్రజలకు ఉంటాయి. ఎవరైనా సరే ఓపెన్ చేసుకోవచ్చు. Dharani Portal – Agriculture అని కొడితే మొత్తం వ్యవసాయ భూముల వివరాలు వస్తాయి. Dharani Portal – Non-Agriculture అని కొడితే మొత్తం వ్యవసాయేతర భూముల వివరాలు వస్తాయి. ఎవరైనా ఓపెన్ చేసుకోవచ్చు, ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, ఎవరైనా కాపీ చేసుకోవచ్చు. ఇదే ప్రధానమైన రికార్డ్ అవుతుంది, మొత్తం ఆయువు పట్టు అవుతుంది. నేను ఐటి అధికారులకు కూడా చెప్పాను, అన్నింటికి మూలం ఇదే అనుకున్నప్పుడు ఇందులో చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పాను. డబ్బులు ఖర్చయినా ఫరవాలేదు. ఇది మెయిన్ రికార్డ్ కాబట్టి దీనిని Multiple servers, multiple placesలలో, పెట్టి కాపాడాలని చెప్పాను. సెక్రెటేరియట్, కలెక్టరేట్స్‌తోపాటు, భారతదేశంలో ఇంకా ఎక్కడెక్కడ సురక్షిత ప్రాంతాలున్నాయో అక్కడ కూడా పెట్టాలని చెప్పాను. మన రాష్ట్రం మరియు ఇతర ప్రాంతాల్లోని మన దేశంలో ఎక్కడైనా సరే. దానిని ఐటి భాషలో బ్యాకప్ మెకానిజమ్ అంటారు లేదా Disaster Management Technology అంటారు. అంటే, ఈ సర్వర్స్ ఉన్న ప్రాంతాల్లో ఎక్కడైనా భూకంపాలు వచ్చి చెడిపోయినా మరోచోట సర్వర్‌లలో రికార్డ్స్ నిక్షిప్తమై సురక్షితంగా ఉంటాయి. అట్లాంటి మెకానిజంలో కూడా ఈ రికార్డ్స్ అన్ని పెట్టబడతాయి. ఇదొక feature అధ్యక్షా.

రెండవది – ఏ స్థాయి అధికారికైనా సరే విచక్షణాధికారం ఎవరికీ ఉండదు. No discretionary power at all. చట్టం ఫ్లోలో పని చేయాలని తప్ప, no officer/office shall have any discretionary power. ఎవరు ఏ స్థాయి వ్యక్తి అయినా, మామూలు రైతు చదువురాని వ్యక్తి అయినా పూర్తిగా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పుతుంది. ఎంత బాగుంటుంది అంటే, బ్యాంకర్స్‌ను కూడా మేము పిలిపించి మాట్లాడాం. ఒకవేళ బ్యాంక్ లోన్ తీసుకోవాలంటే, ఇప్పుడైతే పహనీ నకల్ లావో, లింక్ డ్యాకుమెంట్ లావో అని బ్యాంకులు ప్రజలను తిప్పలు పెడుతున్నాయి. కొన్ని బ్యాంకులైతే దుర్మార్గంగా క్రాప్ లోన్‌కు కూడా పాస్‌బుక్‌లు పెట్టుకుంటున్నాయి, పెట్టుకోకూడదు. Reserve Bank

of India, కేంద్ర ఆర్థిక శాఖ గైడ్‌లైన్స్ ప్రకారం తీసుకునేది పంట ఋణం, అంటే crop loan ఇచ్చినప్పుడు పాస్‌బుక్‌లు బ్యాంక్‌లలో పెట్టుకోవద్దు. అది చట్టం, కానీ వారు ఫాలో కావడం లేదు. పేదోళ్ల నోరు లేనోళ్లు కాబట్టి, డబ్బులు అవసరం కాబట్టి, వాళ్లు అడిగితే వీళ్లు ఇస్తున్నారు. ఇంకా కొన్ని బ్యాంకులైతే ఇంకా దుర్మార్గంగా లింక్ డ్యాక్యుమెంట్ తీసుకురాపో అని సతాయిస్తున్నాయి. మళ్లీ దీనికి లంచాలివ్వడం, పహానీ నకలుకో డబ్బు, ఇదంతా గందరగోళంగా ఉంది.

అధ్యక్షా, రేపు భూమి, భూమి మీద ఉన్నటువంటి అప్పుల వివరాలు అంటే encumbrance అంటారు ఇంగ్లీష్‌లో. Encumbrance Certificate అంటారు. ఎవరైనా భూమి అమ్ముతుంటే, నేను కొంటానంటే EC తీసుకురాపో అంటారు. అంటే భూమి మాత్రమే ఉందా దానికేమైనా అప్పు–ఆధారం, మంచి–చెడ్డ ఏదైనా ఉందా? కొనేవాళ్లు ఆ వివరాలు తెమ్మని అడుగుతారు. Encumbrance వివరాలు కూడా పోర్టల్‌లో మెన్షన్ అవుతాయి, ఎక్కడికో పోయి తేవాల్సిన అవసరం లేదు. Encumbrance Certificate కొరకు ఈ ఊరికి పో, ఆ ఊరికి పో అనే అవసరం లేదు. Encumbrance Certificate అంటే భూమి, భూమి మీద ఉన్నటువంటి మంచి, చెడు వివరాలు కూడా పోర్టల్‌లోనే ఉంటాయి.

భూమి మీద కొన్ని జోక్స్ ఉన్నాయి. ఒక్క మన హైదరాబాద్‌లోనే కాకుండా భారతదేశం మొత్తంలో ఉన్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను కూడా ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయవచ్చు. ఒకడు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌ను కూడా రిజిస్ట్రేషన్ చేశాడు. నా వెనుక ఇంద్రకరణ్ రెడ్డి, మంత్రి గారు కూడా ఉన్నారు. చార్మినార్‌ను కూడా రిజిస్ట్రేషన్ చేయవచ్చు అని ఆయన చెబుతున్నారు. అంటే అటువంటి సుప్రసిద్ధమైనటువంటి ప్రాంతాలను కూడా రిజిస్ట్రేషన్ చేయవచ్చు, జరిగింది. అది పెద్ద జోక్‌లాగా జరిగింది అనడానికి ప్రత్యక్ష నిదర్శనం Central Railway Station, New Delhiని కొంతమంది ప్రబుద్ధులు రిజిస్ట్రేషన్ చేశారు. చట్టం మంచిదే, కానీ అందులో ఉన్న లొసుగులను బట్టి జరుగుతోంది. రిజిస్ట్రేషన్ అది సెంట్రల్ యాక్ట్.

ఇప్పుడు మనం పెడుతున్నటువంటి సిస్టమ్‌లో, దేనిని మన సాఫ్ట్‌వేర్ తీసుకోదు, అది తిప్పికొడుతుంది. ఏవైతే భూములు రిజిస్ట్రేషన్ చేయకూడనివి అని ఉన్నాయో, వాటిని తీసుకోదు, accept చేయదు. అంటే ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ కాదు. సాంకేతికంగా దానిని ఆటోలాక్ (Auto Lock) అంటారు, ఆటోలాక్ అవుతుంది. ఎటుపడితే అటు, ఏది పడితే అది చేసే బాధ కూడా తప్పుతుంది.

అన్నింటికీ మించి, నా జీవితానికి నేను సంతోషపడుతున్నానని చెప్పే పెద్ద విషయం ఏమిటంటే, ఇది రాష్ట్ర ప్రజానీకానికి కూడా గొప్ప శుభవార్త. ఖర్చు ఎంతైనా సరే వెనుకాడవద్దు, శాశ్వతంగా ప్రజలకు ఈ భూములకు సంబంధించిన పీడ విరగడ కావాలి.

12.20 మ. భూములకు సంబంధించిన పీడ శాశ్వతంగా విరగడ కావాలి అనే విషయం గురించి మేము తీవ్రంగా ఆలోచించాము. ఖర్చుకి ఎక్కడా వెనుకాడడం లేదు. క్యాబినెట్ కూడా ఆమోదముద్ర వేసింది. గతంలో ఏ ప్రభుత్వమూ కూడా ఈ విధంగా చేయలేదు. ఇందుకు ఎవరూ కూడా సాహసించలేదు. కాని ఈసారి మేము నిర్ణయం తీసుకున్నాము. దానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో ఏ ప్రభుత్వమూ కూడా ఈ విధంగా చేయలేదు. ఇందుకు ఎవరూ కూడా సాహసించలేదు. కాని ఈసారి మేము నిర్ణయం తీసుకున్నాము. తెలంగాలో ఈ ప్రక్రియ ప్రారంభమైన తరువాత ప్రతి ఇంచ్ భూమిని కూడా సర్వే చేయిస్తాము. Each and every inch - ప్రతి భూమిని కొలుస్తాము. Total survey of lands in Telangana will be undertaken.

ఒక్క సర్వే జరగడమే కాదు, ఆ తరువాత ఎవ్వరూ కూడా మరొకరి భూమిలో చొరబడడానికి వీలుండదు. బక్కటోళ్ల మీద బలిసినోళ్లు దౌర్జన్యం చేయరు. నోరులేని వాడి మీద నోరున్నవాడు, అక్రమార్కులు, పెద్దపెద్దవాళు, దుర్మార్గులు అరాచకం చెయ్యొద్దు, వాళ్ల హక్కులు హరించొద్దు అంటే ప్రతి సింగిల్ సర్వే నెంబరుకు కోఆర్డినేట్స్ కూడా నిర్ధారణ చేయిస్తాము. Totally 100% non-tampering. ఎవ్వరూ కూడా మరొకరి భూమిని ఒక్క ఇంచ్ కూడా ఆక్రమించుకోలేరు. నో. ఎందుకంటే కోఆర్డినేట్స్

అందులో కొంత అవినీతి చెలరేగి ఇదంతా గందరగోళంగా ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తరువాత రెవెన్యూ కోర్టులు అనేవి ఉండవు. అవి మొత్తం రద్దయిపోతాయి. ప్రజలు వాటి చుట్టూ తిరిగే యాతన లేదు. నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉంటుంది. కోఆర్డినేట్స్ ఉంటాయి. సర్వే జరుగుతుంది. ఇక గొడవే లేదసలు. 99.99 శాతం గొడవలు ఉండవు.

పేపర్లలో వచ్చే వార్తలు చూస్తుంటే బాధ కలుగుతుంది. ఆస్తి కొరకు తండ్రిని చంపిన కొడుకు. భూమి తగాదాలో పొడిచి చంపుకున్న అన్నాదమ్ములు. ఇలా అనేకమైన దుర్మార్గాలు జరుగుతున్నాయి. మేము ఎందుకింత కసరత్తు చేస్తున్నామంటే, తెలంగాణలో నేడు భూముల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. సమైక్యవాదులు చాలా శాపాలు పెట్టారు. భూముల ధరలు పడిపోతాయి, ఇదీ అది అని చాలా చెప్పారు. కాని నిజానికి భూముల ధరలు పెరిగాయి. ఎక్కడ చూసినా ఎకరం ధర పది లక్షల పై మాటే. ఎక్కడో మారుమూల ప్రాంతంలో అయితే తప్ప, ఐదారు లక్షలకు ఎకరం భూమి దొరికే పరిస్థితి లేదు. ఇంకా భూవివాదాలు పెరుగుతాయి. సమాజంలో అశాంతి ఏర్పడుతుంది. ఆస్తుల కొరకు తగాదాల్లో మనుషులు పొడిచి చంపుకుంటారు. కాబట్టి ఆ దుస్థితి ఈ రాష్ట్రానికి రావొద్దంటే కచ్చితంగా పారదర్శకంగా ఉండాలి. జవాబుదారితనం రావాలి. అవినీతి అంతం కావాలి. అందుకొరకు ఎట్టి పరిస్థితుల్లో రెవెన్యూ కోర్టులుండవు. డిపార్టుమెంటు తన బాధ్యత నిర్వర్తిస్తుంది. ఆ తరువాత వివాదం ఉంటే, కోర్టుకి వెళ్లొచ్చు. సివిల్ కోర్టు ఏ నిర్ణయం చేస్తే ప్రభుత్వం దాన్ని అమలు చేస్తుంది. ప్రస్తుతం ఈ మూడు కోర్టుల్లో ఉన్న వివాదాల సంఖ్య 16,137. ఎమ్మార్వో, ఆర్డీవో మరియు జాయింట్ కలెక్టర్ల దగ్గర ఈ కేసులు ఉన్నాయి. అందులో ఆర్వోఆర్ 12 వేల వరకు ఉన్నాయి, కౌలుదారుల కేసులు 316, ఇనాం అబాలిషన్ కేసులు 1138, 12 భూదాన్ కేసులు, 30 భూ ఆక్రమణ కేసులు, 17 పిఓటి కేసులు, గిరిజన ప్రాంతాల్లో భూములకు సంబంధించి 136 కేసులు మరొక 1165 ఇతర కేసులు ఉన్నాయి. ఈ విధంగా మొత్తం 16,137 కేసులు ఉన్నాయి. వీటన్నిటిని తక్షణమే డిపార్టుమెంటు నుండి తొలగించి, వీటి కొరకు ఫాస్ట్ ట్రాక్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి వెయ్యి కేసుకు ఒక ట్రిబ్యునల్ చొప్పున ఏర్పాటు చేసి, వారికి టైం లిమిట్ పెడుతున్నాము. అందుకు సంబంధించిన ఫ్రేమ్ వర్కు కొరకు హైకోర్టుని కూడా సంప్రదించాము. వారు అవసరమైన గైడెన్సు ఇస్తామన్నారు. మన న్యాయశాఖ కార్యదర్శిగారు ఆ విషయాన్ని పర్యవేక్షణ చేస్తున్నారు. ఆ ప్రకారంగా అరవై రోజులా, తొంబై రోజులా, ఎంత టైం కావాలో అంత టైం పెట్టి, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాము. ఆ తరువాత మన దగ్గర కేసులుండవు. Any case has to go to Civil Court. ఇది చాలా మంచి ఫీచర్. ఆ తరువాత ఎటువంటి గొడవలు ఉండడానికి ఆస్కారం ఉండదు.

12.30 మ. మేము ఈరోజు చాలా బాధలు పడుతున్నాము. మీరు రైతులకు ఉచిత విద్యుత్తు, నీళ్లు ఇవ్వడం లాంటి చాలా విషయాల్లో మంచిగా చేశారు. ఏ విధంగానైనా ఈ బాధను పోగొట్టండని చాలా మంది సామాన్య మానవులు నాతోనే అన్నారు. ఏంటయ్యా అని నేను వాళ్లను అడిగితే, మేము రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి రుసుము చెల్లిస్తున్నాము. మరల మ్యుటేషన్‌కి మరో దగ్గరకు వెళ్లడం ఎందుకు సార్ అని అడిగారు. చాలా మంది నిపుణులు కూడా నాతో ఆ మాట అన్నారు.

1908 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చట్టాన్ని బ్రిటీషు వారు రూపొందిస్తే, ఆ చట్టాన్ని మన ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఇప్పుడు కూడా ఆ చట్టం కేంద్ర ప్రభుత్వ అధీనంలోనే ఉంది. కానీ, సెక్షన్-7 కింద రాష్ట్ర ప్రభుత్వాలకు విశేషమైన విచక్షణాధికారాలు ఇచ్చారు. జిల్లా రిజిస్ట్రార్లను, సబ్ రిజిస్ట్రార్లను ఎవరినైనా నియమించే అధికారం ఉంది. ప్రభుత్వాధికారులే కానక్కరలేదు. Government can appoint public officials or non officials also. సెక్షన్-7 కింద అంత పవర్ ఇచ్చాము. ఆ పవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటున్నది.

సబ్ రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ పద్ధతి గురించి కూడా ఒక మాట చెప్తాను. శుక్రవారం దీని గురించి వివరంగా చెప్తాను. ఈరోజు ఒక మాట చెప్తాను. ఇది ముఖ్యమైన ఫీచర్. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత నేను చెప్పిన అన్‌లాక్

సిస్టమ్‌లో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు ఏవైతే రిజిస్ట్రేషన్ చేయకూడదో అవన్నీ ఆటోలాక్ అవుతాయి. కాబట్టి, కంప్యూటర్ అంగీకరించదు కాబట్టి, ఏవేవి రిజిస్ట్రేషన్ జరగాలో అవే రిజిస్ట్రేషన్ జరుగుతాయి. ఈ పద్ధతి ఏ విధంగా ఉంటుందంటే, తమకు, తమరి ద్వారా గౌరవ సభ్యులకు, ప్రజానీకానికి తెలియాలి కాబట్టి చెప్తున్నాను. ఈ పద్ధతి ఎంత సులభతరంగా ఉంటుందంటే, రిజిస్ట్రేషన్ రెండు రకాలుగా జరుగుతుంది. ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్-7 దరిమిలా సంక్రమించిన అధికారాల మేరకు ఎమ్.ఆర్.ఓలు అందరినీ జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా చేస్తున్నాము. రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ రెండు పనులు వారే చేస్తారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 130 మండలాలను కొత్తగా ఏర్పాటు చేశాము. దానితో ఇప్పుడు 590 మండలాలు ఉన్నాయి. 590 మండలాల్లో ఉండే ఎమ్.ఆర్.ఓలే జాయింట్ రిజిస్ట్రార్లుగా మారి వారే రిజిస్ట్రేషన్లు చేస్తారు. వ్యవసాయ భూములను మాత్రమే ఎమ్.ఆర్.ఓలు రిజిస్ట్రేషన్లు చేస్తారు. వ్యవసాయేతర భూములను ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రార్లు చేస్తారు. ప్రస్తుతం 141 మంది సబ్ రిజిస్ట్రార్లు ఉన్నారు. ఆ కార్యాలయాలు అదే విధంగా కొనసాగుతూ, ఆయా సబ్ రిజిస్ట్రార్లే రిజిస్ట్రేషన్లు చేస్తారు. మున్సిపాలిటి మంత్రిగారు, పంచాయతీ శాఖ మంత్రిగారు వాళ్ల చట్టంలో ఏవైతే సవరణలు చేశారనే వివరాలను చెప్తాను. అది ఏ విధంగా జరుగుతుందనే విషయాన్ని చెప్పి నేను ముగించే ప్రయత్నం చేస్తాను.

ఇంతకుముందు తమరికి నేను మనవి చేసినట్టుగా, వ్యవసాయ భూముల లెక్కలు ఉన్నాయి. పట్టాదారు పాసు పుస్తకాలను కూడా ఇచ్చాము. మొన్ననే 7270కోట్ల రూపాయలు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిగారు రైతు బీమా, రైతుబంధుగా ఇచ్చారు. అందులో ఏ ఇబ్బందులు లేకుండా రైతులకు డబ్బులు ముట్టాయి. అక్కడక్కడ కొద్ది మందికి డబ్బులు ముట్టకపోయి ఉంటే ఉండవచ్చు. కానీ, 99శాతానికి ఎక్కువ మంది రైతులు కవర్ అయ్యారు. వ్యవసాయ భూమికి సంబంధించి కొత్తగా వివాదం ఉంటే అందులో చేరిపోతుంది. కోర్టు నిర్ణయం ప్రకారం అందులో అప్‌డేట్ అయిపోతాయి. వ్యవసాయేతర భూములు కావచ్చు, ఆస్తులు కావచ్చు, అంటే, గ్రామాల్లో ఉండే ఆస్తులు, అవి ఓపెన్ ప్లాట్లు, భవనాలు, ఇళ్లు కావచ్చు. అదేవిధంగా మున్సిపల్ పట్టణాల్లో ఉన్న ఇళ్లు, ప్లాట్లు (plot), ఫ్లాట్లు (flat), ఇతర ఆస్తులు, కంపెనీల కింద ఉండే ఆస్తులు, పరిశ్రమల కింద ఉండే భూములు వీటన్నింటినీ వ్యవసాయేతర భూములుగా పరిగణించబడతాయి. ఈ వ్యవసాయేతర భూములన్నింటినీ సబ్ రిజిస్ట్రార్లే మార్పులు చేర్పులు చేస్తారు. వీటికి సంబంధించిన రికార్డులు ఏ విధంగా ఉన్నాయి, గ్రౌండ్‌లో ఏమి జరుగుతుందనే విషయాన్ని తెలుసుకోడానికి ఐదారుగురు గ్రామ సెక్రటరీలతో నేను మాట్లాడాను. వారు ఆయా వివరాలను నాకు తెలియపరిచారు. మన వద్ద కూడా అధికారికంగా ఉన్నాయి. But I wanted to know the ground reality. I wanted to examine myself. ఈ ఆస్తులకు సంబంధించి మ్యుటేషన్ ఎవరు చేస్తున్నారంటే, గ్రామాల్లోని పంచాయతీరాజ్ చట్టం కింద గ్రామ పంచాయతీలు చేస్తున్నాయి. మున్సిపాలిటీలలో మున్సిపాలిటీ కార్యాలయాలు చేస్తున్నాయి. జిహెచ్ఎమ్‌సిలో జిహెచ్ఎమ్‌సి చేస్తున్నది.

అధికారులు ఎంతగా అప్‌డేటెడ్‌గా ఉన్నారంటే, జిహెచ్ఎమ్‌సి కమీషనర్‌గారిని మా ఇంటికి ప్రగతి భవన్‌కు పిలిపించుకుని, నా చాంబర్‌లో కూర్చోబెట్టి, బంజారాహిల్స్‌లో ఉన్న మా ఇంటికి సంబంధించిన వివరాలను ఇమ్మంటే, రెండు నిమిషాల్లో డౌన్‌లోడ్ చేసి ఇచ్చారు. అందులో నేను ట్యాక్స్ కట్టిన వివరాలన్నీ అందులో ఉన్నాయి. ఈ పద్ధతి పక్కాగా ఉందా లేదా అని తెలుసుకోడానికి అధికారులను అడిగితే రెండే రెండు నిమిషాల్లో డౌన్‌లోడ్ చేసి ఇచ్చారు. అంటే, పక్కా సమాచారం ఇందులో ఉంది. ఆ విధంగా వ్యక్తుల పేర్ల మీద మ్యుటేట్ అయి ఉన్న ఆస్తులు గ్రామ పంచాయతీల్లో, తెలంగాణ భాషలో చెప్పాలంటే, అబాదీల్లో నివాస ప్రాంతాల్లో 44.28 లక్షల ఆస్తులు గ్రామ కంఠాల్లోని ప్రజల పేర్ల మీద మ్యుటేట్ అయి ఉన్నాయి. వీటిని 95శాతం కన్నా ఎక్కువ పంచాయతీరాజ్ శాఖ వారు ఆన్‌లైన్ కూడా చేశారు. మున్సిపాలిటీల్లో 20.29 లక్షల వ్యక్తుల పేర్ల మీద ఆస్తులు మ్యుటేట్ అయి ఉన్నాయి. జిహెచ్ఎమ్‌సిలో 24.90లక్షలు అంటే, దాదాపు 25లక్షల ఆస్తులు మ్యుటేట్ అయి ఉన్నాయి.

వీళ్లు అవలంబిస్తున్న పద్ధతి ఏమిటంటే, ఆస్తులు కొన్న వెంటనే ముందుగా రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత రిజిస్ట్రేషన్ ఫీజు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటి లేదా జిహెచ్ఎమ్‌సిలకు ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఫలానా వ్యక్తికి ఫలానా డాక్యుమెంటు ద్వారా రిజిస్ట్రేషన్ చేసి అప్‌డేట్ చేస్తున్నామనే సమాచారం కూడా వారికి ఆన్‌లైన్‌లోనే ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఈ విధంగా ప్రతిరోజు అప్‌డేట్ అవుతుంది. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటి లేదా జిహెచ్ఎమ్‌సి వాళ్లు ఏం చేస్తారంటే, ఫర్దర్ ఎన్‌క్వైరీ లేకుండా డాక్యుమెంట్లను ఆధారంగా చేసుకుని మ్యుటేషన్ చేసి సర్టిఫికేట్ ఇస్తారు. అక్కడ ఒక్క మ్యుటేషన్ మాత్రమే ఉండదు. ఇంటి డాక్యుమెంట్లు, వాటర్ కనెక్షన్ ఉంటుంది కాబట్టి? దాని బిల్స్ చెల్లిస్తారు. వారి ఆధార్ కార్డు నమోదై ఉంటుంది. ఫోన్ నెంబరు ఈ విధంగా వేర్వేరు రసీదులు ఉంటాయి. కాబట్టి, వాళ్లకు రక్షణ అనేది ఉంది.

ఈ విధంగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటి లేదా జిహెచ్ఎమ్‌సి కలిసి 89.47లక్షల ఆస్తులు అంటే, 90లక్షల ఆస్తులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ధరణి పోర్టల్‌లో ఫలానా మధిర మున్సిపాలిటీలో ఫలానా ఇల్లు ఎవరిదని తెలుసుకోవడం గురించి సెర్చ్ చేస్తే వివరాలన్నీ వచ్చేస్తాయి. ఏ మున్సిపాలిటీగాని, ఏ గ్రామ పంచాయతీగాని, హైదరాబాదులో గాని, ప్రతి వివరాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవచ్చు. ఒక ఇల్లు గాని, ప్లాటు గాని కొనాలని అనుకున్నప్పుడు నిజంగా అది నిజంగా ఉందా లేదా, దాని ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ వివరాలేమిటి అని తెలుసుకోవాలంటే, ఒక్క బటన్ ప్రెస్ చేస్తే చాలు. దానికి సంబంధించిన అన్ని వివరాలు ప్రజలకు తెలిసిపోతాయి. వారు ఎక్కడికీ తిరగాల్సిన అవసరంలేదు. 141 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు వ్యవసాయ భూముల జోలికి పోకుండా, కేవలం వ్యవసాయేతర ఆస్తులను రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ చేసే అధికారాలను వారికి ఇస్తున్నాము. రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ చేసి అప్పటికప్పుడే పేపర్లను ఇచ్చి పంపిస్తాడు. ధరణి వ్యవసాయ పోర్టల్‌లో పార్ట్–ఎ కింద వ్యవసాయ భూములను, పార్ట్–బి కింద వ్యవసాయేతర భూములను రిజిస్ట్రేషన్ చేస్తారు. వ్యవసాయ భూములను తహశీల్దారు రిజిస్ట్రేషన్ చేస్తారు.

12.40 మ.

వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ విషయంలో కూడా ఎటుబడితే అటు నా ఇష్టం వచ్చినప్పుడు చేస్తా, నా ఇష్టం వచ్చినప్పుడు టైమ్ ఇస్తా, నా దయ, Time giving is at my mercy అలాంటివి నడవవు. భవిష్యత్తులో ఏ విధంగా జరుగుతుందంటే ఒక వ్యవసాయ భూమిని ఒక వ్యక్తి అమ్మితే మరొక వ్యక్తి కొన్నాడనుకుంటే ఇద్దరి వద్ద పాసుపుస్తకాలు ఉంటే వాళ్లు ఇద్దరు కలిసి మంచిచెడులు, బేరం కూడా మాట్లాడుకున్న తర్వాత జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కమ్ ఎమ్.ఆర్.ఓ.ను మాకు రిజిస్ట్రేషన్ కోసం టైమ్ కావాలని ఫోన్ ద్వారా అయినా, వారిని కలిసి అయినా, వెబ్‌సైట్‌లోనైనా అడగవచ్చు. Please allot a slot అని అడిగినప్పుడు ఆయన విధిగా స్లాట్‌ను అలాట్ చేయాలి. వారికి వీలున్న రోజు రెండు రోజులకో, మూడు రోజులకో వారికి వీలును బట్టి అలాట్ చేయాలి. అలాట్‌మెంట్‌ను రెండు రకాలుగా చేయాలి. అలాట్ చేసినది వెబ్‌సైట్‌లో పెట్టాలి. ఏ విధంగా అంటే ఫలాన ఎలయ్య, మలయ్యగారు ఇద్దరు వస్తున్నారు వారి ఇద్దరి ప్లేస్‌ను 2.30లకు వాళ్లకు అలాట్ అయినది అని వెబ్‌సైట్‌లో పెట్టాలి. అదేవిధంగా ప్రతి సబ్ రిజిస్ట్రార్ మరియు ఎమ్.ఆర్.ఓ. ఆఫీసులో We are also maintaining a hard copy of a Log Register అందులో కూడా ఎంట్రీ చేయాలి. వచ్చే వారం శుక్రవారం నాడు ఎవరెవరి రిజిస్ట్రేషన్లు ఉన్నాయంటే ఆ రిజిస్టర్‌ను చూస్తే దొరుకుతుంది. వెబ్‌సైట్‌లో కూడా నమోదై ఉంటుంది. Not at the mercy of the officer but at the interest of the peopleలో ఉంటుంది. ఆ రకంగా పోవాలి. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో whether it is Sub Register office or MRO office అక్కడ మంచి వసతిని పెడుతున్నాము. భూమిని అమ్మిన, కొనుగోలు చేసిన వ్యక్తులు ఇద్దరు చదువుకున్న వారు కాబట్టి వారికి మధ్యలో డాక్యుమెంట్ రైటర్ అవసరం లేదు, రిజిస్ట్రేషన్ కాగితం మేము రాసుకుంటామని అంటే రాసుకోవచ్చు. They are at liberty దానికి నమూన పత్రాలు ఇంగ్లీషులో వాటిని టెంప్లేట్స్ అంటారు. Templates will be made available అవి ప్రభుత్వమే ఫ్రీగా సప్లై

చేస్తుంది. ఫామ్‌కు సుమారు రూ.10, రూ.20ల ధర పెట్టి సప్లై చేస్తారు. ఆ ఫామ్ కొనుక్కొని రాసుకోవచ్చు, మాకు రాసుకోవడం వంటివి ఎందుకు ఒక డాక్యుమెంట్ రైటర్‌ను పెట్టండంటే గవర్నమెంట్ లైసెన్స్ డాక్యుమెంట్ రైటర్‌ను కూడా పెడతాము. వాళ్లు కూడా ఉన్నారు వాళ్ల పొట్టను కూడా కొట్టదలచుకోలేదు వాళ్లకు లెసెన్స్ ఇచ్చి వాళ్లను అరాకిరి చేయకుండా పలాన డాక్యుమెంట్‌కు ఇంత ఫీజు అని ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. అంతకంటే ఒక్కరూపాయి కూడా ఎక్కువ ఇచ్చే అవసరం లేదు. ఎవరికైతే డాక్యుమెంట్ రాసుకునే ఆసక్తి లేదో they can request the document writer to help them the pay the fees and they can avail the services. మేమే రాసుకుంటామంటే రాసుకోవచ్చు. They are at liberty. అప్పుడు డబ్బులు ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ ప్రకారంగా అమ్మకం, కొనుగోలు చేసుకున్న వ్యక్తులు రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో స్లాట్ అలాట్ అవుతుంది, అలాటెడ్ స్లాట్ ప్రకారంగా ఆ వ్యక్తులు పాస్ పుస్తకాలు తీసుకుని వెళ్లినప్పుడు ఏమి జరుగుతుందంటే ఉదాహరణకు నేను మహమూద్ అలీగారికి భూమిని అమ్మినప్పుడు to make things easy నాకు పది ఎకరాల భూమి ఉంది అనుకుంటే రెండు ఎకరాలు మహమూద్ అలీగారికి అమ్మితే మేము టైమ్ తీసుకుని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లితే అక్కడ ఏమి జరుగుతుందంటే సబ్ రిజిస్ట్రార్‌గారు మీ రాతకోతలు అన్ని అయ్యాయా మీకు డబ్బులు అందాయా అని అడుగుతారు. అప్పుడు వెంటనే మాకు స్లాట్ ప్రకారంగా మేము అప్పటికే డాక్యుమెంట్ రైటర్‌తో కానీ, మేము అయిన డాక్యుమెంట్‌ను రాసుకొని ఉంటాము. ఆ డాక్యుమెంట్లను సబ్ రిజిస్ట్రార్ గారికి ఇస్తే ఇది అప్‌లోడ్ అయ్యేటట్లు ఉందా ఆటోలాక్‌లో ఉందా, ఎలిజిబిలిటి ఉందా లేదా అని ఆయన కంప్యూటర్‌లో చెక్ చేస్తారు. ఎలిజిబిలిటి ఉంది అంటే రిజిస్ట్రేషన్ ఫీజును తీసుకుంటారు. చలానా రూపంలో కానీ, డ్రాఫ్ట్ రూపంలో లేదా క్యాష్ రూపంలోనైనా ఏ విధంగా వీలైతే ఆ విధంగా తీసుకుని వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తారు. రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత వెంటనే నా పాసుపుస్తకంలో నేను అమ్మిన భూమిని మహమూద్ అలీగారు కొన్నారు కాబట్టి ఏ రెండు ఎకరాలు అయితే నేను అమ్మడం జరిగిందో అది డిలీట్ అయిపోతుంది. మనం బ్యాంకుకు వెళితే పాసుపుస్తకంలో ఏ విధంగా అయితే ఆటోమెటిక్‌గా పెట్టి ఇస్తున్నారో రాత లేదు సంతకాలు లేదు ఆటోమెటిక్‌గా ఎలక్ట్రానిక్‌గా ఇస్తారు. నా పాసుపుస్తకంలో రెండు ఎకరాలు డిలీట్ అవుతుంది. మహమూద్ అలీ గారి పాసుపుస్తకంలో రెండు ఎకరాలు అప్పటికప్పుడే యాడ్ అవుతుంది. తర్వాత మ్యుటేషన్ ఫాంలో కూడా వెంటనే అక్కడే మ్యుటేట్ చేయడం జరుగుతుంది. మ్యుటేషన్ పవర్ కూడా ఆర్.డి.ఓ. నుంచి తొలగించి ఎమ్.ఆర్.ఓగారికి ఇస్తున్నాము. ఆయన వెంటనే మ్యుటేషన్ చేయాలి. మ్యుటేషన్ చేయడమే కాదు here is the beauty రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి, మ్యుటేషన్ చేయాలి వెంటనే ఒక్క నిమిషంలోనే అక్కడే ఐ.టి. టేబుల్ రెడీగా ఉంటుంది, అది టి.ఎస్. టెక్నాలజీ వారి చేతిలో ఉంటుంది. ఐ.టికి సంబంధించిన వ్యక్తి, ఐ.టి. టేబుల్ కూడా ఉంటుంది. Each and every office - వెంటనే ఐ.టి. టేబుల్‌కు డాక్యుమెంట్ ఇవ్వాలి. నేను మహమూద్ అలీగారు అక్కడ ఉండగానే ఒక్క నిమిషంలోనే ఆయన అప్‌లోడ్ చేసి, దానికి సంబంధించిన ప్రతిని కూడా మాకు అందజేస్తారు. అంటే రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ అయిన తర్వాత 5వ నిమిషంలోపు యావత్ ప్రపంచానికి తెలిసిపోతుంది. పలాన భూమి పలాన వారు అమ్మడం జరిగింది పలాన వారు కొన్నారు అని వెబ్‌సైట్‌లో వచ్చేస్తుంది. వెంటనే మా కాగితాలు మాకు ఇచ్చేస్తారు. నేను అమ్మడం జరిగింది కాబట్టి నాకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇవ్వరు. మహమూద్ అలీ గారికి అవసరం కాబట్టి ఇస్తారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, పాసుపుస్తకం, ఎక్స్‌ట్రాక్ట్ అంటే సైట్ యొక్క ధరణి కాపీ మూడు ఆయనకు ఇస్తారు. నాకు పాసుపుస్తకం, ధరణి కాపీ ఇస్తారు. వాటిని తీసుకుని మేము హ్యాపీగా ఇంటికి వెళ్లిపోవచ్చు. ఆ తర్వాత మేము దరఖాస్తు లేదు, దస్తరు లేదు, రసీదు లేదు ఎక్కడికి వెళ్లే అవసరం లేదు. ఎటువంటి ఇబ్బంది లేకుండా హ్యాపీగా ఎవరికి వారు ఉండవచ్చు. ఈ విధంగా మ్యుటేషన్ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, అప్‌డేషన్ అండ్ ఎక్స్‌ట్రాక్ట్ కాపీ కూడా కొన్ని నిముషాలలోపే దొరికిపోతుంది. అక్కడ పరిస్థితిని బట్టి అరగంట సమయం, ఒక గంట సమయం పట్టవచ్చు. ఆ విధంగా జరుగుతుంది. ఇది చాలా బ్రహ్మాండంగా ఉంటుంది.

మేము అనేక చర్చలు చేశాము. అనేకమంది ఐ.టి.నిపుణులతో మాట్లాడినప్పుడు చాలా అద్భుతమైన ప్రక్రియ అని చెప్పారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఎక్కడా లేదు అనే విషయాన్ని కూడా చెప్పారు. ఇది మంచి సాఫ్ట్‌వేర్ అన్నీ ఉన్నాయి కాబట్టి చేయచ్చని చెప్పారు. ఈ ప్రకారంగా దీనిని బ్రహ్మాండంగా చేస్తాము.

రెండవ విషయం ఈ విషయం చెబితే నా బాధ్యత తీరుతుంది. శుక్రవారం రోజు మిత్రులు ఎలాగో చాలా క్లారిఫికేషన్లు అడుగుతారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే అప్పుడు కూడా అన్ని విషయాలు చెప్పాల్సి ఉంటుంది, చెబుతాను. ప్రజలు ఎదుర్కొంటున్న మరో పెద్ద బాధ అయిన వారసత్వ భూమికి సంబంధించి కుటుంబంలో తండ్రి చనిపోతే కొడుకులకు, బిడ్డలకు ఆ భూమి రావాలి. తెలంగాణలో దానిని ఫౌతి అని అంటారు. ఫౌతి చేయమంటే చేస్తలేరని మా ఎమ్మెల్యేల వద్దకు ప్రజలు తిరుగుతూ ఉంటారు. ఇంతకు ముందు మెదక్ ఎం.పి ప్రభాకర్‌రెడ్డిగారు నాతో శాసనసభకు వచ్చారు.

ఈరోజు సగం మంది ప్రజలు కేసీఆర్ సార్ ఏమి చెబుతారో చూద్దామని టి.విల ముందు కూర్చున్నారు. ఈ యాక్ట్ ఉందని పేపర్లలో వచ్చింది. అందుకే బయట అంత ఆతృతతో ఉన్నారు. అంత ఆతృత ఉందా అని నేను నవ్వుకున్నాను. అంత ఆతృత ఉంది సార్ ఇది అందరికి ముఖ్యమైన అంశం. ఎందుకు అంత ముఖ్యమైనది అంటే ఎక్కడికి వెళ్లినా మాకు ముందు వచ్చే దరఖాస్తులు రెవెన్యూకు సంబంధించిన సమస్యలు, ఫౌతి బాధలు కాబట్టి ఎమ్మెల్యేల పరిస్థితి అట్లనే ఉన్నది, మా పరిస్థితి అట్లనే ఉందని మెదక్ ఎం.పి. ప్రభాకర్‌రెడ్డిగారు నవ్వుకుంటూ చెప్పారు. ఈ బాధ కూడా పోవాలి. ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలన్నీ బ్రిటీష్ కల్ట్‌లో తీసుకున్నవి. ప్రభుత్వానికి అధికారాలు పెట్టారు. అధికారులను ఎంక్వేరీ చేయాలి ఎవరో చనిపోయారు, ఒక ఆఫీసరు వెళ్లి ఎంక్వైరీ చేయాలి ఏదో ఒకటి తేల్చాలి. ఇదంతా పంచాయతి ఉండేది. Now, this Act i.e. new R.O.R. Act is empowering the family మీకు ఎవరు ఎక్వైరీ చేయరు మీ తెరువు ఎవ్వరు రారు. దీనికి రెండు పద్ధతులను అవలంబిస్తున్నాము.

ఈ రోజు ఉన్న పరిస్థితులలో ఉన్నది ఉన్నట్లుగా జాయింట్ ఫ్యామిలి కూర్చొన్ని మొత్తం సంతకాలు పెట్టి ఎమ్.ఆర్.ఓ.గారిని స్లాట్ అడగాలి. స్లాట్ ప్రకారం ఆయన పిలుస్తాడు. ఫౌతి రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి కూడా లాగ్ రిజిస్టర్ పెడుతారు. మీరందరూ సంతకాలు పెట్టించినట్లయితే ఎక్కడ తిరిగే అవసరం లేకుండా ఆటోమెటిక్‌గా అరగంటలో చేసి పంపిస్తారు. దీనికి మరో పద్ధతి కూడా పెడుతున్నాము. ఒక్కసారి ధరణి పోర్టల్‌లోకి రాగానే మొత్తం పాసుపుస్తకదారులకు ప్రభుత్వం ఒక నెల రోజులు సమయం ఇస్తుంది. అందరూ కూడా ఫ్యామిలీ ట్రీ అంటే తమ కుటుంబ సభ్యుల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి. వాటిని ఏమి చేస్తామంటే వాళ్ల పాసుపుస్తకాలలోనే రెండు పేజీలలో ఎంట్రీ చేస్తాము. ఆడ పిల్ల ఉందని, మగపిల్లలు ఉందని ఎంత మంది ఉన్నా కుటుంబ సభ్యుల వివరాలు కూడా అధికారికంగా బాజాప్తా పాసు పుస్తకంలో సీల్ వేస్తాము. అరాకిరి లేదు ఎవరికి ఏ బాధ లేకుండా ఉంటారు. అంటే ఫౌతి విషయంలో ప్రజలు కార్యాలయానికి తిరగడం కానీ లంచాలు ఇవ్వడం కానీ మరొకటి కానీ హ్యుమన్ ఇంట్రఫెస్ కానీ ఉండవు. Now, we are empowering the family కుటుంబానికే పవర్ ఇస్తున్నాము. కాబట్టి కుటుంబం మొత్తం కూర్చొని రాసుకొని తెచ్చివ్వవచ్చు. రెండు మాసాలు అయిపోతే పోర్టల్‌లో వచ్చిన తర్వాత ఆటోమెటిక్‌గా పాసుపుస్తకంలో నమోదై ఉంటాయి కాబట్టి అక్కడ ఇబ్బంది లేదు. దీనికి ఒకనాడు చాలా మంది రకరకాలుగా మాట్లాడారు. కానీ అద్భుతంగా సమగ్ర సర్వే బాగా ఉపయోగపడుతున్నది. ఇందులో రెండు, మూడు చిన్న చిన్న భాగాలున్నాయి. నేను శుక్రవారం రోజు సుదీర్ఘంగా వివరిస్తాను. క్యాస్ట్ సర్టిఫికేట్ గురించి చెప్పాలంటే ఎక్కడైనా మతం మారుతుంది కాని క్యాస్ట్ మారుతుందా. ప్రతిరోజు క్యాస్ట్ సర్టిఫికేట్ కోసం ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటారు. ఇంటర్మీడియట్‌కు ఒకసారి, బి.ఎ.కు ఒకసారి క్యాస్ట్ సర్టిఫికేట్ల కోసం తిరుగుతుంటారు. ఆ బాధ కూడా పోవాలి. లైఫ్ టైమ్ సర్టిఫికేట్ ఇస్తున్నాము. విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లినప్పుడు అవసరం పడితే వాళ్ల పద్ధతి ప్రకారం ఫార్మాట్ ప్రకారం ఇస్తారు.

12.50 మ. కుల ధృవీకరణ పత్రం ఇచ్చే అధికారం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఇస్తున్నాం. రెవెన్యూ డిపార్ట్‌మెంటుకు ఉండదు. Hereafter, Cast certificate will be given by the Local Bodies. అవన్నీ కంప్యూటరైజ్డ్ చేస్తాం. ఒకసారి కంప్యూటరైజ్డ్ చేస్తే మాటి మాటికి క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం వెళ్లవలసిన అవసరముండదు. ఇకపోతే ఆదాయ ధృవీకరణ పత్రం చాలా కీలకమైనది. దీనికి సంబంధించి మా చీఫ్ సెక్రటరీ గారు బాగా ప్రయత్నం చేశారు. విజయవంతమైనది. మన దగ్గర అద్భుతమైన డేటాబేస్ ఉన్నది. ఎవరికి ఎంత ఆస్తి ఉన్నది, ఎవరెవరు ఏ ఉద్యోగం చేస్తున్నారు పర్‌ఫెక్ట్ డేటాబేస్ వందశాతం ఉంది. కొద్దిగా ఇంప్రూవ్ చేస్తే పర్‌ఫెక్ట్ అవుతుంది. Income Certificate will be given through data base and no human interface is required. అవి కూడా ప్రాక్టికల్‌గా వేమయు చేసి చూశాం. చాలా విజయవంతంగా ఉంది. పక్షపాతం లేదు. ఎవరి డేటాబేస్ ఏముందో దాన్ని పోర్టల్‌లో పెడతాం. తెలంగాణలోని కుటుంబాల సమగ్ర వివరాల డేటాబేస్ ఓపెన్ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. దాని ప్రకారమే వారికి బాజాప్తా ఇన్‌కమ్ సర్టిఫికెట్ వస్తుంది. కాబట్టి ఈ సర్టిఫికెట్‌ల పీడ పోతుంది. ఈ విధంగా కార్యక్రమం ఉంటుంది. బహుశా నాకు తెలిసి నేను ఇంచుమించు అన్ని విషయాలు చెప్పానని అనుకుంటున్నాను. తమరి అనుమతితో మరొక రెండు నిమిషాలు చెప్పి, విరమిస్తాను అధ్యక్షా.

ఉద్యోగులకు భద్రత ఉంటుంది వాళ్లు బెంబేలెత్తాల్సిన అవసరం లేదు. కాకపోతే సర్దుబాటు జరుగుతుంది. ఆప్షన్స్ ఇస్తారు. ఆ ప్రకారం నడుచుకోవాలి. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్‌ను మూడు, నాలుగు నెలల్లో ఎక్సర్‌సైజ్ అంతా చేసి వారికి పూర్తి స్కేల్ ఇచ్చి, వివిధ శాఖలలో ఆప్షన్స్ ఇచ్చి వాళ్లకున్న ఎడ్యుకేషన్ బట్టి చేస్తారు. ఆ విధంగా అయిపోతుంది. ఎంఆర్ఓ, ఆర్‌డిఓ, జాయింట్ కలెక్టర్ల దగ్గర ఉన్న ఎగ్జిస్టింగ్ కేసులు స్పెషల్ ట్రిబ్యునల్స్, ఫాస్ట్ ట్రాక్ ట్రిబ్యునల్స్‌కు బదిలీ చేయబడుతుంది. 60,70 రోజులలో పరిష్కారమవుతుంది. ఆ తర్వాత రాష్ట్రంలో రెవెన్యూ కోర్టులు ఉండవు. అది పూర్తవుతుంది. ఇక రిజిస్ట్రేషన్ గురించి కూడా వివరించాను. చాలా ఇన్‌స్టాంట్ రిజిస్ట్రేషన్, ఇన్‌స్టాంట్ మ్యుటేషన్ జరుగుతుంది. తర్వాత మొత్తం సర్వే, నిజాంకాలంలో ఎలాగైతే బందోబస్తు జరిగిందో, అటువంటి మొత్తం సర్వే మళ్లీ ఇప్పుడు ప్రభుత్వం చేయిస్తోంది. డిజిటైజ్డ్ సర్వే. ఒక ఇంచు కూడా తేడా రాదు. అందరి భూముల్లో ప్రతి సర్వే నెంబరు కొలిచి డిజిటల్ రూపంలో డిజిటల్ మ్యాప్ ఆఫ్ తెలంగాణ కూడా తయారవుతోంది. టిప్పన్లు నక్షాలుఎవైతే ఉన్నాయో అవి ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి, ప్రతి జిల్లాకు మొత్తం రాష్ట్రానికి ఎంటైర్ డిజిటల్ మ్యాప్ తయారవుతుంది. అది కూడా కంప్యూటర్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. It will be made available to all the people of the State on the computer through the IT network. కాబట్టి అది కూడా ట్యాంపర్ కాదు. దాచిపెట్టడానికి లేదు. టిప్పన్ అంటే అదొక బ్రహ్మ పదార్థం, సర్వే అంటే అది ఇంకొక బ్రహ్మ పదార్థం అనే అపోహ పోతుంది. ఆ దురావస్థ కూడా ప్రజలకు ఉండదు.

తెలంగాణలో భూముల విలువలు చాలా పెరిగాయి కాబట్టి భవిష్యత్తులో శాంతి భద్రతల సమస్యలు వస్తాయి. పేద వారి భూములను లాక్కునే ప్రమాదం ఉంటుంది. కాబట్టి కచ్చితంగా ఈ చట్టాన్ని కొద్దిగా కఠినమైన సరే, తమరికి తెలుసు రాష్ట్రం కష్ట పరిస్థితుల్లో ఉంది. కేంద్రం మొండి చేయి చూపిస్తోంది. రాష్ట్రానికి ఇవ్వవలసిన జిఎస్టి బకాయిలు కూడా ఇవ్వడం లేదు. రెవెన్యూ కొద్దిగా లాస్ అవుతుంది. రిజిస్ట్రేషన్ రూపంలో ప్రభుత్వానికి రోజుకు రూ.10 కోట్లు వచ్చే ఆదాయం పోతుంది. అవన్నీ నాకు తెలుసు అధ్యక్షా. అయినా సరే, గత మూడు సంవత్సరాల నుంచి పోస్ట్‌పోన్ అవుతూ వస్తోంది. కాబట్టి పోతే పోయింది నాలుగు వందలు, ఐదు వందల కోట్లు నష్టం వచ్చిన సరే యావత్తు రాష్ట్రానికి వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు, వ్యవసాయేతర ప్రాపర్టీస్‌కు కూడా బ్రహ్మాండమైన రిలీఫ్ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి వస్తుంది. పారదర్శకంగా వస్తుంది. కాబట్టి ఒక అద్భుతమైన సదుపాయం వస్తుంది. అవినీతి మాయవుతుంది. అధికారుల యొక్క విచక్షణాధికారం పోతుంది. ఒక స్వచ్ఛమైన సమాజానికి బాట వేస్తుంది. కాబట్టి

ప్రభుత్వం తన అధికారాన్ని కోల్పోయినా, ఆదాయాన్ని కోల్పోయినా సరే దీన్ని తీసుకురావడం జరిగింది.

నేను ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ లోపల మీరు ఎవ్వరికి ఏకాణ పైసలు ఇచ్చే అవసరం లేదు: అనవసరంగా డబ్బులు దండగా చేసుకోకండి. రెండు, ఎవరైనా అడిగితే తిప్పి కొట్టండి. మూడు, కొద్దిగా టైం పడుతుంది. ఇదే పద్ధతిని హర్యానా రాష్ట్రంలో తీసుకువచ్చారు. Not exactly like this. మనమేమో చాలా లోతుగా వెళ్లిపోయాం. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా అత్యంత విప్లవాత్మకమైన పద్ధతిలో, నవీన పద్ధతిలో IT driven, IT enabled సర్వీసును మనం తీసుకువచ్చాం. కాని వారు తీసుకువచ్చింది కొంత పాక్షికంగా ఉన్నది. మనంత సమగ్రంగా లేదు. అయినప్పటికీ దానిని తీసుకురావడానికి 40 రోజులు తీసుకున్నారు. ఎందుకంటే ధరణి పోర్టల్ తయారవుతోంది. ఎంఆర్ఓలకు రిజిస్ట్రేషన్ బాధ్యత అప్పగిస్తున్నాం కాబట్టి వారికి కనీసం మూడు, నాలుగు రోజులు శిక్షణ ఇవ్వాలి. కొత్త వాళ్లకి ఇవన్నీ పెట్టాలి. కంప్యూటర్లను రెండు సంవత్సరాలకు ముందే కొనడం జరిగింది. ఆల్‌రెడీ బ్యాండ్ విడ్త్‌ను 12 MBPS కెపాసిటీకి పెంచాం. కంప్యూటర్లు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఆపరేటర్లు కూడా శిక్షణ తీసుకుని సిద్ధంగా ఉన్నారు. కాబట్టి భగవంతుని కృప వల్ల నిరాటంకంగా ఈ చట్టం అద్భుతంగా ప్రజలకు ఒక బ్రహ్మాస్త్రంగా, మరీ ముఖ్యంగా పేదలకు, నోరు లేని వారికి, బక్క పలచగా ఉన్న వారందరికీ అద్భుతమైన రక్షణగా ఉంటుంది. ఈ ల్యాండ్ మాఫియా ముఠాలు, భూబకాసురులు, భూదొంగల నుంచి, అవినీతి అధికారుల నుంచి పూర్తి రక్షణ ఈ చట్టం కల్పిస్తుంది. వందశాతం కల్పిస్తుంది. ఆ విధంగా జరగాలని, జరుగుతుందని కోరుకుంటూ నాకు ఇంతగొప్ప అవకాశాన్ని ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, విరమిస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

1.00 మ. **శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్):–** అధ్యక్షా, నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఘోర విపత్తు కోవిడ్ 19. కరోనా అనే వైరస్ సోకడం వల్ల వచ్చే ఈ వ్యాధి ఒక అంతు పట్టని సమస్యగా, ప్రపంచ మానవాళికి సవాలు విసురుతున్నది. చైనాలోని ఊహాన్ నగరంలో పుట్టి ప్రపంచమంతా వ్యాపించిన క్రమంలో ఈ వ్యాధి మన రాష్ట్రంలోకి విదేశీ ప్రయాణికుల ద్వారా ప్రవేశించింది. 2020 సెప్టెంబరు 7 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 2.74 కోట్ల మంది కరోనా బారిన పడ్డారు. భారతదేశం 42.8 లక్షల పాజిటివ్ కేసులతో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. మన దేశంలోని రాష్ట్రాల విషయానికి వస్తే, 9.2 లక్షల కేసులతో మహారాష్ట్ర మొదటి స్థానంలో, 5 లక్షల కేసులతో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. కాగా మన రాష్ట్రం 1.45 లక్షల కేసులతో తొమ్మిదవ స్థానంలో ఉంది.

2020 సెప్టెంబరు 7 నాటికి రాష్ట్రంలో మొత్తం 1,45,163 కేసులు పాజిటివ్‌గా నమోదయ్యాయి. ఇందులో 1,12,587 మంది కోలుకున్నారు. 24,579 మంది ప్రస్తుతం హోం మరియు ఇనిస్టిట్యూషనల్ ఐసోలేషన్‌లో ఉన్నారు. 7,091 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 906 మంది మరణించారు.

తెలంగాణలో కరోనా కేసుల రికవరీ శాతం 77.6 ఉండగా, జాతీయ స్థాయిలో రికవరీ శాతానికి సమానంగా ఉన్నది. జాతీయ స్థాయిలో మరణాల శాతం 1.7 అయితే, తెలంగాణలో మరణాల శాతం 0.62గా ఉంది.

దేశం మొత్తంలో కరోనా మరణాల సంఖ్య 72,830 మహారాష్ట్రలో అత్యధికంగా 27,027 మరణాలు నమోదయ్యాయి. 906 మరణాలతో తెలంగాణ 12వ స్థానంలో ఉంది.

భారతదేశంలో మొదటి కరోనా కేసు కేరళ రాష్ట్రంలో 2020 జనవరి 30న నమోదయింది. భారతదేశంలో కరోనా వైరస్ ప్రవేశించిందనే సమాచారం అందిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమయింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి కరోనా కేసు నమోదు కాకముందే వైద్య ఆరోగ్య శాఖ ముందు జాగ్రత్త చర్యలు ప్రారంభించింది. కరోనా పరీక్షలు చేయడానికి, ఎవరికైనా కరోనా సోకితే వెంటనే చికిత్స అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టింది. 2020 మార్చి 2న తెలంగాణ రాష్ట్రంలో తొలి కరోనా కేసు నమోదైన వెంటనే, ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నది. మార్చి 7న కరోనా విషయాన్ని అసెంబ్లీలో స్వయంగా ముఖ్యమంత్రి గారు

ప్రస్తావించారు. మార్చి 13న కరోనాపై అసెంబ్లీలో విస్తృతంగా చర్చ జరిగింది. ఆ మరునాడే ఇదే అసెంబ్లీలోని కమిటీ హాలులో ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అదే రోజు రాత్రి రాష్ట్ర కేబినెట్ అత్యవసర సమావేశం జరిగింది. కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలనే విషయంలో కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో వివిధ రాష్ట్రాలు ఇంకా సమాలోచనలు చేస్తున్న తరుణంలోనే మార్చి 14న కేసీఆర్ గారు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుని, అమలు చేశారు.

ఒక్కరికి వైరస్ సోకితే అతని ద్వారా అనేకమందికి సోకే ప్రమాదం ఉందని గుర్తించి, జనం ఒకే చోట పోగు కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం మార్చి 14న పాక్షిక లాక్‌డౌన్ ప్రకటించింది. అన్ని విద్యా సంస్థలు, కోచింగ్ సెంటరు, సమ్మర్ క్యాంపులు, సినిమాహాళ్లు,బార్లు, క్లబ్బులు, ఫంక్షన్ హాళ్లు, స్టేడియాలు, స్విమ్మింగ్ పూల్స్, జిమ్‌లు, పార్కులు, మ్యూజియమ్‌లు మూసివేయాలని నిర్ణయించింది. సభలు, సమావేశాలు, సెమినార్లు, వర్క్‌షాపులు, ఉత్సవాలు, ర్యాలీలు, ఎగ్జిబిషన్‌లు, ట్రేడ్ ఫెయిర్స్, సాంస్కృతిక కార్యక్రమాలను బంద్ పెట్టింది. మార్చి 19న మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. జనం గుమిగూడే ప్రాంతాల్లో విధించిన ఆంక్షలను మార్చి 31 వరకు పొడిగించాలని నిర్ణయించారు. ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలును ఆపేశారు. అప్పటికే మహారాష్ట్ర, కర్ణాటక లాంటి సరిహద్దు రాష్ట్రాల్లో కరోనా వ్యాపించినట్లు సమాచారం అందడంతో అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద ఆంక్షలు అమలు చేసింది. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, వచ్చి పోయే వారిని పరీక్షించింది. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అమలు చేసిన లాక్‌డౌన్, అన్‌లాక్ నిబంధనలను అమలు చేస్తూ, రాష్ట్ర పరిధిలో వ్యాధి వ్యాప్తి నివారణకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

కరోనా వైరస్ తెలంగాణలో పుట్టింది కాదు, భారత్‌లో పుట్టింది కాదు. కానీ విదేశాల నుంచి వచ్చిన వారి ద్వారా మాత్రమే వైరస్ వ్యాప్తి చెందుతున్నదని ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. ఈ వైరస్ విదేశాల నుంచి వచ్చిన వారి ద్వారానే ఎక్కువ వస్తున్నది కాబట్టి, విదేశాల నుంచి వచ్చే విమానాలను బంద్ పెట్టాలని మార్చి 18న ముఖ్యమంత్రిగారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్నది. మార్చి 22 నుంచి విదేశాల నుంచి విమానాలు రాకుండా కేంద్రం బంద్ పెట్టింది.

తెలంగాణాలో మొట్టమొదట ఇండోనేషియా నుంచి కరీంనగర్ పట్టణానికి వచ్చిన విదేశస్థుల వల్ల ఈ వ్యాధి జాడ కనిపించింది. వారి ప్రయాణ రికార్డుల ఆధారంగా వారి జాడ కనిపెట్టి వారందరికీ టెస్టులు నిర్వహించి, ఐసోలేట్ చేసి వ్యాధి నియంత్రణ చర్యలలో తెలంగాణా దేశానికి ఒక దిక్సూచిగా నిలిచింది. కరోనా వైరస్ సోకిన వారి ప్రాంతాన్ని గుర్తించి, వైరస్ వ్యాప్తి చెందకుండా కట్టడి చేసేందుకు కంటైన్మెంట్ జోన్లను ఏర్పాటు చేసే పద్ధతిని తెలంగాణ రాష్ట్రమే ముందుగా ప్రారంభించింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్ అనుసరించారు. దేశంలో మొట్టమొదటి కంటోన్మెంట్ జోన్‌గా కరీంనగర్ నిలిచింది.

ఢిల్లీలో ఓ ప్రార్థనా మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వారి ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతున్నదనే విషయాన్ని కూడా మొదట గుర్తించి, కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. దీనివల్ల వైరస్ సోకిన వారిని గుర్తించడానికి మార్గం ఏర్పడింది.

తెలంగాణ రాష్ట్రంలో కరోనా వ్యాప్తిని నివారించడానికి ప్రభుత్వం అత్యంత పకడ్బందీ వ్యూహం రూపొందించి అమలు చేస్తున్నది. పరిస్థితిని ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు స్వయంగా సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం యంత్రాంగానికి మార్గ నిర్దేశనం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య, పోలీస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖలను భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం కరోనా వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టింది. కోవిడ్ మేనేజ్మెంట్ కోసం ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల కమిటీని నియమించింది. వైరస్ సోకిన వారిని, వారితో కాంటాక్ట్ అయిన వారిని గుర్తించి, అందరికీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించడం జరుగుతున్నది.

కరోనా వ్యాధి గతంలో ఉన్నది కాదు కనుక నిర్ధారణ పరీక్షలను మొదట్లో రాష్ట్రంలోనే నిర్వహించడం సాధ్యం కాలేదు.

పూణేకు శాంపిల్స్ పంపి, ఫలితాల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. ఆ తర్వాత ప్రభుత్వ రంగంలోనే టెస్టింగ్ ల్యాబ్స్‌ను నెలకొల్పడం జరిగింది. హైదరాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాల, ఉస్మానియా వైద్య కళాశాలలో వ్యాధి నిర్ధారిత పరీక్షలను ప్రభుత్వం నిర్వహిస్తూ వచ్చింది. ఇప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలోనూ వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వం నిర్వహిసున్నది. ప్రభుత్వ పరంగానే కాకుండా రాష్ట్రంలోని 38 ప్రైవేటు ల్యాబోరేటరీలలో కూడా నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం సగటున రోజుకు దాదాపు 60 వేల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వ సూచనలను, ఐసిఎంఆర్ మార్గదర్శకాలను అనుసరించే తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుంచి పరీక్షల నిర్వహణ, చికిత్స అందించడం జరుగుతున్నది.

వ్యాధి సోకిన వారికి చికిత్స అందించడానికి అవసరమైన పరికరాలు, వైరస్ బాధితులకు చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది భద్రతకు అవసరమైన ఎక్విప్మెంట్‌ను పెద్ద ఎత్తున సమకూర్చడం జరిగింది. రాష్ట్రంలో 10.30 లక్షల పిపిఇ కిట్లను, 18.50 లక్షల ఎన్-95 మాస్కులు, 24వేలకు పైగా రెమిడిసివిర్ ఇంజక్షన్లకు ఆసుపత్రులకు అందించడం జరిగింది. ఇంకా ఎన్ని కావాలంటే అన్ని అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

వైరస్ సోకిన వారికి చికిత్స చేయడానికి రాష్ట్రంలో అనేక వైద్యకళాశాలలను ప్రభుత్వం సిద్ధం చేసింది. వేల సంఖ్యలో బెడ్లను సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని గాంధి హాస్పిటల్‌ను ప్రత్యేక కోవిడ్ హాస్పిటల్‌గా మార్చడం జరిగింది. గాంధిలో వెయ్యి ఆక్సిజన్ బెడ్లు, 500 ఐసియు బెడ్లు సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆక్సిజన్ సౌకర్యం కలిగిన 10వేల బెడ్లను సిద్ధం చేయడం జరిగింది. 1259వెంటిలేటరు, 200 హైఫ్లో నాసల్ ఎక్విప్‌మెంట్లు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిద్ధంగా ఉన్నాయి.

కరోనా నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 1224 పడకల సామర్థ్యం కలిగిన, అన్ని రకాల వైద్య పరికరాలతో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను కొత్తగా ఏర్పాటు చేసింది. అందులో కోవిడ్ బాధితులకు చికిత్స అందుతున్నది.

వ్యాధి తీవ్రత ఎక్కువ ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయడం జరుగుతున్నది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సదుపాయాలను, 24 గంటల పాటు నిరంతర పర్యవేక్షణను ఏర్పాటు చేయటం జరిగింది. కరోనా నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా 5,209 పోస్టులను కొత్తగా మంజూరు చేయడం జరిగింది. వ్యాధి తీవ్రత తక్కువ ఉన్నవారిని, లక్షణాలు కనిపించని వారిని హోమ్ ఐసోలేషన్‌లో ఉంచి అవసరమైన మందులు అందించడం, వైద్య సూచనలు చేయడం జరుగుతున్నది. ఇది కాకుండా హోమ్ ఐసోలేషన్‌కు ప్రత్యామ్నాయంగా 121 ఐసోలేషన్ కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసింది. వ్యాధిగ్రస్తులను ఆసుపత్రులకు తీసుకురావడానికి అవసరమైనన్ని అంబులెన్సులను రాష్ట్రవ్యాప్తంగా సిద్ధంగా ఉంచడం జరిగింది.

ప్రైవేటు ఆసుపత్రుల్లో కరోనా వైద్యం చేయించుకోవడానికి, ప్రైవేటు ల్యాబుల్లో పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన చార్జీలను ప్రభుత్వం నిర్ధారించింది.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు పరిస్థితిని పరిశీలిస్తే, వైరస్ సోకిన వారిలో 80శాతం మందిలో ఆసుపత్రికి తరలించాల్సిన అవసరం కూడా రావట్లేదు. ఇంట్లోనే ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. అలాంటివారికి ప్రభుత్వం ఉచితంగా హోం ఐసోలేషన్ కిట్లను అందిస్తుంది.

కరోనా వ్యాప్తి నివారణకు, వైరస్ సోకినవారికి సరైన చికిత్స అందించడానికి ప్రభుత్వం సర్వం సిద్ధంగా ఉంది. ఎంతమందికి వైరస్ సోకినా సరే ప్రభుత్వ వైద్యశాలల్లో చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. అవసరమైన ఎన్ని నిధులైన సరే వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కరోనాపై ప్రజల్లో ఇప్పుడు అవగాహన పెరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తి నివారణ చర్యలు చేపడుతూనే ప్రజలను అప్రమత్తం చేయడానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది. వ్యాధి నిర్ధారణలోనూ, చికిత్సలోనూ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకుని అందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నది.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Speaker Sir, I was just going through the Note and also listening to the Brief given by the Hon'ble Minister for Health and Family Welfare, Sri Eatala Rajender. The Note says 'Short Discussion on Covid-19 – (Impact of Corona Virus) in the State and Measures taken by the Government in controlling it.' Before going into the subject matter, I feel it is my moral responsibility -

میں سمجھتا ہوں کہ یہ میرا اخلاقی فریضہ اور میری ذمہ داری ہے کہ میں یہاں کھڑے ہو کر محکمہ صحت کے ان سارے ملازمین جو پانچ مہینے سے انسانوں کی جانوں کو بچانے کے لئے اپنی جان کو خطرہ میں ڈال کر اور اپنے بیوی بچوں اور بوڑھے ماں باپ کو بھلا کر بیماروں کی جان بچانے کی کوشش میں لگے ہیں، جس طریقہ سے ایک سرحد پر ہمارا فوجی ہماری سرحدوں کی حفاظت کرتا ہے، ویسے ہی پانچ مہینے سے میں کہوں گا کہ یہ Corona warriors کھڑے ہو کر کورونا سے لڑتے ہوئے ہماری جانوں کو بچانے کی کوشش میں لگے ہوئے ہیں، تو میں میری جانب سے اور میری پارٹی کی جانب سے ان سارے ڈاکٹرس، نرسنگ اسٹاف، sanitation staff، ایمبولنس ڈرائیورس، لیب ٹکنیشنس، جھاڑو دینے والوں، قبرستانوں میں قبریں کھودنے والوں، شمشان گھاٹوں میں میتوں کو لے جانے والوں اور مردہ خانوں سے لاشوں کو لے جا کر گھر والوں کو دینے والوں کو میں سمجھتا ہوں کہ جس طریقہ سے سرحد کے فوجیوں کو ہم salute کرتے ہیں، آج میں ان تمام covid warriors کو اس ایوان کے ذریعہ salute کرتا ہوں۔

I am sorry to say that not a single word of appreciation is there in this Note, nor a single sentence could the Health Minister give for these warriors. It shows the care. This is how the Government functions or this is how the matter is serious. I leave it for their wisdom and it is for them to decide.

Secondly, I remember all those, who have lost their lives because of this Corona -

ایک ایک گھر میں چار چار لوگوں کی موت ہوئی۔ کئی لوگ مرے۔ کئی لوگ متاثر ہوئے۔ آج یہاں کھڑے ہو کر اس ایوان کے ذریعہ کورونا میں اپنے چاہنے والوں کو جنہوں نے بھی کھویا ہے، اور اسی طرح سے ان corona warriors کے لئے بھی جنہوں نے اپنی جان کو کھویا ہے، میں ان کے افراد خاندان کے ساتھ اپنے دل کی ہمدردی کا اظہار کرتا ہوں اور اپنی طرف سے تعزیت پیش کرتا ہوں۔ ہماری ریاست میں بھی ڈاکٹرس، نرسنگ اسٹاف اور۔۔۔

In Owaisi Group of Hospitals, Nursing Superintendent lost her life. I remember all those warriors, who have lost their lives.

میں اللہ سے دعا کرتا ہوں کہ اللہ ان کے افراد خاندان کو صبر دے جو اس لڑائی میں آگے تھے اور اپنی جان کو کھوئے ہیں۔ میں اس ایوان کی طرف سے بھی ان کے درد، دکھ اور ان کی تکلیف میں ان کے ساتھ ہوں۔ اس کے ساتھ ہی ساتھ میں یہ سمجھتا ہوں کے وزیر اعظم ہو یا وزیر اعلیٰ ہو، وہ میرا بھی وزیر اعظم ہے اور وہ میرا بھی وزیر اعلیٰ ہے۔ جن لوگوں نے پرائم منسٹر ریلیف فنڈ یا چیف منسٹر ریلیف فنڈ میں پیسہ دیا ہے، جو بھی دیا ہے، افسوس کہ حکومت نے اس نوٹ میں ان سارے لوگوں کا شکریہ ادا نہیں کیا۔ لیکن میں سمجھتا ہوں کہ یہ سی ایم بھی میرا ہے اور یہ پی ایم بھی میرے ملک کا ہے، تو میں ان سارے لوگوں کا بھی شکریہ ادا کرتا ہوں۔ یہ الگ بات ہے کہ نہیں معلوم کہ وہ پیسہ کہاں خرچ ہوا، کیسے خرچ ہوا، کتنا خرچ ہوا، اس کی آڈٹنگ ہوئی یا نہیں ہوئی، وہ الگ بحث ہے۔ لیکن میں اپنی اخلاقی ذمہ داری اور اپنا فرض سمجھتا ہوں اور اس لئے شکریہ ادا کرتا ہوں ہر اس فرد کا جس نے بھی پیسہ دیا۔

I would like to thank all the Organizations, all the NGOs and all the individuals, who came forward in the Lock Down period and who were helping the needy and the ones who were hungry.

جو دانہ دانہ کے لئے تڑپ رہے تھے، ان کی ان لوگوں نے مدد کی ہے۔ جن اداروں، جن این جی اوز یا کسی فرد نے اپنی جانب سے کسی بھوکے کے پیٹ میں ایک دانہ بھی ڈالا ہے، تو میں سمجھتا ہوں کہ یہاں کھڑے ہو کر مجھے ان کا شکریہ ادا کرنا ہے، میں ان کا شکریہ ادا کرتا ہوں۔ افسوس کہ اس نوٹ میں ان کو بھی جگہ نہیں ملی، لیکن میں ان کا شکریہ ادا کرتا ہوں۔ میں یہ بات بھی ضرور کہوں گا کہ میں نے اپنے سالار ملت ایجوکیشنل ٹرسٹ کی جانب سے ساڑھے پانچ کروڑ روپئے کا راشن تقسیم کیا۔ کھانے کے ایک لاکھ پیکٹس تقسیم کئے۔ ہم نے ایک لاکھ راشن کٹس دئے۔ میری پارٹی کے ایم ایل ایز کورونا کے آغاز سے لے کر آج تک میدان میں تھے۔ میری پارٹی کے ایک ایم ایل اے جناب معظم خاں کو قلب پر حملہ ہوا اور ان کو اسٹنٹ ڈالنا پڑا، لیکن وہ بھی عوام کے درمیان تھے، ان کے دکھ، ان کی تکلیف اور مصیبت میں ان کے ساتھ تھے، اور ہم نے کام کیا۔ میں ان سب کا شکریہ ادا کروں گا۔ میری پارٹی کے ہر ایم ایل اے میدان میں تھے۔ معظم خاں، بلعلہ، پاشاہ قادری وغیرہ سب متاثر ہوئے لیکن انہوں نے میدان کو نہیں چھوڑا۔ ایسے جتنے لوگ اور میرے دیگر ساتھی، ٹی آر ایس اور کانگریس وغیرہ کے ایم ایل ایز ہیں جنہوں نے آگے بڑھ کر میدان میں کام کیا ہے، میں ان کو بھی مبارکباد دیتا ہوں اور ان کا بھی شکریہ ادا کرتا ہوں۔

1.15
1.25
మ.

We have been there for the people and with the people in this situation.

ایسے حالات میں یہ قابل مبارکباد ہے۔ اس کے ساتھ ہی ساتھ۔۔۔

When I come down to this note, the headline shows Short Discussion on impact of corona virus in the State and measures taken.

صاحب! اس میں measures کے بارے میں ہے۔

This seems to be more like a health bulletin. Health bulletin has been issued. What impact corona has left has not been mentioned. Has the corona not impacted the economy? Has the corona not impacted social life of the people? Has the corona not impacted the trade and commerce? Has the corona not impacted the administration? Has the corona not impacted the education? Has the corona not impacted the industries? Has the corona not impacted the agriculture? Has the corona not impacted the State finances? Has the corona not impacted all sections of the society? Has the corona not had an impact on all aspects of life? I am so sad to say that nothing has been mentioned in this. Nothing has been said. Why so much of un-seriousness?

Sir, when I go through this I find that the relief measures, which were taken have not been mentioned at all. You have given ration, why didn't you mention that? You have given relief to the migrant workers, why didn't you mention that? You have organized trains for the migrant workers, why didn't you mention that? You have given money, why didn't you mention the same in the Note? I am so sad and sorry to say that I do not know who is looking after the affairs. We have to look upon this.

SRI K. CHANDRASHEKAR RAO:- Through you Sir, I convey to the Member, the Health Minister thought that this information is enough for the House.

اکبر صاحب یہ سارے مہابھارت جو پوچھ رہے ہیں، اگر ان کو چاہئے تو ہم انہیں بھیج دیتے ہیں۔ یہ تو روز اخبارات میں آتا ہے اور روز چلتا رہتا ہے۔

جناب اکبر الدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): صاحب! میں مہابھارت نہیں پوچھ رہا ہوں۔ آپ ایسے الفاظ استعمال مت کیجئے۔ میں آپ کی عزت اور آپ کا احترام کرتا ہوں۔ آپ تلنگانہ کو حاصل کرنے والے بہت بڑے لیڈر ہیں۔ ہم بہت چھوٹے ہیں۔ آپ کو ایسے جملے نہیں بولنے چاہئیں۔

جناب کے۔ چندر شیکھر راؤ(JANAB K.CHANDRASHEKAR RAO): اکبر صاحب! آپ سنئے۔ میں آپ کو کچھ نہیں بول رہا ہوں۔ آپ بار بار impacted بول رہے ہیں۔۔۔ آپ اتنی اونچی آواز سے کیوں بول رہے ہیں؟ یہ غلط بات ہے۔ یہ الگ بات ہے۔

Speaker Sir, it is our duty.

جناب اکبر الدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): صاحب! میری آواز ہی ایسی ہے۔ بیس برس سے ایسے ہی گونجتی ہے۔ کسی سے نہ دبی، نہ گھبرائی اور نہ ڈری ہے اور نہ کبھی ڈرے گی۔ عزت، ذلت، موت و حیات سب اللہ کے ہاتھ میں ہے۔ میں مہابھارت نہیں بول رہا ہوں۔ رہنے دو، میں نے بہت دیکھا ہے، آپ لوگ چپ رہو۔

جناب کے۔ چندر شیکھر راؤ(JANAB K.CHANDRASHEKAR RAO): اسپیکر صاحب! اکبر صاحب جو پوچھ رہے ہیں، اگر انہیں تفصیلات چاہئیں تو وہ تفصیلات ان کو مل جائیں گی۔

اگر اکبر صاحب کو کوئی information چاہئے تو وہ ہم انہیں بھیج دیں گے۔ اس میں کوئی شک نہیں ہے۔ لیکن ایسا کہنا کہ اس نوٹ میں یہ کیوں نہیں ہے، وہ کیوں نہیں ہے، یہ صحیح نہیں ہے۔ یہ صحت کا معاملہ ہے، ہم جو مناسب سمجھے، وہ information اس میں شامل کئے۔ کیا ہوا، کیا نہیں ہوا، کیا steps لئے، حکومت نے کیا دوائی اور کیا انتظام کیا، ان پر زیادہ توجہ دی جانی چاہئے۔ Impact تو ساری دنیا پر ہوا، سارے ملک پر ہوا، ہماری ریاست پر بھی ہوا، کہاں نہیں ہوا؟ ہر چیز پر ہوا، سارے تعلیمی ادارے بند ہیں اور میٹرو ریل بھی بند ہے۔ اگر ان ساری چیزوں کو اس میں لکھا جاتا تو وہ دو سو صفحات کا نوٹ بن جاتا۔ اسی لئے میں نے اس کو مہابھارت کہا۔ اس میں کوئی بری نیت نہیں ہے۔ اگر وہ سب چیزیں اکبر صاحب کو چاہئیں تو وہ ہم انہیں دے دیں گے۔ اس میں کوئی بات نہیں ہے۔

If Hon'ble Member wants those details then we will supply the same.

مگر ایسا کہنا کہ حکومت ناکام ہے، ایسا نہیں کہنا چاہئے۔

جناب اکبر الدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): صاحب! میں نے ناکامی کے بارے میں نہیں کہا۔ نوٹ میں یہ چیزیں نہیں آئیں، اس کا مجھے افسوس ہے، میں نے یہ کہا۔ حکومت کی ناکامی کے بارے میں کچھ نہیں کہا۔ نوٹ میں نہ لکھنے پر صرف افسوس کا اظہار کیا۔

جناب کے۔ چندر شیکھر راؤ(JANAB K.CHANDRASHEKAR RAO): اکبر صاحب! آپ نے سن لیا، ٹھیک ہے۔ ہمیں بھی افسوس ہے اس بات کا۔ ہندوستان میں سب سے پہلے ہم ہی نے صحت، گرام پنچایت اور بلدیہ کے ملازمین کو incentive دیا۔ ہم ان کی تنخواہیں بڑھا کر دے رہے ہیں اور ان کی ہمت افزائی کر رہے ہیں۔ ہم نے یہ سارے قدم اٹھائے۔ آپ کے اس طرح کہنے سے یہ مطلب نکل سکتا ہے کہ ہم نے کچھ بھی نہیں کیا۔ میں اسی لئے یہ کہتا ہوں کہ۔۔۔

If the Member wants details on all the measures taken on other fronts, we will supply the same.

ہم نے بہت کچھ کیا ہے۔ ممبر خود کہہ رہے ہیں کہ آپ نے پیسے دئے، راشن دیا اور migrant workers کی مدد کی۔ ٹھیک ہے ہم نے یہ سب کیا۔ لیکن ہم نے ان سب چیزوں کو نوٹ میں شامل کرنا ضروری نہیں سمجھا۔ دنیا جانتی ہے کہ ہم نے لوگوں کی مدد کی۔ وہ تو آؤٹ میں budgeted money ہے۔ جب ان تفصیلات کی ضرورت ہوگی تو ہم دے دیں گے۔ اگر ممبر کو وہ چاہئے تو ان کو پوچھنا چاہئے۔ لیکن اس پر افسوس کا اظہار کرنا ٹھیک نہیں ہے۔ ممبر جو کہنا چاہتے ہیں، کہہ سکتے ہیں۔ یہ ان کی آزادی ہے، وہ اپنے وقت میں باضابطہ کہہ سکتے ہیں۔ ہمیں کوئی اعتراض نہیں ہے۔

But if the Member is trying to project as if it is a Government's failure, then we are not ready to accept it Sir.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I have never mentioned about the failures or anything. I just said the achievements, which have been made by the Government do not find a place over here. I do not understand why Hon'ble Chief Minister Saab is reacting and getting so angry when I saluted the health workers. I don't know why is he getting so angry over me and saying Mahabharat when I am saluting the Doctors, the nurses and the Lab Technicians. Am I wrong? Should I not?

SRI K. CHANDRASHEKAR RAO:- Speaker Sir, he is trying to play to the galleries. Mr. Akbaruddin Owaisi is very intelligently trying to play to the galleries. Who is angry? You saluted the Doctors, we did not object. Who objected? Who said no? Don't think that you are only saluting. We have saluted much earlier. We have also shared the sympathies and sorrows. We did all that.

یہ توڑ جوڑ کے بولنے کی بات ٹھیک نہیں ہے۔

This is not the way.

MR. SPEAKER:- Akbar Saab please conclude.

SRI AKBARUDDIN OWAISI:- Sir I was going through the note. I have seen many things over here. Firstly, I would say, the lockdown was unconstitutional. The timing of the lockdown was wrong. People's confidence was not taken into consideration and when I say the lockdown was unconstitutional, it was the lockdown imposed by the Government of India. It was unconstitutional.

مرکزی حکومت کی جانب سے لاک ڈاؤن اچانک نافذ کر دیا گیا۔ لوگ کچھ انتظامات بھی نہیں کر سکے اور پریشان رہے۔ دوسری بات یہ ہے کہ جب میں اس نوٹ کو دیکھتا ہوں تو اس میں کہا گیا کہ محترم سی ایم صاحب نے فوراً اجلاس طلب کیا اور اسمبلی میں ہمارے انتظامات کا جائزہ لیا۔ صاحب! میں بیس برس سے ایم ایل اے ہوں۔ سیلاب آتا، طوفان آتا یا کوئی اور مسئلہ درپیش ہوتا تو وقت کے حکمران سب سے پہلے کل جماعتی اجلاس طلب کرتے۔ ٹھیک ہے کہ ہم بے کار اور ناکارہ لوگ ہیں اور ہمارے پاس کوئی عقل نہیں ہے، لیکن اگر ہم دیوانوں کو بھی کچھ وقت دے دیا جاتا تو شائد ہماری زبان سے بھی کچھ اچھے مشورے نکل جاتے۔ لیکن ہمیں اس کا موقع نہیں ملا۔

1.25 మ. Going further ahead -

کورونا وائرس کے دوران جن لوگوں نے کام کیا، میں نے ان کو salute کیا۔ اسمبلی کے پچھلے سیشن کے وقت جب کورونا وائرس کا آغاز ہوا، اس وقت سے لے کر آج کے دن تک corona warriors کے ساتھ ساتھ میں سمجھتا ہوں کہ اگر کسی کو salute کرنا ہے اور کسی کو مبارکباد دینا ہے تو وہ ڈاکٹر راجیندر صاحب ہیں۔ انہوں نے رات دن بغیر پرواہ کے محنت کی۔ ہاں یہ الگ بات ہے کہ بار بار تبلیغی جماعت والوں پر الزام لگاتے رہے کہ ان کی وجہ سے کورونا آیا۔ یہ ایک الگ بات ہے لیکن انہوں نے محنت کی، دواخانوں کا دورہ کیا، اپنے بس میں جتنا تھا، کیا اور جتنا ہو سکتا تھا، کیا۔ یہ ایسا وائرس تھا جو کسی کو معلوم نہ تھا۔ WHO کے guidelines ایک دن ایک آتے ہیں تو دوسرے دن دوسرے آتے ہیں۔ لیکن اس کے بعد بھی انہوں نے کام کیا۔ سب نے مل کر کوشش کی۔ آج بھی کورونا باقی اور زندہ ہے، ختم نہیں ہوا۔ اگر ہمارے تلنگانہ کی آبادی چار کروڑ کی ہے تو اس میں سے 1,45,000 لوگ ہی متاثر ہوئے ہیں۔ اگر ہم اس کو دس گنا بھی کر لیتے ہیں تو وہ 15-20 لاکھ ہو جائیں گے۔ لیکن ابھی بھی تین کروڑ لوگ متاثر ہونا باقی ہیں۔ تو میں سمجھتا ہوں کہ آنے والے کل کے لئے بھی ہم کو منصوبہ بندی کرنی پڑے گی۔

If we see in Europe, the second wave has come. In United Kingdom, Germany and France 3,000 to 5,000 Corona cases are coming up every day. We have to think of measures to tackle the situation and be prepared for the same. I hope that the Government would call for a meeting and take our advice or give us proper time and opportunity to air our views in this forum.

اور پھر اس کے بعد میں یہ کہوں گا کہ یہاں اس نوٹ میں ؟ سیشن بیڈس کے بارے میں کہا گیا ہے۔

جناب اسپیکر (MR.SPEAKER): اکبر صاحب! یہاں پر وقت کی پابندی ہے۔ Please cooperate.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): صاحب! آپ بول دیجئے کتنی دیر میں ختم کرنا ہے۔ کیا میں ابھی ختم کردوں؟ ٹھیک ہے، میں ابھی ختم کردیتا ہوں۔ کرونا پر بولنے کا آپ نے مجھے جو موقع دیا ، میں امید کرتا ہوں کہ ہماری ریاست کے لوگ دیکھ رہے ہیں۔

I hope the people of the State are watching the proceedings and they are calculating the time given to our party to speak on such a serious issue where the entire world is suffering.

حکومت کے پاس سننے کے لئے وقت بھی نہیں ہے۔ وہ ہمیں بولنے بھی نہیں دینا چاہتے ہیں، اور جب ہم بولتے ہیں تو 'مہابھارت' کہتے ہیں۔ ٹھیک ہے صاحب! ہم نہیں بولیں گے۔ یہ ایوان آپ کو مبارک۔ آپ جیسا چاہیں، کر لیجئے۔ ان شاء اللہ عوام فیصلہ کرے گی کہ کون صحیح ہے اور کون غلط ہے۔ میں بولنا تو بہت چاہتا تھا، مرکزی حکومت کی ناکامیوں کے بارے میں بھی بولنا چاہتا تھا، لیکن آپ کے پاس وقت نہیں ہے تو ٹھیک ہے۔ شکریہ۔

శ్రీ గాదరి కిశోర్ కుమార్ (తుంగతుర్తి):- అధ్యక్షా, కరోనా స్వల్పకాలిక చర్చలో నన్ను కూడా భాగస్వాములను చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా వైద్య శాఖా మంత్రిగారు ఇచ్చిన నోట్ మీద ఇప్పటివరకు ప్రతిపక్ష నాయకులు మాట్లాడినటువంటి మాటలు, కేసీఆర్ గారు మధ్యలో చెప్పినటువంటి సంభాషణ కానివ్వండి రాష్ట్ర ప్రజలందరూ వింటున్నారు, చూస్తున్నారు. కరోనా అనే సబ్జెక్టు కేవలం తెలంగాణకో, తెలంగాణ అసెంబ్లీకో, పార్టీలకో సంబంధించిన సబ్జెక్టు కాదనేది సభ్యులందరూ గుర్తుంచుకోవాలి. చైనా దేశంలోని ఊహాన్ సిటీలో మొదలైన దానిని మొట్టమొదట అక్కడ ఉండే Dr.Li Wenliang అనే వ్యక్తి వాళ్ల ఆసుపత్రికి వరుసగా వస్తున్న కేసులను పరిశీలించి ఈ వైరస్‌ను మొదటగా ఫ్లూ అనుకొని దాని తరువాత ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధిగా అనుకొని ఆ తరువాత ఇదేదో కొత్త రకమైన వైరస్ అందరినీ ప్రభావితం చేస్తున్నదని భావించిఆ విషయాన్ని బయటకు తీసుకొస్తే అక్కడున్న ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసి పంపిన పరిస్థితి మనకందరికీ తెలిసిందే. ఆ తదనంతరం తాను కూడా కరోనా సోకి మరణించిన సందర్భం మనందరికీ తెలుసు.

1.30 మ. పూర్తిస్థాయిలో స్వేచ్ఛ లేకపోవడమో, సమాచారం బయట ప్రపంచానికి రాకపోవడం వల్ల చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చి, అప్పటికే అన్ని దేశాలకు విస్తరించడం వల్ల దానిని సమాన స్థాయిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కానివ్వండి, మిగతా సంస్థలు కానివ్వండి అవగాహన చేసుకొని అన్ని దేశాలను అప్రమత్తం చేయడంలో కూడా కొద్దిమేరకు విఫలమైన కారణం చేత గత అసెంబ్లీ సమావేశాలు జరుగుతుంటేనే మనదగ్గర కొంత తీవ్రత పెరిగిందని చెప్పి అసెంబ్లీ సమావేశాలను మీ అధ్వర్యంలో కుదించుకొని మిగతా కార్యక్రమాలకు మనందరం వెళ్లిపోవడం జరిగింది.

కులమో, మతమో, ప్రాంతమో, దేశమో, వర్గమో, పేద, ధనిక ఎలాంటి సంబంధం లేకుండా అందరినీ కూడా కలిచివేస్తున్నటువంటి సందర్భం, సంఘటన, విపత్తు కరోనా అనేటువంటిదని ఈరోజు మనందరం అర్థం చేసుకోవచ్చు. పేదవానికి, పెద్దవానికి వస్తుంది, చాలా రకాల హైజీనిక్ ఫుడ్ తీసుకుంటూ చాలా వసతులతో ఉన్నటువంటి, పెద్ద హై ప్రొటోకాల్‌లో ఉన్నటువంటి వారికి కూడా వచ్చినటువంటి సందర్భం మనం చూశాం. నిన్న గాక మొన్న ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానంలో కూడా ప్రణబ్ ముఖర్జీ గారికి కరోనా వచ్చి మరణించారనే మాట కూడా

మనం గుర్తు చేసుకున్నాం. ఉత్తరప్రదేశ్‌లో ఒక క్యాబినెట్ మినిస్టర్‌కి కావచ్చు, ఎంపీలకు కావచ్చు, ఎమ్మెల్యేలకు కావచ్చు, పశ్చిమబంగలో కావచ్చు చాలామంది కరోనా బారినపడి మృతి చెందడం జరిగింది. చాలామందికి పాజిటీవ్ వస్తే ఢిల్లీలో కేజ్రివాల్ గారు కానివ్వండి, మనదగ్గర హరీష్‌రావు కానివ్వండి, కేంద్రమంత్రి అమిషా గారు కానివ్వండి. వ్యారియర్స్ లాగా అందరికంటే ఎక్కువగా పనిచేసింది మా కేసీఆర్ గారే తెలంగాణను ఆదుకోవడం కోసం మొదటి వ్యారియర్‌గా ముందు నిలబడ్డారు. వారి వెనకాల గౌరవ మంత్రి వర్యులు ఈటల రాజేందర్ నిలబడ్డారు. వారి వెనకాల యావత్ సైన్యం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరు ఈరోజు వరకు కూడా ఫీల్డ్‌లో ఉంటూ మొట్టమొదట ఎఫెక్ట్ అయినటువంటి శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మా తాత కూడా ఈడనే ఉన్నారు. ఆయనకు మొదట ఎఫెక్ట్ అయింది, ట్రీట్‌మెంట్ పొంది వచ్చారు, తదుపరి చాలామంది ఎమ్మెల్యేలు ఎఫెక్ట్ అయి ట్రీట్‌మెంట్ పొంది బయటకు వచ్చినటువంటి పరిస్థితి మనం చూస్తున్నాం.

అసెంబ్లీలో ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, ఫీల్డ్‌లో పని చేసేటువంటి వ్యారియర్స్ ఎమ్మెల్యేలతో సహా, అలాగే వారు చెప్పినటువంటి డాక్టర్స్‌కి వేతనాల్లో 10శాతం ఇన్‌సెంటీవ్ ఇవ్వడం కానివ్వండి, పిహెచ్‌సి డాక్టర్స్‌కి గతంలో ట్రావెల్ అలెవెన్స్‌కి కార్ ఫెసిలిటీ లేకుంటే గ్రామాలన్ని తిరగడం కోసం వెంబడే కార్ అలవెన్స్ ఏర్పాటు చేశారు. వారికి సంబంధించినటువంటి హైజినిక్ కిట్స్ కూడా మొట్టమొదటగా వారికే సప్లై చేసి, పిపిఈ కిట్లు కానివ్వండి, మాస్క్‌లు కానివ్వండి, ఎక్కడ ఏ వసతి కావాలన్నా ఎక్కడా తగ్గవద్దని దాదాపు ఇప్పటి వరకు వెయ్యి కోట్ల బడ్జెట్ పెట్టుకొని అందులో ఇప్పటికే రూ.950కోట్లు విడుదల చేశారు. మొన్న ఒకటవ తారీఖునే రూ.350కోట్లు విడుదల చేసి, కరోనా విషయంలో ఎంత ఆర్థిక మాంద్యం ఉన్నా ఎక్కడా కూడా తగ్గవద్దు కావాల్సినటువంటి అన్ని వసతులను ఇవ్వండని చెప్పి కేసీఆర్ గారు దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న సందర్భాన్ని దయచేసి మనందరం గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పటివరకు దీనికి మందు లేదు. ఇది చేయడం వల్ల ఇది మానుతది అనే విషయం వారి దగ్గర ఏదైనా ఉంటే సలహాలు, సూచనలు ఇవ్వమనండి. వాటిని ప్రభుత్వం ఒకవేళ పెడచెవిన పెడితే గనుక వందశాతం మనం అడగడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయాన్ని ప్రక్కనపెట్టి రాజకీయాల కోసమే మాట్లాడటం, దానివల్లనే లబ్ధిపొందుదామనేటువంటి చందంగా ఈరోజు ప్రతిపక్ష నేతలు మాట్లాడుతున్నట్లుగా కనబడుతుంది.

అత్యధికంగా కరోనా సోకిన దేశాల్లో మొదటి స్థానం యు.ఎస్.ఏ.ది కాగా, రెండవ స్థానం భారతదేశానిది ఉన్నట్లుగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు కూడా ఒకటే స్టేట్‌మెంట్‌కు పరిమితమై చెప్పడం లేదు. ప్రారంభంలో అంటువ్యాది అన్నది, తరువాత అంటువ్యాధి కాదన్నది. తరువాత గాలితో వస్తున్నది అన్నది, మళ్లీ గాలితో కాదన్నది. తరువాత ముక్కుతో వస్తున్నది అన్నది, కళ్లతో వస్తుంది, కళ్లద్దాలు పెట్టుకోవాలని అన్నది. అంటే, పూర్తిస్థాయి అవగాహన ప్రపంచ స్థాయిలో ఉన్నటువంటి సంస్థలకు అవగాహన లేకపోతే మనకు కూడా అంత సులభంగా అర్థం అయ్యే పరిస్థితి ఉండదు. అయినా వారు ఇస్తున్నటువంటి ప్రతి ఒక్క స్టేట్‌మెంట్‌ను అర్థం చేసుకొని, అవగాహన చేసుకొని మనకు అవకాశం ఉన్నంతవరకు ఉన్నటువంటి సౌకర్యాలను ఉపయోగించుకొని, మౌలిక వసతులను ఉపయోగించుకొని ఎంతమేరకు సమర్థవంతంగా దీనిని ఎదుర్కొన గలుగుతామో భారతదేశంలో అంత సమర్థవంతంగా ఎదుర్కొంటున్న మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, అది కేసీఆర్ గారని నేను పదే, పదే చెప్పదలచుకున్నాను.

రాష్ట్రాల వారిగా చూసినా మహారాష్ట్ర మొదటి స్థానం, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం, తమిళనాడు మూడవ స్థానం, కర్ణాటక నాలుగవ స్థానం, ఉత్తరప్రదేశ్ ఐదవ స్థానం మన రాష్ట్రం దాదాపు తొమ్మిదవ స్థానంలో ఉన్నట్లు ఉంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు మూడు కోట్లు, భారతదేశంలో దాదాపు 42లక్షల కేసులు దాటిపోయాయి. దీనిని ఎలా ఎదుర్కోవాలి, ఉన్నటువంటి వసతులు ఏమిటి, వెసులు బాటులు ఏమిటనేది వాటిని పరిగణలోకి తీసుకొని ముందుకుపోయే ప్రయత్నం చేశారు. మార్చి 18న అన్ని రాష్ట్రాల

ముఖ్యమంత్రులతో జరిగిన కాన్ఫరెన్స్‌లో అంతర్జాతీయంగా ఉన్నటువంటి ట్రావెలింగ్ మీద నిఘా పెట్టాలని, అవసరమైతే అంతర్జాతీయ రాకపోకలు ఆపమని కేసీఆర్ గారు ప్రస్తావించినప్పటికీ ఐదు రోజులు ఆలస్యం చేసి కేంద్రం కూడా మార్చి 23 తరువాత అంతర్జాతీయ రాకపోకల మీద నిఘా పెట్టినటువంటి ప్రయత్నం చేయడం జరిగింది. మన దగ్గర కూడా పూర్తిస్థాయిలో స్క్రీనింగ్ జరిగింది. వచ్చిన వారిలో నెగెటీవ్ వచ్చినా సరే వారి చేయిమీద ముద్ర వేసి వారిని 14 రోజులు క్వారంటైన్‌లో పెట్టిన తరువాతనే ఇంటికి పంపించేటువంటి ప్రయత్నం చేసి, సాధ్యమైనంతవరకు దానిని ఎదుర్కొనే ప్రయత్నం చేశాం.

అయినా మన దగ్గర మొట్టమొదటి కేసు, కేరళ రాష్ట్రంలో కరోనా బయటపడ్డది. దానిని అర్థం చేసుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు చెబుతున్నటువంటి విషయాలను గమనంలోకి తీసుకొని ఏమి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితులను ఎదుర్కోగలుగుతాము అనేటువంటి విషయాన్ని కూడా ప్రస్తావిస్తూ ముందుకు పోయేటువంటి ప్రయత్నం చేశాం. కేంద్ర ప్రభుత్వం వారు కూడా జనతా కర్ఫ్యూ పెడితే పూర్తిస్థాయిలో సహకరించాం. కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ పెట్టింది. మన దగ్గర అవసరమనుకుంటే ఇంకొక రెండు రోజులు పొడగించుకొని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నా సరే దానిని కొనసాగించే ప్రయత్నం చేశాం. పూర్తిస్థాయిలో కరోనా వ్యాప్తి చెందకుండా నియంత్రించేటువంటి ప్రయత్నం మన రాష్ట్రప్రభుత్వం చేసింది.

కేంద్ర ప్రభుత్వం చిన్న సహాయం కూడా చేసింది లేదు. జనతా కర్ఫ్యూ పెట్టి ఉన్నవాళ్లందరం కూడా సహకరించి చప్పట్లు కొట్టాం. నేషనల్ స్పిరిట్‌తో ముందుకు సాగాలన్నప్పుడు ఏ కార్యక్రమం తీసుకున్నా సహకరించాలి, పూర్తిస్థాయిలో మద్దతుగా నిలబడాలి, ఇది ఒక విపత్తు, పార్టీలకు అతీతంగా పని చేయాలని అన్నప్పుడు అందరం కూడా కలిసికట్టుగా సహకరించాం. కానీ, కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చేటువంటి పరిస్థితి కనబడటం లేదు. స్టేట్‌మెంట్స్ ఇస్తే, మీరే అప్పులు తెచ్చుకోమంటారు, జీఎస్‌టీలో భాగంగా ఇచ్చేటువంటి నిధులు ఇవ్వరు. అప్పులు తెచ్చుకోవాలని ఉచిత సలహాలు మాత్రం ఇస్తారు. వారి రాష్ట్రాలకు సంబంధించిన దగ్గర హుటాహుటిన ఢిల్లీలోనో, గుజరాత్‌లోనో ఇబ్బంది అయిందంటే మాత్రం తెల్లారేసరికి రెండు, మూడు వందల పడకల ఆసుపత్రులు వెలుస్తాయి. దానికి సంబంధించిన నిధులు విడుదల చేస్తారు. కానీ, అందులో తెలంగాణ మాత్రం కనిపించదు.

తెలంగాణలో ఇబ్బంది ఉన్నది, ఒకటేరోజు నాలుగువేల టెస్టులను చేసుకునే అవకాశం ఉన్నటువంటి COBAS Machineను మనం ఆర్డర్ ఇచ్చి తెచ్చుకుందామని చెబితే, ఎట్టి పరిస్థితుల్లో మీరు తెలంగాణకు పంపించవద్దని, ఆ సంస్థ మీద ప్రెజర్ చేసి, బెంగాల్‌లో రేపు ఎన్నికలు ఉన్నాయి, అక్కడికి పంపించాలనే ప్రయత్నం చేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు మనకు కూడా ఆ మిషన్ వచ్చింది. సాధ్యమైనంత ఎక్కువ మేర పరీక్షలు నిర్వహించేటువంటి ప్రయత్నంతో రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ముందుకు పోతుంది. కాబట్టి, ఈరోజు నిర్వహించగలుగుతున్నాం కూడా. అంటే ఎక్కడనైనా సరే రాజకీయంగా ఇబ్బంది పెట్టాలి, ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలకు మంచిపేరు రావద్దు. దీనిని ఎలా చేద్దామనే విషయంలో ఆలోచన ఉంది తప్ప, ఎట్టి పరిస్థితుల్లో కూడా వారికి నిజంగా ప్రజలపట్ల, ప్రజలకు జరుగుతున్నటువంటి ఇబ్బందుల పట్ల దానిని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం అయితే చేయడం లేదు. 14 ప్రభుత్వ ప్రయోగ శాలలు, 38 ప్రైవేటు ప్రయోగ శాలలు ముందుకు పోతున్నటువంటి సందర్భం. అదే సందర్భంలో ఈ టెస్టులన్నీ కేవలం రాష్ట్ర స్థాయికే పరిమితం చేయకుండా, పూర్తిస్థాయిలో పిహెచ్‌సిలకు, సిహెచ్‌సిలకు గ్రౌండ్ లెవల్ వరకు అందరికీ పంపించి, మాకు కూడా తుంగతుర్తి మండలంలో కూడా రాపిడ్ యాంటిజెన్ టెస్టులు చేసి ఎక్కడ పాజిటీవ్ కేసు వచ్చినాసరే వారిని వెంటనే, వారికి ఉన్నటువంటి వెసులుబాటులను గమనంలోకి తీసుకొని, ఇప్పుడు ఇచ్చినటువంటి దాంట్లోనే మూడు రకాలుగా ఇచ్చారు. Mild అని, Severeగా ఉంటే గనుక, సీవియర్‌గా చేయాల్సినటువంటి పరిస్థితి ఉందని చెప్పేసి, ఏదైతే World Health Organisation (WHO), ICMR వారు మూడు రకాలు టెస్టులు ఏవైతే చెబుతున్నారో, అందులో భాగంగా లక్షణాలు లేకపోతే ఎక్కడ పెట్టాలి, లక్షణాలు కొంచెం ఉంటే

ఎక్కడ పెట్టాలి, లక్షణాలు తీవ్రంగా ఉంటే ఎక్కడ పెట్టాలని. లక్షణాలు లేకపోతే హోంక్వారంటైన్‌లో పెడుతున్నాం. హోంక్వారంటైన్‌లో పెడితే కూడా చాలామంది, ఆసుపత్రుల్లో బెడ్స్ ఖాళీ లేవని అంటున్నారు. మనకు ఉన్నటువంటి వెసులుబాటు ప్రకారం ఆసుపత్రుల్లో ఉన్నటువంటి పడకలు ఇప్పటివరకు 50శాతం కూడా నిండలేదు. వెసులుబాటు లేక కాదు, కానీ వారికి ఉన్నటువంటి సందర్భాన్ని గమనంలోకి తీసుకొని వారిని హోం క్వారంటైన్‌లో పెడితే లాభం అవుతుందనుకుంటే అక్కడనే పెట్టే ప్రయత్నం చేస్తున్నాం.

దాదాపు లక్షమందికి ట్రీట్‌మెంట్ ఇచ్చేటువంటి కెపాసిటిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందనేటువంటి విషయాన్ని కూడా మరొకసారి మీ అందరి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. మొట్టమొదట టెస్ట్ చేయాలని వైరాలజీ ఇనిస్టిట్యూట్ పూనేలో ఉందని అక్కడికి పంపిస్తే బాగా లేటు అవుతున్నటువంటి పరిస్థితి ఉండేది. తరువాత గాంధీలో ఏర్పాటు చేసుకున్నాం. దాని తరువాత మొత్తానికి మొత్తంగా సిసియంబిలో ప్రయత్నం చేస్తే బాగుంటుందని, కేసీఆర్ గారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా రెక్వెస్ట్ చేస్తే మనకు అనుమతినిచ్చి ఇక్కడ కూడా వెసులుబాటు కల్పించారు. పూర్తిస్థాయిలో టెస్టులను చేస్తున్నటువంటి క్రమంలో గ్రామాలలో, ముఖ్యంగా మా దగ్గర రాపాక అనే గ్రామంలో దాదాపు 38 కేసులు వచ్చాయి. మేమే ప్రత్యేకంగా పోయి అక్కడ క్వారంటైన్ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. కొంతమందికి లక్షణాలు ఉంటున్నాయి, కొంతమందికి లక్షణాలు ఉండటం లేదు. లక్షణాలు లేకపోతే హోంక్వారంటైన్‌లో ఉండేటువంటి ప్రయత్నం చేస్తున్నాం. లక్షణాలు లేకపోయినా కూడా కొంతమందికి పాజిటివ్ వస్తున్న సందర్భాలున్నాయి. అటువంటి వారికి ఏదైనా సిటి స్కానింగ్ చేస్తే బాగుంటుందేమో దయచేసి ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జిల్లా ఆసుపత్రులకు చాలావరకు వెంటిలేటర్స్ విస్తరించేటువంటి ఏర్పాట్లు చేస్తున్నాం. అవకాశం ఉంటే 50 పడకల ఆసుపత్రికి గానీ, 100 పడకల ఆసుపత్రికి గానీ కొద్దిమేరకు అయినా సరే వెంటిలేటర్స్ తీసుకుపోతే ఇంకా ప్రజలకు లబ్ధి చేకూరేటువంటి అవకాశం ఉంటుంది. ఎక్కడైతే అవకాశం ఉన్నదో అక్కడ పూర్తిస్థాయిలో వినియోగించుకునేటువంటి సందర్భాన్ని మాకు ఇవ్వాలని చెబుతున్నాను. అదేవిధంగా మా ఎమ్మెల్యేలు కూడా చిన్న అవకాశాన్ని తీసుకోకుండా అందరు కూడా ఫీల్డ్‌లో ఉండి కరోనాను నియంత్రించేటువంటి, ఎదుర్కొనేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. మొన్న మా యువ నాయకులు కెటిఆర్ గారి బర్త్‌డే సందర్భంగా కూడా Gift a Smile ప్రోగ్రాం పెడితే ప్రతి ఒక్క నియోజకవర్గంలో, దాదాపు అందరు కూడా ఒక్కొక్క అంబులెన్స్‌ను ఇచ్చి కరోనా పరీక్షలకు సంబంధించి అందరం కలిసికట్టుగా, ఆదర్శవంతంగా ఉండాలని చెప్పి ముందుకుపోయేటువంటి ప్రయత్నం కూడా వారి ఆధ్వర్యంలో జరిగిందని చెప్పడానికి నేను ఆనందపడుతున్నాను.

కేసీఆర్ గారు ఒక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేటువంటి వ్యక్తిగా ప్యానిక్ కావద్దనే సందర్భాన్ని గుర్తు చేసుకొంటూ, చిన్నగా ఉండేటువంటి సందర్భం, ఎవరు మీడియా కూడా ఎక్కువగా ప్రచురించకండి పారాసిటమాల్ గోలి వేస్తే తగ్గిపోతుందని అనే మాట చెబితే, దానిని అపహాస్యం చేసేవిధంగా చాలామంది మాట్లాడుతున్నారు. ఇప్పటికీ నేను చెబుతున్నాను, చాలామందికి తెలియదు. ఈరోజుకి కూడా కరోనాకి సంబంధించి డోలో-650 మాత్ర ఇస్తున్నారు, పారాసిటమాల్ మాత్రే ఇస్తున్నారు. వేరే గోలి ఎవరు కనిపెట్టలేదు. కాబట్టి, దానిని మనం అర్థం చేసుకోవాలి. అంటే, ఇష్యూని ప్యానిక్ చేసి, ప్రజలు ప్యానిక్ కాకుండా ఉండడం కోసం ఒక ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం కేసీఆర్ గారు చెప్పినటువంటి మాటలను మనం ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేయాలి తప్ప, దానిని కూడా అపహాస్యం చేసేట్లుగా మాట్లాడటం అనేది మంచి చర్య కాదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, మీరు కూడా శాసనసభ సమావేశాలు జరుగుతున్నటువంటి సందర్భంలో ఎవరికీ ఎక్కడా ఇబ్బంది కలుగకూడదని చెప్పి ఎమ్మెల్యేలందరికి కరోన టెస్టులు చేయించి, ప్రజల్లో తిరుగుతున్నా కూడా ఎక్కడైనా టెస్ట్ చేయించుకుంటే భయం అవుతుందనే ఉద్దేశంతో ఉన్నటువంటి ఎమ్మెల్యేలందరికీ టెస్ట్ చేయించి, మమ్మల్ని అందర్ని కూడా కరోనా నెగెటివ్‌గా ప్రూవ్ చేసి ఇంకా

ఆత్మ స్థైర్యాన్ని నింపి ముందుకు సాగే విధంగా సైనికునిగా మమ్మల్ని ప్రోత్సహించినందుకు, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.40 మ. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):**– కరోనా సమస్య మొత్తం ప్రపంచాన్ని, రాష్ట్రాన్ని కూడా పెద్ద ఎత్తున ఇబ్బంది పెడుతున్న ఈ సందర్భంలో రాష్ట్రం మొత్తం అతలాకుతలం అవుతున్నది. ఈ సబ్జెక్టులోకి పోయేముందు, సభలో ఉన్నటువంటి వారందరూ కూడా దీని గురించి లోతుగా చర్చించి, ప్రభుత్వానికి తగు సూచనలు చేసి, తద్వారా ఈ రాష్ట్ర ప్రజలను కాపాడటం కోసం సభా సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలనే ఆలోచనతో ఉన్నాము. ఇంతకుముందు ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ గారు కూడా కొన్ని సమస్యలు చెబుతున్నారు. వారికి మరికొంత సమయం ఇచ్చి, చెప్పనిచ్చి ఉంటే బాగుండేదని ఒక ఫ్లోర్ లీడర్‌గా నేను భావిస్తున్నాను.

కరోనా సమస్యను ఎదుర్కోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా సేవ చేసిన వారందరికీ కాంగ్రెస్ శాసనసభ పక్షం నుండి హృదయపూర్వకమైన ధన్యవాదాలు చెప్పడమే కాకుండా, కరోనా వలన మరణించిన శాసన సభ్యులు మరియు మాజీ శాసన సభ్యులందరికీ ఆత్మశాంతి చేకూరాలని, అలాగే కరోనా వలన మరణించిన ఇతర ప్రజలకు ఆత్మశాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల గురించి మనం మాట్లాడుకోవాలి. ఈ కరోనా అనేది క్రమంగా పట్టణాల నుండి పల్లెపల్లెకు విస్తరించింది. ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మానసిక వేదనకు కూడా గురవుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లినవారికి కరోనాతోపాటు, వారి బిల్లులు కూడా మరింత కుళ్లబొడుస్తున్నాయి. నేను జిల్లా కేంద్రాలలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను నేను చూసి వచ్చాను. కరోనా పెద్ద ఎత్తున పల్లెలకు ప్రాకిన తరువాత, జిల్లా కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు కరోనా ట్రీట్‌మెంట్ సెంటర్లుగా మారితే, ఆ సెంటర్లలో వసతులు సరిగా లేవు అని పెద్ద ఎత్తున వార్తలు వస్తున్న సందర్భంలో, నేను వాటిని పరిశీలించి, తగు రీతిలో ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే చిన్న ప్రయత్నం చేశాను.

చూసిన ప్రతి ఆసుపత్రిలో సగానికి మించి డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సగానికి మించి స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పేరా మెడికల్ స్టాఫ్ పోస్టులు కూడా చాలా మటుకు ఖాళీగా ఉన్నాయి. సి.టి. స్కానులు, యాంజియో గ్రాములు లేవు. అరకొరగా ఉన్న సిబ్బంది విపరీతమైన పని భారం మోస్తున్నారు. అందువల్ల వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. 121 ఐసోలేషన్ క్వారంటైన్ సెంటర్స్ పెట్టామని చెబుతున్నారు కాని, పాజిటివ్ వచ్చినవారిలో ఏ కొద్దిమందినో ట్రీట్‌మెంటు సెంటర్స్ లేదా ఐసొలేషన్ సెంటర్లలో పెట్టి, మిగిలిన వారందరినీ హోం క్వారంటైన్‌కి పంపిస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరంగా మారింది. ఆ విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆరు నెలల క్రితం ఇదే సభలో కరోనా గురించి మనం చర్చించాము. కాంగ్రెస్ శాసనసభా పక్షం చాలా స్పష్టంగా చెప్పింది. ఇబ్బందిగా ఉంటుంది, నివారణ చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం కూడా చిన్న చూపు చూస్తున్నది. కేవలం రింగ్‌టోన్ మాత్రమే పెట్టి, వదిలేసిందని ఆనాడే చెప్పాము. ఆ అంశాలు చర్చకు వచ్చినప్పుడు, ఇదే సభలో ముఖ్యమంత్రిగారు అత్యంత నవ్వులాటగా, నేను చెప్పిన విషయాన్ని గేలి చేశారు. మా శాసన సభ్యురాలు సీతక్కగారు కూడా ఆరోజు చాలా స్పష్టంగా చెప్పారు– మాస్కులు చాలా అవసరం, ఇది చాలా ప్రమాదకరంగా మారుతుంది అని. అప్పుడు మీరు మా అందరికీ మాస్కులున్నాయా, నేను, మా మంత్రులు అవసరమైతే మాస్కులు లేకుండా అన్ని ఊళ్లు తిరుగుతాము, అన్ని ప్రాంతాలు తిరిగి, సేవ చేస్తామని చెప్పారు. మేము మొదట్నుంచి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వచ్చాము. చివరికి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితి చూస్తుంటే ఆనాడు మేము చెప్పిన అంశాలు అన్నీ కూడా వాస్తవ రూపంలో మారి రాష్ట్ర ప్రజలందరినీ కూడా అతలాకుతలం చేస్తున్నది. మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి చాలా విషయాలు తీసుకురావాలని చేసిన ప్రయత్నాలు ఎందుకో వారు అంత సీరియస్‌గా తీసుకోలేదు.

తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని నేను అడుగుతున్నాను- సభలో మీరు ఆరోజు చెప్పినట్లు ఒక్క గ్రామమైనా పర్యటించారా, చివరికి నగరంలో ఉన్న గాంధీ ఆసుపత్రినైనా పరిశీలన చేసి, అక్కడున్న సమస్యలను నేరుగా చూసి, అక్కడున్న బాధితులకు మనోధైర్యం కల్పించారా అంటే, అది కూడా లేదు అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ కరోనాను కట్టడి చేసే విషయంలో ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తాం అని మేము చాలా స్పష్టంగా చెప్పాము. కరోనా అనేది పెద్ద విపత్తు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మేము ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తాము అని చెప్పాము. చివరికి మీరు, కేంద్రం కలిసి చప్పట్లు కొట్టమంటే చప్పట్లు కొట్టాము, ఇంట్లో లైట్లు ఆర్పి, బయట దీపాలు పెట్టమంటే పెట్టాం. లాక్‌డౌన్ చేస్తాం అంటే, అందుకు సంపూర్ణంగా మద్దతు ఇచ్చాం. ఆ వ్యవధిని పెంచుతాం అంటే కూడా ఒప్పుకున్నాం. కరోనా సమస్య తీవ్రమవుతుంటే, సిఎల్పీ పక్షాన ముఖ్యమంత్రిగారిని కలిసి, పరిష్కారం కొరకు ప్రయత్నం చేద్దాం అని సిఎల్పీ పక్షాన ఆరుమందిమి అధికారికంగా అపాయింట్‌మెంటు అడిగితే, అది ఇవ్వకపోగా మమ్మల్నందర్నీ అప్పాయింట్‌మెంటు అడిగినందుకు హౌజ్ అరెస్టు చేయించారు. దేశంలో, ప్రపంచంలో ఇటువంటి విపత్తులు సంభవిస్తే, ప్రతిపక్షాలతో చర్చలు జరిపి, ఆ సమస్యను అధిగమించే ప్రయత్నం చేస్తారు. కాని ఈ రాష్ట్రంలో ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు, సమస్యను మీ దృష్టికి తీసుకువచ్చే మా ప్రయత్నానికి సహకరించకపోగా, మేము అపాయింట్‌మెంటు అడిగితే మమ్మల్ని కలవరు, మాట్లాడరు. మీ మంత్రులను టైం అడిగితే వారూ ఇవ్వరు. చివరికి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా, లేక వేరే వ్యవస్థలో ఉన్నామా అనేటటువంటి ఆలోచన ఈరోజు రాష్ట్రప్రజలకు కలుగుతున్నది. దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం అప్పులు తీసుకువచ్చింది. అందులో కనీసం పదివేల కోట్లయినా ప్రజా ఆరోగ్యం కొరకు ఖర్చుపెట్టి ఉంటే ఈ రోజు ఇన్ని అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉండేది కాదేమోనని చాలా స్పష్టంగా ఈ రోజు తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

లాక్‌డౌన్ ద్వారా, మాస్కులు ధరించి ప్రజలు స్వీయ నియంత్రణ చేసుకున్న సందర్భంలో, ప్రజలందరూ కూడా ఫిజికల్ డిస్టెన్స్ మెయింటైన్ చేస్తూ, ఆరోగ్య సంస్థలు చెప్పిన నియామాలు అన్నీ పాటిస్తున్న సమయంలో, సడన్‌గా ఒక్కసారి మీరు వైన్‌షాపులు తెరవడం, దానితోపాటు ఇబ్బడిముబ్బడిగా బెల్టు షాపులు పెరగడం వలన ఈరోజు రాష్ట్రంలో కరోనా పెద్ద ఎత్తున వ్యాప్తిచెందడానికి కారణంగా మారింది.

1.50 మ. అలాగే, కరోనా టెస్ట్ చేసిన తరువాత కరోనా పాజిటివ్ వచ్చిన పేషెంట్స్‌ను వెంటనే ప్రభుత్వ ఐసొలేషన్ క్వారంటైన్ సెంటర్లలో పెట్టకుండా హోమ్ క్వారంటైన్ అని చెప్పి 90శాతం పేషెంట్లను ఇంటికి పంపించడం వలన చాలా ఇబ్బందులు వస్తున్నాయి. గ్రామాల్లో ఉన్న పరిస్థితులు మనందరికీ తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఇంట్లో ఒక్కటే మరుగుదొడ్డి ఉంటుంది. ఆ ఒక్క మరుగుదొడ్డిని అందరూ వాడుకోవడం వలన హోమ్ క్వారంటైన్‌లో ఉన్న రోగి ద్వారా ఇంట్లో ఉన్న మిగిలిన వారికి కూడా వ్యాధి వ్యాపించడమే కాకుండా మొత్తం గ్రామానికే వ్యాప్తి చెందింది.

ప్రధానంగా హోమ్ క్వారంటైన్ మరియు బెల్టు షాపుల వలన పెద్ద ఎత్తున కరోన వ్యాప్తి అనేది జరుగుతున్నది. ఆరు నెలల సమయం దొరికినప్పటికీ ఈ సమస్యను ప్రభుత్వం ఎదుర్కోలేకపోయింది. కరోన పేషెంట్ల ఒత్తిడి తట్టుకుని వైద్యం చేయడానికి డాక్టర్లుగాని, పేరామెడికల్ స్టాఫ్‌గాని, ఎక్విప్‌మెంటు గాని తయారు చేసుకుని ఉండి ఉంటే, ఈ మహమ్మారిని అధిగమించడానికి పెద్దఎత్తున ఉపయోగపడేది. కానీ, అటువంటి చర్యలు ఏమీ ప్రభుత్వం చేయలేదు. ఆనాడు ఆరోగ్య శాఖామంత్రిగారు నిస్సహాయ స్థితిలో రాష్ట్రంలోని ఆసుపత్రులన్నీ తిరుగుతూ, వారు చేయాల్సిన పనులు చేయడానికి కావాల్సిన ఆర్థికస్థితిగతులు గాని, మిగతా వెసులబాటుగాని వారికి ఉన్నట్టుగా నాకు ఎక్కడా కనిపించలేదు. ఒకవేళ ఆ వెసులుబాటు వారికి ఉండి ఉంటే వారి సొంత నియోజకవర్గంలోనే వైద్యారోగ్య శాఖలో పెద్ద ఎత్తున ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఎంతో కొంత చేసేవారు.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సర్, నేను కన్‌క్లూడ్ చేస్తున్నాను. కన్‌క్లూడ్ చేసే ముందు ఆసుపత్రుల్లో ఉన్న

సమస్యలను తమరికి పంపిస్తున్నాను. తమరు ముఖ్యమంత్రి గారికి కూడా పంపించండి. ఇది ప్రజారోగ్య సమస్యకు సంబంధించింది కాబట్టి, వైద్యారోగ్య శాఖలోని పోస్టులను భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో మల్లు భట్టి విక్రమార్క గారు కాపీలను స్పీకర్‌గారికి పంపించారు.)

వరంగల్ నగరం ప్రధానమైన నగరం. అక్కడ పి.ఎమ్.ఎస్.ఎస్.వై కింద 2016 సంవత్సరంలో 160 కోట్ల రూపాయలతో మంజూరు కాబడిన భవనానికి సంబంధించి మన రాష్ట్రవాటాగా 30 కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి ఉంటే, ఇప్పటికి ఒక అద్భుతమైన సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అందుబాటులోకి వచ్చేది. ఆ విధంగా చేసి ఉంటే ఎమ్‌జిఎమ్ ఆసుపత్రితోబాటు ఈ ఆసుపత్రి కూడా మనకు అందుబాటులోకి వచ్చేది. దానిపైన కూడా దృష్టిసారించమని తెలియజేస్తున్నాను. కరోన కట్టడి విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల పట్ల కూడా నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. కరోన వ్యాధి బారిన పడిన ప్రతి బిపిఎల్ కార్డు దారులను రాజీవ్ ఆరోగ్యశ్రీలో చేర్చి వైద్యం అందించండి. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న బిల్లుల విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వమే కట్టడి చేసే విధంగా బిల్స్ ఫిక్సేషన్ చేయమని కోరుతున్నాను. దానికి సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఒక టాస్క్‌ఫోర్స్ నియమించి రాష్ట్రప్రజలపైన ఏ ప్రైవేటు ఆసుపత్రి కూడా లక్షలకు లక్షలు దోపిడి చేయకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల్లోని 50 శాతం బెడ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని ఉంటే బాగుంటుందని సూచిస్తున్నాను. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు ఐసొలేషన్ క్వారంటైన్ సెంటర్లుగా ఉపయోగించుకుని, కరోన పాజిటివ్ వచ్చిన వారందరినీ అక్కడ పెట్టి ట్రీట్‌మెంట్ చేస్తే గ్రామాలకు వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉంటుంది. కరోన ఇంపాక్ట్ వలన ఉద్యోగాలు కోల్పోయిన ప్రైవేటు టీచర్లు, మెకానిక్‌లు, చిరు వ్యాపారులు, నేత కార్మికులు మరియు ఇతర కుల వృత్తుల వారిని గురించి మనందరం ఆలోచన చేసి ఆర్థికంగా ఆదుకోవాలని తమరి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. సమస్త వనరులను ప్రజల ప్రాణాలను కాపాడడానికే ఉపయోగించాలని తెలియజేస్తున్నాను. అదేవిధంగా సాధ్యమైనంతవరకు అందరికీ కరోన పరీక్షలు చేసే విధంగా హైదరాబాదులో ఉన్న గాంధీ, ఉస్మానియా, క్వారంటైన్ ఆసుపత్రి, కింగ్ కోఠి ఆసుపత్రులకు ఒక్కొకదానికి వెయ్యి కోట్ల రూపాయల చొప్పున విడుదల చేయండి. ప్రభుత్వ జిల్లా హెడ్ క్వార్టర్లలో ఉన్న అన్నింటినీ పరిపూర్ణంగా చేసుకోడానికి ఒక్కొక్క జిల్లా కేంద్రానికి వంద కోట్ల రూపాయలను విడుదల చేయండి.

చివరగా, నేను ముగించే ముందు ఒక మాట చెప్పదలచుకున్నాను. మొదటి నుండీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్లను గాని, మేధావులను గాని, డాక్టర్లను గాని, ప్రతిపక్షాలను గాని, రాజకీయ నాయకులను గాని, రాజకీయ పార్టీలను గాని అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని కరోన మహమ్మారిని రాష్ట్రవ్యాప్తంగా కట్టడి చేయడం కోసం ఆలోచన చేసి ఉంటే, ఇంకా పెద్ద ఎత్తున దీనిని కట్టడి చేసుకుని ఉండి ఉండేవాళ్లం. ఎందుకో ముఖ్యమంత్రిగారు ఆ ఆలోచన చేయడంలేదు. ఇటువంటి విపత్తు వచ్చినప్పుడల్లా ఆ పని చేయవలసిందిగా నేను వారిని కోరుతూ, కరోన కట్టడి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని నేను చెప్పడం కాదు. హైకోర్టు, మీడియ కూడా చెప్పింది.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

جناب ٹی۔ راجا سنگھ (JANAB T.RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY):

اسپیکر صاحب! آج کورونا وائرس پر بات کرنے کا آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا دل سے شکریہ ادا کرتا ہوں، لیکن افسوس کہ کورونا وائرس جو ایک بیماری اور وبائی مرض ہے، اس موضوع پر بات کرنے کے لئے اپوزیشن کو مناسب وقت نہیں دیا جا رہا ہے۔ یہ بہت ہی افسوس کی بات ہے۔ صاحب! پرنٹ میڈیا وغیرہ میں...

(శ్రీ మల్లు భట్టి విక్రమార్క మాట్లాడేందుకు అవకాశాన్ని అడగసాగారు)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సర్ నేను ఇంత సీరియస్‌గా ఎందుకు చెప్తున్నానుంటే, ఒక చిన్న ఉదాహరణకి నా జిల్లాలో సున్నం రాజయ్య గారు కరోన బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే సరైన సహకారం అందక చనిపోయారు. ఒక్క భద్రాచలం ఆసుపత్రిలోనే 65 డాక్టర్లకు 47 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా ప్రతి ఆసుపత్రిలో ఖాళీ పోస్టులు ఉన్నాయి. దయచేసి ఈ ఖాళీలను భర్తీ చేయమని చెప్తున్నాను. ఎక్కడెక్కడ ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయనే లిస్టును నేను తమరికి పంపిస్తున్నాను. దయచేసి రాష్ట్రంలోని ప్రజలందరినీ కాపాడండి. కాపాడాల్సిన అవసరం మనందరిపైన ఉందని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

جناب ٹی۔ راجا سنگھ (JANAB T.RAJA SINGH): اسپیکر صاحب! سی ایم صاحب ہمیشہ یہ کہتے ہیں کہ کسی بھی موضوع پر بات کرنے کے لئے اپوزیشن کو مناسب وقت دیا جائے گا۔ لیکن آپ نے اپنے بلیٹن میں ہماری پارٹی کو کورونا پر بات کرنے کے لئے صرف ایک منٹ کا وقت دیا ہے۔ ہم ایک منٹ میں کیا بات کریں گے؟ اگر آپ اپوزیشن کی آواز کو دبانے کے لئے اس طرح کی کوشش کریں گے تو ہم کیا بات کرسکتے ہیں؟ اپوزیشن کو بات کرنے کا موقع دیا جانا چاہئے۔ ہماری پارٹی ایک قومی پارٹی ہے۔ ہم صرف ایک منٹ میں کیا بات کریں گے؟ یہ میں آپ سے پوچھنا چاہتا ہوں۔ صاحب! اس کورونا وائرس کی وجہ سے آج کئی مسائل ہیں اور کئی لوگ مرچکے ہیں۔ حکومت کی جانب سے جتنا کام کیا جانا تھا وہ کیا گیا۔ جہاں جہاں مسائل آرہے تھے، وزیر صحت مسلسل ہم سے رابطہ میں تھے۔ کہیں کوئی مسئلہ درپیش ہوتا تھا تو وہ ہمیں جواب دے رہے تھے۔ جتنا کرنا تھا، انہوں نے کیا۔ لیکن آج کئی ایسے سرکاری دواخانے ہیں، جیسا کہ اپوزیشن نے بھی کہا کہ وہاں ڈاکٹرس، نرسس وغیرہ کی کمی ہے۔ ان میں اسٹاف کو پُر کئے جانے کی ضرورت ہے۔ آج حکومت تلنگانہ کی ذمہ داری بنتی ہے کہ وہ تلنگانہ کے عوام کی جان بچائے۔ لیکن اس کورونا وائرس کی وجہ سے خانگی دواخانوں میں عوام کو لوٹا گیا۔ ایک انسان کے مرنے کے بعد بھی کہا گیا کہ ایک لاکھ، دو لاکھ، تین لاکھ، چار لاکھ روپئے بھرو تب ہی تمہیں لاش ملے گی۔ اس انداز سے ہمارے تلنگانہ میں عوام کو لوٹا گیا۔ کیا کسی خانگی دواخانہ کے خلاف کوئی کارروائی ہوئی؟ ساتھ ہی ساتھ آج حکومت یہ کہہ رہی ہے کہ ہم نے بہت اچھا کام کیا ہے جبکہ مرکزی حکومت سے کوئی تعاون نہیں ملا۔ ٹھیک ہے، کم از کم سی ایم ریلیف فنڈ میں کتنا پیسہ ملا، وہ تو بتائیے۔ آپ وہ تو نہیں بتائیں گے، مگر یہ کہیں گے کہ مرکزی حکومت سے ہمیں کوئی تعاون نہیں ملا۔ ایسا تو چلے گا کیونکہ یہ سیاست ہے۔ لیکن جیسا کہ اپوزیشن نے بھی کہا ہے کہ اس کورونا وائرس کی وجہ سے ڈاکٹرس ہوں، بلدیہ کا عملہ ہو، صفائی کرم چاری ہوں، پولیس ملازمین ہوں، واٹر ورکس وغیرہ کے ملازمین ہوں، ان سب نے بہت ہی اچھا کام کیا ہے۔ ان کا شکریہ ادا کرنے کی ہم سب کی ذمہ داری ہے۔ کورونا وائرس کے دوران جن جن لوگوں نے تعاون اور کام کیا، میں اپنی پارٹی کی جانب سے ان تمام کا دل سے شکریہ ادا کرتا ہوں۔ میں آپ سے گزارش کرتا ہوں کہ سب پارٹیوں کو بات کرنے کے لئے برابر وقت دیا جانا چاہئے کیونکہ یہاں بات کرنے کی ذمہ داری سب کی ہے۔ یہاں سی ایم صاحب بھی موجود ہیں۔ آپ اگر ہمیں صرف ایک منٹ دیں گے تو ہم کیا بات کرسکتے ہیں؟ صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ سی ایم صاحب کی وجہ سے تلنگانہ میں کئی اچھی تبدیلیاں آئی ہیں، اور ابھی بھی سی ایم صاحب نے جو فیصلے لئے ہیں، میں ان کی تائید کرتا ہوں۔ بدعنوانی کم ہونی چاہئے۔ یہ بہت اچھی بات ہے۔ لیکن صحت کے میدان میں بھی سی ایم صاحب کو توجہ دینے کی ضرورت ہے۔ جن جن لوگوں کی وجہ سے آج ہماری عوام کو تکالیف ہوئی ہیں، ان کے خلاف بھی

کارروائی کرنے کی ضرورت ہے۔ ہمارے جتنے بھی سرکاری دواخانے ہیں، ان کو ماڈل ہاسپٹلس بنانے کا ہمارے سی ایم صاحب کا ایک خواب تھا۔ اس خواب کو پورا کیا جانا چاہئے۔ جیسے میرے حلقہ اسمبلی میں عثمانیہ دواخانہ ہے۔ ماضی میں ایک بیان دیا گیا تھا کہ اس دواخانہ کو منہدم نہیں کر رہا ہے، لیکن آج اس حلقہ کا ایم ایل اے ہونے کی وجہ سے میں یہ کہنا چاہتا ہوں کہ آپ اس پرانے دواخانہ کو فوری منہدم کرکے نیا دواخانہ بنائیے۔ یہ میں آپ سے گزارش کرنا چاہتا ہوں۔ آج کورونا وائرس بالکل ختم نہیں ہوا۔ کیسس اور زیادہ بڑھتے جارہے ہیں۔ کیسس کس وجہ سے بڑھ رہے ہیں، میں اس موضوع پر جانا نہیں چاہتا۔ جو ہوگیا، سو ہوگیا، لیکن اب تلنگانہ کی ہماری عوام کو ہم کیسے بچاسکتے ہیں، اس پر ہمیں دھیان دینے کی ضرورت ہے۔ جتنے ہوسکتے ہیں، ہمیں اتنے آئسولیشن سنٹرس قائم کرنے چاہئیں۔ آج بسوں کا استعمال کرتے ہوئے بھی لوگوں کا کورونا ٹیسٹ کیا جارہا ہے۔ دو تین جگہوں پر ان کے افتتاح کے موقع پر میں بھی حاضر رہا۔ گزرنے والے لوگ بھی رک کر اپنا کورونا ٹیسٹ کروا رہے ہیں اور انہیں اپنا نتیجہ بھی فوری مل رہا ہے۔ یہ بہت اچھا کام ہو رہا ہے۔ لیکن جہاں پر کمیاں ہیں، اگر ہم ان پر بھی غور کریں گے تو اور زیادہ بہتر ہوگا۔ شکریہ۔

2.00 మ. **శ్రీ కె.చంద్రశేఖర రావు**:- అధ్యక్షా, కరోనా వైరస్ మీద అక్బరుద్దీన్ ఓవైసీగారు, భట్టి విక్రమార్కగారు,

రాజాసింగ్‌గారు, గాదరి కిషోర్‌గారు మాట్లాడారు. భట్టి విక్రమార్కగారు కొన్ని సూచనలు చేశారు. అందులో కొన్ని పరిశీలించదగినవి ఉన్నాయి. వాటిని తప్పకుండా ప్రభుత్వంలో చర్చించి ఎటువంటి స్టెప్స్ తీసుకోవాలో వాటన్నింటిని తీసుకుంటాము. ప్రతిపక్షం కేవలం ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి అనే ప్రయత్నం కాకుండా నిజాలు కూడా చెబితే బాగుంటుంది. 2014వ సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల సంఖ్య 2014గా ఉండేది. సుమారు 1824మంది డాక్టర్ల పోస్టులను మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచాము. గతంలో 2014డాక్టర్లు ఉంటే, నేడు డాక్టర్ల సంఖ్య సుమారు 3,554గా ఉన్నది. ఆ ఘనత ఎవరిదో వారినే చెప్పమనాలి. అంటే మీ కంటే మేము చాలా బెటర్ పని చేశామని నేను చెబుతున్నాను. వేరే విమర్శ చేయడం లేదు. ఇది కూడా నిజం కాబట్టి దీన్ని కూడా ఒప్పుకోవాలి.

మరో విషయాన్ని కూడా నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. జబ్బులు చాలా వస్తాయి, వైరస్‌లు చాలా వస్తాయి చాలా జరుగుతుంటాయి కానీ కరోనా వైరస్ అనేది ఒక విచిత్రమైన పరిస్థితి. ఇది ఏమి జబ్బో, ఎప్పుడు పోతుందో, ఎప్పుడు ఏమి అవుతుందో తెలియదు. కొంత మంది అయితే ఏమి చెబుతున్నారో కూడా అర్థం కావడం లేదు, వారికి చేతులు ఎత్తి దండం పెట్టి మొక్కాలి. డబ్ల్యూ.హెచ్.ఓ. వాళ్లు కూడా రోజుకు ఒక రకమైన స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ప్రజలను తికమక పెట్టి ప్రజల ఘోష ఉంచుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. ఒక నిర్దిష్టమైన విధానం చెప్పే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం చేయదు. డబ్ల్యూ.హెచ్.ఓ.ది ఒక రకమైన పరిస్థితి, ఒకాయన ఇది జీవితకాల వైరస్ అంటాడు, మరొకాయన పది సంవత్సరాల తరువాత పోతుందంటాడు, ఇంకొకాయన రష్యాలో టీకా వచ్చేసిందంటాడు, మరొకరేమో ఇంత త్వరగా టీకా ఎలా వస్తుంది? వచ్చింది తప్పు అంటారు. అంటే విభిన్నంగా మాట్లాడి ప్రజలను విపరీతమైన కన్‌ఫ్యూజన్‌కి గురి చేస్తున్నారు. దానితో ప్రపంచం మొత్తం కన్‌ఫ్యూజన్‌లో ఉన్నది.

ప్రతిపక్ష సభ్యులు అక్బర్‌గారు, భట్టి విక్రమార్కగారు, రాజాసింగ్ గారు కావచ్చు, అధికార పార్టీ సభ్యులైనా కావచ్చు ఎవరైనా సరే నేను ఒక్క విషయాన్ని మనవి చేస్తున్నాను. బాధ్యత గల వ్యక్తులుగా మనం తప్పకుండా మన సమాజాన్ని ఈ పీడ నుంచి ఈ ఉత్పాతం నుంచి బయట పడేయాలి. ఇది మనందరి కర్తవ్యం. యథాశక్తిగా తెలంగాణ ప్రభుత్వం పని చేసింది అందులో ఎలాంటి సందేహం లేదు. వీటన్నింటికి సంబంధించి లెక్కలున్నాయి, ఆడిట్స్ ఉన్నాయి. ఆ విషయం ప్రపంచానికి, రాష్ట్ర ప్రజానికానికి కూడా తెలుసు. అన్ని రాష్ట్రాలకు ముందే జాగరూకమై కేంద్రం కూడా మత్తు నిద్రలో ఉంటే ఢిల్లీలో జరిగిన సమావేశం గురించి తెలంగాణ నుంచి మేమే అలర్ట్ చేశాము. We are the first State to alert the Government of India. మ్యాగ్జిమమ్ ప్రయత్నం చేశాము.

మరో మాట కూడా నేను ఇక్కడ చెప్పాలి. ఈ మధ్య ప్రధానమంత్రిగారితో ఒక వీడియో కాన్ఫరెన్స్ జరిగితే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముందు నేనే స్పష్టంగా చెప్పాను. కరోనాతో ఎలాగో పోరాడుతున్నాము, పోరాడుతాము. కరోనాతో కలిసి బ్రతకాల్సిందే కాబట్టి ఒక గుణపాఠమైతే కేంద్ర ప్రభుత్వానికి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కరోనా మనకు నేర్పింది. ఇప్పటికైనా సరే కేంద్రం నుంచి మీరు ఒక అప్పీల్ ఇచ్చి వైద్య శాఖ బడ్జెట్ పెంచండి, రాష్ట్రప్రభుత్వాలుగా మేము కూడా పెంచాలి. హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో మనం ఎంత వెనుకబడి ఉన్నామన్న దానికి మనకు చక్కటి గుణపాఠం వచ్చిందని నేను చెప్పాను. ఈ విషయాన్ని ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా మనందరం అంగీకరించాలి. ఏ రాష్ట్రంలో చక్కదనం ఉన్నది? During the first video conference with Hon'ble Prime Minister, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. ప్రీతి సుడాన్ ఐఏఎస్ ఆఫీసర్ ఓపెన్‌గా అడ్మిట్ చేశారు. మన దేశంలో పి.పి.ఇ. కిట్లు లేవు. అవి కుట్టే బట్ట కూడా మన వద్ద లేదు. అది కూడా మనం చైనా మీదనే ఆధారపడి ఉన్నాము. మేము నిన్న, మొన్న టెక్స్‌టైల్స్ మిల్స్ వారందరిని పిలిచి మాట్లాడాము. వారం పది రోజులలోపు వాళ్లు ప్రయత్నం చేస్తామన్నారు. అప్పుడు కొన్ని పి.పి.ఇ. కిట్లను రాష్ట్రాల వారీగా ఇస్తామని చెప్పారు. ఇది ఇనిషియల్ స్టేజ్. అందులో అందరికంటే ముందు అయ్యా ఈ జబ్బు మన దేశంలో పుట్టలేదు. ఇది విదేశాలలో పుట్టింది మొదట అంతర్జాతీయ

విమానాలను ఆపివేయండని అడిగిన మొట్టమొదటి ముఖ్యమంత్రిని నేనే. అంతర్జాతీయ పోర్టులన్నీ నిలిపివేయండని నేనే మొట్టమొదట చెప్పాను. ఎవరు చేయాల్సిన ప్రయత్నం వాళ్లు భగవంతుడు ఇచ్చిన శక్తి ప్రకారం చేశారు. ఇందులో ఒక విషయాన్ని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. దీనికి పలాన మందు అని చెప్పే పరిస్థితి లేదు. ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఈ మధ్య ఒక నెల క్రితం మహబూబ్‌నగర్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌గారు తరువాత కొంత మంది ఎమ్మెల్యేలు వచ్చి మాట్లాడుకున్నాము. అసలు ఏమి జరుగుతున్నది, పరిస్థితి ఏమిటని అడిగితే రెమిడిసివర్ మరికొన్ని మందులు స్టాక్ పెంచమని అడిగితే వెంటనే గంట లోపు వైద్యశాఖ అధికారులందరిని పిలిపించి మాట్లాడి స్పెషల్‌గా దానికి అప్పటికప్పుడు నిధులు మంజూరు చేసి టాప్ ప్రయారిటీగా తీసుకుని ఎన్ని కావాలంటే అన్ని సప్లై పెట్టండని చెప్పాను. నిజంగా మందు పని చేస్తుందా లేదా అది వేరే విషయం, పని చేస్తుందనే ప్రచారం ఉన్నప్పుడు ప్రజలలో మానసిక స్థైర్యం అయిన పెరుగుతుంది. భయంతోనే ఎక్కువ మంది చనిపోతుంటారు కాబట్టి అందుబాటులో పెట్టమని చెప్పాము. గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో టిమ్స్ అనే 1500 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశాము. గతంలో బెడ్ల వద్ద అసలు ఆక్సిజన్ సౌకర్యమే ఉండేది కాదు. భట్టి విక్రమార్కగారు చాలా బాగా, గొప్పగా చెప్పారు సంతోషం. వారు చెప్పిందంతా మేము విన్నాము. ఆక్సిజన్ లేని బెడ్లు అన్నీ మాకు వారి వారసత్వం నుంచే వచ్చాయి.

2.10 మ. భట్టిగారూ, మేము విన్నాం కదా, you should be fair. ఇవన్నీ మాకు ఎక్కడ నుంచి వచ్చాయండీ? మాకు మేమే క్రియేట్ చేశామా, హవాలా? 50, 60 ఏళ్లు వాళ్లేకదా పరిపాలించింది. వారి నుంచే వచ్చాయి. ఈ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారతదేశమే చాలా వెనకబడి ఉంది. వాళ్లతోపాటు మీరు కూడా ఈ రాష్ట్రాన్ని అలాగే ఉంచారు. ఈ దరిద్రం అంతా మీ నుంచి వారసత్వంగా మాకు వచ్చింది. మీరు లాస్ట్‌లో చెప్పిన మాట చాలా బాగుంది. బడ్జెట్ పెంచాలి, వందశాతం హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్ కావాలి. రాష్ట్రాలు చేయవలసిందే, కేంద్రం చేయవలసిందే. గతంలో జరిగిన తప్పులను మనందరం కలిసి రెక్టిఫై చేయవలసిందే. కాని ఒక టిఆర్‌ఎస్ ప్రభుత్వమే తప్పు చేసినట్లు వారు మాట్లాడటం కరెక్టు కాదు.

నేను ఒకటే ఒక మాట మనవి చేస్తున్నాను. ఐసిఎంఆర్ కూడా చాలా మాటలు మార్చింది. అదేదో టెస్టింగ్ కిట్ ఒకటి పంపించారు. మరుసటి రోజే వద్దు బంద్ చేయమని చెప్పారు. ఇలా అనేక రకాలుగా కన్ఫ్యూజన్ క్రియేట్ చేశారు. ఈ మధ్యనే కొంత స్థిమితపడి ఒక పద్ధతిలో ఫలానా మందు కొద్దిగా పని చేస్తుంది, ఉపశమనంగా ఉంటుంది, వ్యాధి లక్షణాలు ఇలా ఉంటాయని, ఇలా పోతూ ఉంటే వైద్యులకు కూడా కొద్దిగా అర్థమవుతోంది. దీంట్లో మేము చాలా గొప్పగా చేశామని డబ్బా కొట్టుకునే పరిస్థితి లేదు. ఎంత చేసినా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో తక్కువగానే ఉంటుంది. ప్రతిపక్షాలు కలుస్తామని అన్నారు కలువలేదు. కచ్చితంగా కలవము అధ్యక్షా. నేను శాసనసభలో చెబుతున్నాను కలవము. ఎందుకంటే, ప్రతిపక్షం అంత హుందాగా, గౌరవంగా, అంత పద్ధతిగా వ్యవహరిస్తేనేమో కలిసి వ్యవహారం చేయవచ్చు. పొద్దున బయలుదేరడమే మొదలు తిట్టుకోవడం మొదలు పెట్టి, కలిసే అవకాశాన్ని కోల్పోయేట్లు చేసుకుంటున్నారు. మీరు ఏ ఉద్దేశ్యంతో బయటికి వెళతారో, దాని గురించి బజారుల్లో చెబుతూనే ఉంటిరి. మీరు మాతో ఇంకేమి కలుస్తారు? ముందే ప్రీ ఆక్యుపైడ్, ప్రీ కన్సీవ్డ్ నోషన్స్‌తో ఉన్న వాళ్లకు ఏమి చెబుతాం?

అధ్యక్షా, నేను ఇంకో మాట చెబుతాను. నేనే అందరి కంటే ఎక్కువగా స్పందించాను. నేనే అందరి కంటే ఎక్కువ స్టెప్స్ తీసుకున్నాను. ఒక సమయంలో నా ప్రెస్ కాన్ఫరెన్స్ కోసం ప్రజలు ఎదురు చూసేవారు. అంత సిచ్యుయేషన్, అంత వెల్ఫేర్ మెజర్స్ తీసుకుని వెళ్లాం. ఆరోగ్యపరంగా గాని, ఎమర్జెన్సీ విషయంలో గాని, పేదలను ఆదుకునే విషయంలో గాని రెండు లక్షల పైచిలుకు వలస కార్మికులను వాళ్ల ఇళ్లకు పంపించే విషయంలో గాని అనేక చర్యలు తీసుకున్నాం. కేంద్రప్రభుత్వం ఒక రూపాయి ఖర్చు పెట్టము, రైలు చార్జీలు కూడా మీరే పెట్టుకోమని వలస కార్మికులతో అంటే కూడా విపత్కర పరిస్థితుల్లో ఉండి కూడా మన రాష్ట్రప్రభుత్వమే ఖర్చు పెట్టడడం జరిగింది. అందుకోసం వాళ్లకు అరటి పండ్లు, అన్నం పెట్టే దగ్గర నుంచి వాళ్లు వారి ఇళ్లకు చేరుకునే వరకు మనమే అన్ని వసతులు కలుగజేసి పంపించాం. ఇక్కడ పేదలకు

బియ్యం, డబ్బులు అడిషినల్‌గా ఇచ్చాం, పెన్షన్లు కొనసాగించాం. ఇవన్నీ కూడా చేశాం. దీనితోపాటు పిపిఇ కిట్లు, ఎన్-95 మాస్కులు సమకూర్చుకున్నాం. లక్షల సంఖ్యలో సర్‌ప్లస్ ఉండే విధంగా వెంటిలేటర్స్ కూడా అవసరానికి మించి సమకూర్చుకున్నాం. అంతకు ముందు అసలు ఉండేవి కావు. ఎక్కడో ప్రైవేటు ఆసుపత్రుల్లో రెండో, మూడో, నాలుగో ఉండేవి తప్ప ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండేవి కావు. ఎక్కడో నిమ్స్ వంటి కొన్ని ఆసుపత్రుల్లో ఉండేవి. అదంతా మాకు వారసత్వంగా వచ్చింది. ఆ వెంటిలేటర్లు లేకుండా, కిట్లు లేకుండా ఉండే పద్ధతి ఇదంతా ఎక్కడ నుంచి వచ్చింది? నేను ఎవరినో బ్లెయిమ్ చేయడం కోసం చెప్పడం లేదు. ఆక్సిజన్ బెడ్స్ అయితే అసలే లేవు.

ఈరోజు మేము వందశాతం గాంధీ, ఉస్మానియా, టిమ్స్ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ బెడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా అనేక ఆస్పత్రుల్లో, జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశాం. నేనే స్వయంగా చెప్పాను. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సరిపడా పెట్టండి, తర్వాత అయినా ఉపయోగపడతాయి, నష్టం వచ్చేది ఏమి ఉండదని నేను చెప్పాను. నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను. భట్టి విక్రమార్క గారు చెప్పిన కొన్ని విషయాలను నేను కూడా అంగీకరిస్తున్నాను. ఈ దేశంలో ప్రైవేటు ఆసుపత్రులు లూటి చేస్తాయని ముందు నుంచే చెప్పాను. నేను ఊహించిన విధంగానే వారి టెండెన్సీ అలా ఉంది, లూటి చేసే ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం ద్వారా ఎంతైనా ఖర్చు పెడదామని చెప్పాను. కాని మాకు సంబంధం లేకుండానే కేంద్రప్రభుత్వం ఐసిఎంఆర్ పేరిట ఒకపది, పదిహేను ఆసుపత్రులకు లైసెన్స్ ఇచ్చింది. మేము చాలా రోజులు ఆపడం జరిగింది. మీరు చేయవద్దు అని చెప్పాం. లూటి చేస్తారని చెప్పాం. కేంద్రప్రభుత్వం దానికి బాధ్యత వహించాలి. కేంద్రం ఇచ్చింది కదాని ఎవరో పుణ్యాత్ములు హైకోర్టుకి వెళ్లారు. హైకోర్టు భరించే శక్తి ఉన్నవారు వెళతారు, మీకేమి అబ్జెక్షన్ పంపించండి అని ఉత్తర్వులను ఇచ్చింది. మేము ఏమి చేస్తాం అధ్యక్షా. అనేక మాసాలు నేనే ఆపడం జరిగింది. ప్రజలకు, రాష్ట్రానికి తెలుసు. కాని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత చేసేదేమీలేక మేము ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తర్వాత కేసీఆర్ ఏమి చెప్పాడో అదే జరిగింది. ఎగ్జాక్ట్‌గా అదే దోపిడి ప్రారంభమైంది.

గతంలో మహిళలకు అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్లు చేస్తేనే, అవసరం లేని పిచ్చి కథలు చేస్తేనే అనేక డబ్బులు ఖర్చు పెట్టి కేసీఆర్ కిట్లు తీసుకువచ్చాం. దానివల్ల పేద ప్రజలు బతికిపోయారు. మాకేమో కన్‌సర్న్ లేనట్లు చెబితే ఎలా? కేసీఆర్ కిట్ల వంటి పథకం ఎన్ని రాష్ట్రాల్లో ఉన్నాయి? అటువంటి దిక్కుమాలిన ఆపరేషన్లు జరుగకుండా, దోపిడీలు జరుగకుండా ప్రజలను మేము కాపాడాం. అది ప్రజల మనసులో ఉంది. నేడు మన తెలంగాణ రాష్ట్రంలో మదర్ మోర్టాలిటి రేట్, ఇన్ఫాంట్ మోర్టాలిటీ రేట్ తగ్గింది. కేంద్ర ప్రభుత్వమే ఆ ఫిగర్స్‌ను డిక్లేర్ చేస్తోంది. అవన్నీ మేము డబ్బా కొట్టుకుంటున్నావా? మేము పేదల మీద భారం తగ్గించలేదా? నేను మాట్లాడే మాటలు పేదలు వినడం లేదా? చేయగలిగినంతలో, ఉన్నంతలో మేము అన్ని ప్రయత్నాలు చేశాం. కరోనా విషయంలో కూడా అన్ని రకాల ప్రయత్నాలు చేశాం. ఇప్పుడు కూడా నేను చెబుతున్నాను. పేదలను ఆదుకోవడానికి గాని, ఇంకో రకంగా గాని వేలకోట్ల రూపాయలు ఖర్చు చేశాం. అవసరమనుకుంటే 60 శాతం ప్రభుత్వ ఉద్యోగస్తుల జీతాలు, ప్రజా ప్రతినిధుల జీతాలు కట్ చేసి, ఆ డబ్బులు ప్రజల కోసం వాడటం జరిగింది. సంక్షేమం ఆపలేదు, పెన్షన్లు ఆపలేదు. రైతులకోసం తీసుకువచ్చిన అగ్రికల్చర్ స్కీమ్‌లు ఆపలేదు. సమాజాన్ని కాపాడుకుంటూ వచ్చాం. ఆ విధంగా ఏమేమి చేయాలో అవన్నీ కూడా చేశాం. భట్టి విక్రమార్క గారు, మీరు ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఏ మందులు ఉన్నాయో గాని, ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు వందశాతం ఏర్పాటు చేశాం. ఇవన్నీ పోను ఇనీషియల్ స్టేజస్‌లో ముఖ్యమంత్రి గారు గాంధీ దవాఖానాకు పోలేదు. ఒక ఊరికి పోలేదని వారంటున్నారు. నేను ఎక్కడెక్కడి వెళ్లానో నాకు తెలుసు. డబ్బా కొట్టుకోవడం మాకు రాదు.

కరోనా వచ్చిన సమయంలో నేను కొన్ని వందల గంటలు రాత్రివేళల్లో నిద్ర లేకుండా దీని మీద స్పెండ్ చేసి, అసలు ఏమి జరుగుతోంది, మనం ఏమి చేయాలి, ఒకవేళ చేస్తే ఎలా ఉంటుంది, అసలు చేయగలుగుతామా, నిజంగా మన చేతుల్లో ఏమైనా ఉందా అని అనేక ప్రయత్నాలు చేశాను. దీనికోసం ఫైనాన్స్ సెక్రటరీని నేను పర్సనల్‌గా పిలిచి, ఎన్ని

డబ్బులు మీ దగ్గర ఉన్నాయి, ఇంకా ఏమి ఉత్పాతం వస్తుందో, ఏమి సిచ్చుయేషన్ వస్తుందో, ఏమి ఎదుర్కోవాలో అని ఇతర ఖర్చులు ఆపి, డబ్బులు ఒక మూడు, నాలుగు వేల కోట్ల రూపాయలు రిజర్వ్‌లో పెట్టించాను. ఆరోగ్య శాఖ మంత్రి గారు కాలికి బట్టకట్టకుండా తిరిగి మొత్తం ప్రైవేటు మెడికల్ ఆసుపత్రులు కావచ్చు, దాదాపు ఒక 20వేల బెడ్స్ ఎప్పుడు కావాలనుకున్నా సిద్ధంగా ఉంచుకునే విధంగా తయారుచేశాం. ఏకకాలంలో లక్ష మందికి కరోనా వచ్చినా ఆదుకునే విధంగా సిద్ధం చేశాం.

భట్టి విక్రమార్క గారు ఒక మాట చెప్పారు. అసలు ఇనీషియల్ స్టేజ్‌లో ఎవరిని బయటికి పంపకండి అని చెప్పాను. ఒక్కరికి వస్తే వారి బంధువులు, బలగాన్ని అంతా కూడా తీసుకువచ్చి చికిత్స చేయించాం. ఒక వైద్య సిబ్బందినే కాకుండా ఇంటలిజెన్స్ పోలీసులను కూడా ఉపయోగించుకున్నాం. అహోరాత్రులు పాపం గ్రామాల్లో ఉండే ఆశా వర్కర్స్, ఎఎన్ఎంల నుంచి అందరూ కూడా పని చేశారు. విశ్వ ప్రయత్నాలు చేశాం. ఒక ఉత్పాతం వస్తే ఏమి చేస్తాం అధ్యక్షా? ఒక ఉత్పాతం వస్తే ఒక యాజమాన్య బాధ్యత గల ప్రభుత్వంగా బెంబేలెత్తి ఇంకో పదిమంది చనిపోయేటట్లు చేస్తారా, లేకపోతే ధైర్యం చెబుతారా? ప్రభుత్వ కర్తవ్యం ఏమిటి? ఏది వచ్చినా మేము ఆదుకుంటాం, మేము ఉంటాం డోంట్‌వర్రీ అని చెబుతాం తప్ప, అయ్యో, నా చేతులో ఏమి లేదు, నీ చేతులో ఏమి లేదు, మందు లేదు, కాబట్టి మీరంతా పరేషాన్ అవ్వండి అని ఎవరైనా చెబుతారా? ఆ సిచ్యుయేషన్ అలా ప్రొజెక్ట్ చేస్తారా? ఏ బాధ్యత గల ప్రభుత్వం కూడా అలా చేయదు.

మేము హాస్యాస్పదంగా చేశామని భట్టి విక్రమార్కగారు అన్నారు. మీరు కరెక్ట్ చేసుకోవాలి. మేము ఏమి హాస్యాస్పదం చేయలేదు. We are more concerned than you. మేము కన్సర్న్‌గా లేము అనే మాట అసలు కరెక్టు కాదు. వందశాతం చేశాం. వారు ప్రతిపక్షం కాబట్టి ప్రభుత్వాన్ని ఏదో బదనాం చేయాలని మాట్లాడుతున్నారు. బయట అదే మాట మాట్లాడుతున్నారు. ఇండియాలో వైన్ షాపులు తెలంగాణలో మాత్రమే తెరిచారా? పంజాబ్‌లో కూడా తెరిచారు. రాజస్థాన్‌లో కూడా తెరిచారు. అక్కడ మీ ప్రభుత్వమేగా వర్ధిల్లుతుంది. మరి అక్కడ ఎందుకు తెరిచారు? అక్కడో పాలసీ, ఇక్కడో పాలసీనా? కరోనాతో వంద శాతం బడ్జెట్ పోయింది. జీరో, నిల్. కేంద్రప్రభుత్వం జిఎస్‌టి బకాయిలు రిలీజ్ చేయదు. ఏప్రిల్ మాసంలో రూ.15,000 కోట్లకు బదులు కొన్ని వందల కోట్లు మాత్రమే వచ్చాయి. నేను పేపర్లో స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. మేము దాచిపెట్టకుండా ప్రజలకు చెప్పాం. అద్భుతంగా చెప్పి, ఈ విధంగా చేసుకుందామని కూడా చెప్పాం. అవసరమనుకుంటే కొన్ని అప్పులు కూడా తీసుకువచ్చాం. ఆ విధంగా వెళ్లాం. ఏ ప్రయత్నం అయితే రాష్ట్ర ప్రభుత్వం చేయగలుగుతుందో, ఆరోగ్య శాఖ ఏ ప్రయత్నం అయితే చేయగలుగుతుందో అన్ని రకాల ప్రయత్నాలు చేశాం. ప్రజలకు కూడా అన్ని రకాలుగా అప్పీల్ చేశాం. దాని తదనంతరం మొదటి స్టేజ్‌లో వందశాతం ఎవరిని ఇంటికి పంపించలేదు. ధనిక, పేద అనే తేడా లేకుండా అందరిని ఆసుపత్రిలో ఉంచాం. హోమ్ క్వారంటైన్ దశలో నేనే స్వయంగా చెప్పాను. అయినా కొంతమంది, మా ఇల్లు పెద్దగా ఉంటుందండి, మాకు అటాచ్‌డ్ బాత్రూం ఉందండి, నేను ఒక్కడినే ఉంటానండి అని బ్రతిమిలాడితే ఒక స్టేజ్‌లో ఒక లెవల్ పీపుల్స్‌కి మాత్రమే అనుమతివ్వమని చెప్పాను. ఢిల్లీ, మహారాష్ట్ర మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించి వారు ఏమి ఫాలో అవుతున్నారో కనుక్కుని లిమిటెడ్ పీపుల్స్‌ని మొట్టమొదట హోం క్వారంటైన్‌కి అనుమతించడం జరిగింది.

2.20 మ. దాని తరువాత మరణాల విషయంలో చాలా బాధ ఉంది. అలాంటివి వచ్చినప్పుడు నిజంగా వ్యాధి కంటే భయంతోనే ఎక్కువ మంది చనిపోతుంటారు. కలరా వ్యాధి, ప్లేగు వ్యాధి వచ్చిన సందర్భంలో భయంతో చనిపోవడమనే విషయాన్ని ప్రజలు చూశారు. ఆ భయం ప్రబలకుండా ఉండాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కరోనా విషయంలో తెలంగాణ ప్రభుత్వం గొప్పగా పనిచేసింది కాబట్టే, అవసరాలు తీర్చింది కాబట్టే మరణాల సంఖ్యలో జాతీయ స్థాయి కంటే, అనేక రాష్ట్రాల కంటే, కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల కంటే, బిజెపి పార్టీ పాలిత రాష్ట్రాల కంటే చాలా తక్కువగా ఉన్నాము. దానిని తప్పుగా మాట్లాడుతున్నారు. చావును దాచి పెట్టగలుగుతామా? ఈ దేశంలో సాధ్యం

అవుతుందా. చనిపోయిన వారి తండ్రి, కొడుకులు, గ్రామస్తులు, బంధువులు, ఆయన ఉన్న బస్తీ ప్రజలు ఉంటారు. బంధువులు వచ్చి రోదిస్తారు చావులలో కూడా రాజకీయమా? ప్రతిపక్షాలు ఈ విధంగా మాట్లాడం, ఇదేనా ప్రతిపక్ష స్థాయి? మరణాల మీద కూడా అబద్ధాలు మాట్లాడవచ్చా? సభ్యులు భట్టి విక్రమార్క గారు మేము మొత్తం తిరిగాము అన్నారు. మీరే తిరిగారా, మేము తిరగలేదా? చాలా మంది మా గౌరవ సభ్యులు కరోనా బారిన పడ్డారు. పైళ్ల శేఖర్ రెడ్డిగారు భువనగిరిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేశారు. నర్సంపేటలో సుదర్శన్ రెడ్డిగారు ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేశారు. అనేక లక్షల లక్షల ఆహార పొట్లాలు పంచాము. అనేక మంది పేదలను ఆదుకున్నాము. క్యాంపులు పెట్టాము, భోజనాలు పెట్టాము. As if we are not MLAs, as if we are un-concerned. మేము తిరగడం లేదా, మేము సమాజంలో లేమా, మంత్రులు పోయారు. నిన్నకాక మొన్న వరదలకు పోతే వరంగల్ యంజీయం ఆసుపత్రి కరోనా వార్డుకు వెళ్లి మాట్లాడి వచ్చారు. మేము ఏదో చేయనట్టు, పట్టించుకోనట్టు మాట్లాడడం అనేది సరైనది కాదు. ఇది మొత్తం ప్రపంచానికి వచ్చిన విపత్తు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినది కాదు. సందు దొరికింది కదా ప్రభుత్వాన్ని బదనాం చేద్దాం అనే దుర్బుద్ధితో ప్రతిపక్షాలు మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నాయి. మేము నిశితంగా గమనిస్తున్నాము. Yes. I am on record. I am telling. నిశితంగా మేము గమనిస్తున్నాము సార్. వారి వైఖరి గమనించే వారితో మాట్లాడి కూడా లాభం లేదు అనే పద్ధతిలో ఊరుకున్నాము. ఈరోజుకైనా నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను. ప్రభుత్వం శక్తి వంచన లేకుండా అన్నీ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఆక్సిజన్ బెడ్స్ పెంచాము, వెంటిలేటర్ బెడ్లు పెంచాము, పిపిఇ కిట్లు పెంచాము మరియు అన్ని రకాల మందులు ఆసుపత్రులలో సిద్ధంగా ఉంచాము. మరో పదివేల కోట్ల రూపాయలైన సరే ప్రభుత్వం ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉంది. ప్రజలను కాపాడడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు కూడా దయచేసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మిమ్మల్ని మీరే రక్షించుకోవాలని నేను గతంలో టీవీలలో చెప్పాను. ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించాలి, అదే మనకు శ్రీరామ రక్ష. ఈ కరోనా మహమ్మారి తొందరగా పోవాలని భగవంతుడిని ప్రార్థిద్దాము. ఎవరి జాగ్రతలో వారు ఉండాలి, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు చాలా అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వం కరోనా టెస్టులను కూడా పెంచాము. దేశ సగటును మించిపోయాము. చాలా రాష్ట్రాల కన్నా ముందుకు పోతున్నాము. ఇంకా ఎంత మందికైనా టెస్టులు చేయడానికైనా సిద్ధంగా ఉన్నాము. ఇంకా ఏ విధంగా పెంచాలో ఆలోచిస్తున్నాము. ఈ కరోనా ఇప్పటికీ మన నియంత్రణలోనే ఉంది. మన చేయి దాటిపోలేదు. చాలా రాష్ట్రాలకన్నా మరణాల విషయంలో బెటర్‌గా ఉన్నాము. రికవరీ రేటులో చాలా బాగా ఉన్నాము. కాబట్టి మనం గందరగోళంలో పడే పరిస్థితి మన రాష్ట్రంలో లేదు. వీళ్ల మాటలు, వాళ్ల పట్టుకుని ఎవ్వరూ కూడా పరేషాన్ కావద్దు. కేసీఆర్ బ్రతికే ఉన్నారు. కాబట్టి, ఏం కాదు, కానివ్వడు. అనవసరంగా రాజకీయాల కోసం చేప్పే వాళ్ల మాటలలో పడి ప్రజలు ఆగం కావద్దని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రిగా నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎలాంటి మందులు వాడుతున్నామో కూడా ప్రజలకు తెలుసు. ఆపద ఉన్న వారిని తప్పకుండా ఆదుకుంటాము డబ్బులు ప్రభుత్వ పరంగా ఖర్చు పెడతాము. ఆ విధంగా ముందుకు పోతాము.

భారతీయ జనతా పార్టీకి అసెంబ్లీలో చెప్పాను, ప్రధాన మంత్రిగారికి ముఖాముఖిగా చెప్పాను, చాటుగా చెప్పలేదు. మరి వారికి తెలుస్తోందా, తెలియదా అనేది వారి విజ్ఞత. ఆయుష్మాన్ భారత్ పథకం మన ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎందుకూ పనికిరాదు. దానివల్ల నష్టం వాటిల్లుతుంది. మనం ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే కవరేజీ దానిలో ఏ మూలకు కూడా రాదు. ఆరోగ్యశ్రీ పథకం కూడా మేము తీసుకువచ్చింది కాదు. దానిని డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారు తీసుకువచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది. ఏదైనా చెబితే నిజాయితీగా ఉండాలి. 108 అంబులెన్స్‌ను తీసుకువచ్చింది కూడా డా. వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారే, మాకు నిజాయితీ ఉంది కాబట్టి మేము చెబుతాము. అది మంచి పథకమని దానిని నేను కొనసాగిస్తున్నాను. పేరు కూడా మార్చలేదు. మాకు ఆ పిచ్చి బేషజాలు లేవు. Whatever

good has been done by the previous Government, we appreciate and we continue to adopt the same. మాకు ఆ నిజాయితీ ఉంది. మీలాగా ప్రతిదానికి రాజకీయం చేసి ప్రజలను గందరగోళం చేద్దామని మేము అనుకోము. మేము అంత ఫ్రీగా ఆలోచించము. ఆ పథకం వందకు వందశాతం మంచిగా ఉందని మేము దాని కొనసాగిస్తున్నాము. ఇంతకు ముందు సభ్యులు భట్టి విక్రమార్కగారు మాట్లాడుకుంటూ కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఒక మాట చెప్పారు. ఆయుష్మాన్ భారత్‌ను మేము టేకప్ చేయము, దానికంటే ఆరోగ్యశ్రీ ఎన్నోరెట్లు బాగుందని చెప్పాము. గవర్నర్ గారిని కలిసినప్పుడు కూడా నేను స్పష్టంగా చెప్పాను. తమిళనాడు రాష్ట్రం వారు ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీతో కలిపి వాడుతున్నారన్నారని చెప్పినప్పుడు, నేను చెప్పాను అమ్మా ఒక వేళ కేంద్ర ప్రభుత్వం అలా అనుమతిస్తే ఆ డబ్బులను కూడా తీసుకుని ప్రజల కోసం వాడుతామని చెప్పాను. We are ready for it. మాకు ఎలాంటి భేషజాలు లేవు కానీ, దానిని మొత్తం తీసుకోవాలి, మాదే సుపీరియర్‌గా ఉందని బిజేపి నాయకులు మాట్లాడుతున్నారు. రాజాసింగ్‌గారు మీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ అంత పటిష్టంగా లేదు. ఆరోగ్యశ్రీ కి ఉన్న కవరేజ్ దానికి లేదు. దానిని గొప్పది అని చెప్పుకుని మీరే అబాసుపాలవుతారు.

కరోనాను ఆరోగ్యశ్రీ చేర్చి పేదలను ఆదుకోవాలని సభ్యులు భట్టి విక్రమార్క గారు అన్నారు. తప్పకుండా ఆ విషయాన్ని నేనే టాప్ లెవల్ మిటీంగ్ పిలిచి పరిశీలిస్తా, అది మంచి సలహానే పేదలను ఆదుకోవడంలో మేము ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటాము. మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. ఆ విషయం అందరికీ తెలుసు. పెన్షన్లలో కోత విధిస్తారేమోనని చాలా మందికి అనుమానం ఉండేది. ప్రతిపక్షాలు కూడా గోల చేద్దామని అవకాశం ఎదురుచూశాయి. మేము కోత పెట్టలేదు. చాలా ఖర్చులు తగ్గించుకున్నాము. పేదలకు, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగనీయలేదు.

ప్రజల పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధికి ఒక్కటే ఒక్క మాట చెబుతా, కరోనా వస్తే ఈ భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రప్రభుత్వం కూడా రైతులు పండించిన మొత్తం ధాన్యం కొనుగోలు చేయలేదు. Entire agriculture produce was purchased by the Telangana Government. కొన్ని పనికిమాలినవి ఉన్నా కూడా కొనుగోలు చేశాము. జుక్కల్ నియోజకవర్గ సభ్యులు, నారాయణ్‌ఖేడ్ సభ్యులు భూపాల్ రెడ్డిగారు, షిండే గారు సార్ అన్నీ కొన్నారు, మా దగ్గర పచ్చజొన్నలు ఉన్నవి కొనాలని చెప్పారు. వాటిని కొన్నాం. పొద్దుతిరుగుడు, మక్కలు మరియు వరిధాన్యం కొన్నాము. ఒక్క గింజ కూడా లేకుండా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేశాము.

ప్రధాన మంత్రిగారి వీడియో కాన్ఫరెన్సులో "మండి" అంటే నేను వ్యతిరేకించాను. మండి బంద్ కర్నా చాహియే అని చెప్పాను. ఎందుకంటే రైతులు మార్కెట్ కమిటీలకు ఇబ్బడి ముబ్బడిగా గుమిగూడితే కరోనా సమస్యలు తలెత్తుతాయని, ప్రతి గ్రామంలో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను మార్కెట్‌కు రానీయలేదు. రైతుల ప్రాణాలు మేము కాపాడాము. ఇదంతా కరోనా సమయంలో ప్రభుత్వం చేసిన మంచి పనులు కాదా? మేము ఏం ప్రయత్నాలు చేయలేదా, దాదాపు 17వేల కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేశాము. బిహార్ వాళ్లు వచ్చి మక్కలను పోటికీ 11 వందల రూపాయలకు ఇచ్చిపోతా అంటున్నారు. చత్తీస్‌ఘడ్ వారు వచ్చి 12వందల రూపాయలకు ఇచ్చిపోతా అంటున్నారు. మేము మక్కలను మినిమమ్ సపోర్ట్ ప్రైస్‌కి కొన్నాము. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 3,4 వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుంది. రైతుల కోసం ఈ డబ్బు పోయినా మంచిదే అని చెప్పి పౌల్ట్రీలకు వారు ఇచ్చే రేటుకు ఇచ్చుకుందామని కొన్నాము. ఈ కరోనా కాలంలో ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోయినా కొనుగోలు చేశాము. మేము మా మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేయనట్టు ప్రతిపక్షసభ్యులు మాట్లడడం సరైనది కాదు. వందకు వందశాతం మా మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ పనిచేశారు. వీరితోపాటు చాలా గొప్పగా మన డాక్టర్లు పనిచేశారు. గ్రామ స్థాయి నుంచి మొదలుకుంటే ఆశా వర్కర్ల వరకు ప్రతి ఒక్కరు పనిచేశారు. భారతదేశంలో హెల్త్ ఇన్సెంటీవ్ ఇచ్చిన ముఖ్యమంత్రిని నేనే, కరోనా కాలంలో ఎవరైతే పనిచేశారో వారందరికి పదివేల

రూపాయల అదనపు జీతం ఇచ్చాము. పోలీసు వారు కూడా భయపడ్డారు. మాకు కూడా పిపిఇ కిట్లు ఉంటే తప్ప, మేము హాస్పిటల్ విధులకు వెళ్లమని చెప్పారు. వైద్యులతో సమానంగా వారికి పిపిఇ కిట్లు ఇచ్చాము. ఇవన్నీ అందరికి తెలుసు. తెలిసి కూడా ఇవన్నీ పక్కకు పెట్టి ఏం జరగనట్టు ఆరోపణ చేయడమనేది సరైనది కాదు.

2.30 మ. యస్, సమాజానికి పీడ ఉంది. దేశానికి ఉంది, ప్రపంచానికి ఉంది. ఒక్క తెలంగాణకు ప్రత్యేకం కాదు. ఇలాంటి సందర్భంలో అపోజిషన్ పార్టీలు ఉత్తమ సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తాం. ఇప్పుడు రెండు, మూడు మాటలు చెప్పారు. వాటిని తప్పకుండా స్వీకరిస్తామని చెప్పాం. పేదలను హోం ఐసోలేషన్‌కి పంపొద్దని చెప్పారు. యస్, ఐ అగ్రీ. నిజంగానే వ్యాధి స్ప్రెడ్ అయ్యే ఆస్కారం ఉంది. పోతే ఏమి పోతుంది, ఒక రూ.500 కోట్లు ఖర్చు పెడతాం. ప్రజల కోసం ఖర్చు పెట్టడానికి మేమెప్పుడూ వెనక్కి పోలేదు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలు కరోనాకు గురైతే, వారిని హాస్పిటల్స్‌లో పెట్టి ట్రీట్‌మెంట్ ఇచ్చే ప్రయత్నం చేస్తాం. ఆ విషయాన్ని పరిశీలించి నేను వైద్య శాఖకు ఆదేశాలు ఇస్తాను.

రెండు విషయాలు మంచిగా చెప్పారు. నాకు కూడా నచ్చింది. నిరుపేదలు ఎవరైతే ఉంటారో, ఒక్క బాత్రూమ్ మాత్రమే కలిగివుండి, ఇల్లంతా వాడుకునే పరిస్థితులుంటే, వీళ్లకోసం ఖాళీగా ఉన్న హాస్టల్స్‌ను వాడుకొంటాం . ఆ దిశలో ఇప్పటికే కొంత మేరకు చేస్తున్నాం, అయితే విస్తృతం చేయమంటున్నారు. భట్టి విక్రమార్క గారి దృష్టికి ఎక్కడైనా వచ్చి ఉండవచ్చు. ఇప్పుడు జరిగేకాడికి జరుగుతోంది, అన్నీ చేశాం. వీళ్లు చెప్పింది ఏదీ కూడా మేము చేయకుండా ఉండలేదు. We have not left any stone unturned. Definitely, we are better than so many states in the country. Better than Government of India చేశాం. అయినప్పటికీ వ్యాధి ఇంకా ఉంది, ఇంకా పోలేదు. ఖత్రా తలాయించలేదు, ఇంకా ప్రమాదం ఉంది. కాబట్టి వందకు వంద శాతం ప్రయత్నం చేస్తాం. వైద్యులకు మేము ఇన్సెంటివ్స్ ఇస్తున్నాం. కొత్తగూడెంలో ఒకవైద్యుడు చనిపోతే చాలా పెద్ద ఎత్తున ఎక్స్‌గ్రేషియా ఇచ్చాం. వాళ్ల పిల్లలకు అద్భుతమైన ఉద్యోగాలు ఇచ్చాం, ఆత్మస్థైర్యం కల్పిస్తున్నాం. ఎవరైతే దాని బారిన పడ్డారో వాళ్లందరినీ ఆదుకుంటున్నాం. పంచాయితీలలో పని చేసే సఫాయి కూలీలకు, మున్సిపాలిటీలలో పని చేసే సఫాయి కూలీలకు మేము ఇన్సెంటివ్స్ ఇచ్చాం, ఏ రాష్ట్రంలో ఇవ్వలేదు. మన రాష్ట్రంలో పెంచి ఇచ్చాం. కరోనా ఎక్కువ మంది ప్రజలకు సోకకుండా, గ్రామాలు శుభ్రంగా ఉండాలి, మున్సిపాలిటీలు శుభ్రంగా ఉండాలని, మున్సిపాలిటీలు, కార్పోరేషన్స్ శుభ్రంగా ఉండాలని, ఆ సిబ్బంది ధైర్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారికిచ్చే మొత్తాలను పెంచాం. నెల కోసం పెంచలేదు, డ్రామా కోసం పెంచలేదు. ఆ నిధులను ప్రభుత్వమే ఇస్తోంది, ఇంత కష్ట కాలంలో కూడా ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తున్నాం. గ్రామ పంచాయితీలు పెంచిన నిధులను మేము ఇస్తున్నాం. మున్సిపాలిటీలకు మేమే ఇస్తున్నాం, జిహెచ్‌యంసి కి అడిషనల్ గ్రాంట్స్ ఇస్తున్నాం, వాళ్ల ఫండ్స్ నుంచి కాదు. ఇంత క్లిష్ట సమయంలో ఎట్టి పరిస్థితుల్లో పారిశుధ్యం దెబ్బతినవద్దని స్థానికసంస్థలకు ప్రతి నెలా నిధులు విడుదల చేస్తున్నాం. వేరేవి ఆపినా ఎప్పటికప్పుడు టైమ్ టు టైమ్ నేను పదిసార్లు రెవ్యూ మీటింగు పెట్టుకొని సిడిఎంఏ, రూరల్ డెవలప్‌మెంటు కమిషనర్, పంచాయతీరాజ్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ మినిస్టర్‌తో మాట్లాడుకుంటూ నిమిష నిమిషానికి మానీటర్ చేసి అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా పెట్టాం. దాని వల్ల ఈరోజు డెంగ్యూ కానీ, ఇంకొకటి కానీ పెరగలేదు. అది ఇది క్లబ్ అయి విస్తరిస్తే విస్ఫోటం అవుతుంది, అలా కానీయకూడదని నిధులు ఇచ్చాం. ఈరోజు చాలా వరకు సీజనల్ డిసీజెస్ కంట్రోల్ అయ్యాయి. మిషన్ భగీరథ పుణ్యం కొంత, శానిటేషన్ కొంత, పల్లె ప్రగతి పుణ్యం కొంత.. అన్నీ కలిపి ఈరోజు ఆ ఎఫర్ట్ ఉంది. అదే సందర్భంలో హెల్త్ డిపార్టుమెంటు వాళ్లు చేసిన కృషి విశేషంగా ఉంది. ఈ కారణాల వల్ల మన రాష్ట్రం ఇండియాలో worst footing లో లేదు. యస్, మన దగ్గర మరణాల సంఖ్య తక్కువగా ఉంది. రికవరీ రేటు చాలా బాగా ఉంది. నేషనల్ యావరేజ్ కన్నా బెటర్ ఫూటింగులో ఉన్నాం, ఇంకా కూడా బెటర్ ఫూటింగులో ఉంటాం, దీన్ని జీరో చేసే ప్రయత్నం చేస్తాం.

షార్ట్ పీరియడ్‌లో మన దగ్గర తగ్గుతుందని చెబుతున్నారు, కర్వ్ ఫాల్ అవుతుందని చెబుతున్నారు. మేము కూడా భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం. ఈ పీడ నుంచి శాశ్వత విముక్తి కావాలి. చాలా విషయాలలో తెరవొద్దని మీరు చెప్పారు, మేము తెరవలేదు. కేంద్రం నిర్ణయించిన దానికన్నా రెండు రోజులు ఎక్కువే పెట్టాం . అది లాక్‌డౌన్ ఓపెన్ చేసే విషయం కావచ్చు, అన్‌లాక్ విషయంలో కావచ్చు, ఇప్పటి వరకు కూడా రాష్ట్రంలో అన్నీ తెరవలేదు. సినిమా టాకీసులు తెరిస్తే డబ్బులు వస్తాయి, కానీ తెరవడం లేదు. అమ్యూజ్‌మెంటు పార్కులు తెరవలేదు. చాలా గ్రాడ్యుయల్‌గా దేశాన్ని అనుసరించుకొని, ఐసిఎంఆర్‌ని అనుసరించుకొని, ప్రజలను ఎలా కాపాడుకోవాలో అలా కాపాడుకుంటూ ముందుకు పోతున్నాం. మెడికల్ అసిస్టెన్స్ విషయంలో ఎన్ని చేయాలో అన్ని చేస్తున్నాం. ఇందులో ఎవరెవరైతే ముందుకు వచ్చారో, ఎవరెవరైతే అన్నం పెట్టారో, ఏవైతే వాలంటరీ ఆర్గనైజేషన్స్ ముందుకు వచ్చాయో, వారందరినీ కూడా మేము అప్రిషియేట్ చేస్తున్నాం, వారి కృషి అలాగే కొనసాగాలి. ప్రభుత్వం కూడా కృషి చేస్తుంది. ఎవరెవరైతే ముందుకొచ్చి కష్టపడ్డారో వాళ్లలో ప్రతి ఒక్కరూ కూడా అభినందనీయులే. పోలీసులు కావచ్చు, వైద్య సిబ్బంది కావచ్చు, మరొకరు కావచ్చు, ఎస్ అండ్ ఆర్, ప్రతి వ్యక్తినీ, ప్రజాప్రతినిధులను నేను అప్రిషియేట్ చేస్తున్నాను. తప్పకుండా భగవంతుడు ఇచ్చిన శక్తి సామర్థ్యాలను ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రజలను కాపాడడానికి నూటికి నూరు శాతం కార్యరంగంలో ఉంటాం, అప్రమత్తంగా ఉన్నాం. ఎవరికి ఎటువంటి అనుమానం అక్కర్లేదు. దాని గురించి పెద్దగా ఇబ్బంది పడాల్సిన పని లేదు. ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను, మీ జాగ్రత్తలు మీరు తీసుకోవాలి. కొంత మంది నిర్లక్ష్యంగా ఉంటున్నారు, నిర్లక్ష్యం చేయకూడదు. ప్రజల నిర్లక్ష్యం మంచిది కాదు. ఎవరి జాగ్రత్తలో వాళ్లు ఉండండి. మీకు వైద్యం, మందులు అందజేయడానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంది.

ఇంకొక మాట చెబుతాను. ఇనీషియల్ స్టేజ్‌లో ఇబ్బంది పడ్డాం. ఆర్థికంగా బాగా దెబ్బతిన్నాం, కానీ నేను గర్వంగా చెబుతున్నాను. ఈ అన్‌లాక్ స్టార్ట్ అయిన తర్వాత భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా రికవరీ రావడంలో మనం ముందంజలో ఉన్నాం. యస్, డబ్బుల విషయంలో అంత గతిలేని పరిస్థితిలో లేము ఈరోజు. కొంచెం కొంచెం మెరుగవుతున్నాం, కాబట్టి ఎంత డబ్బయినా పెడతాం. ప్రజల ఆరోగ్యాన్ని మించి, ప్రజలను కాపాడడానికి మించి ప్రభుత్వానికి ఇంకేదో ప్రయారిటీ ఉండదు. ప్రభుత్వమంటేనే ప్రజల కోసం ఉంటుంది. హైల్త్ విషయంలో అన్నీ చేస్తాం.

ఇంకొక మాట చెప్పి ముగిస్తాను. ఇప్పటికే సమయం మించిపోయింది. TIMS (Telangana Institute of Medical Sciences) తెరిచాము. ఉస్మానియా హాస్పిటల్ విషయం కోర్టులో ఉంది, అది సబ్ జుడీస్. రాజాసింగు గారు డిమాండు చేశారు. దాన్ని పునర్నిర్మించాలని పోయినసారి నేనే ప్రతిపాదించాను. ఒకసారి కోర్టు తీర్పు వస్తే దాన్ని తప్పకుండా చేపడుతాం. ప్రైవేటు హాస్పిటల్స్ వాళ్లు ముందుకు వచ్చారు. వాళ్ల సేవలు కూడా తీసుకుంటున్నాం. కరోనా కట్టడి విషయంలో మజ్లిస్ పార్టీ వాళ్లు కూడా పని చేశారు, వాళ్లు కూడా ఎఫెక్ట్ అయ్యారు. నేను వారిని అప్రిషియేట్ చేస్తున్నాను. నాకు బాధ లేదు. అదే స్పిరిట్‌లో వాళ్లు ముందుకెళ్లాలని కోరుతున్నాను. వాళ్ల కృషిని మేము మెచ్చుకుంటాం, అభినందిస్తాం. ఎవరి విషయంలోనైనా మాకు వేరే ఉద్దేశ్యం లేదు. కానీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలనే దృష్టి మంచిది కాదు. If the Opposition behaves like Opposition then we have no objection. If somebody wants to target the Government then we have to reply and we will definitely give reply. మేము మంచి పనులు చేశాం, చెడ్డ పనులు చేయలేదు. మంచిని, చెడ్డని ఒకటే తీరున కడతామంటే మేము కూడా తీవ్రంగా స్పందించవలసి వస్తుంది.

తమరి ద్వారా గౌరవ సభ్యులకు సూచిస్తున్నాను. తమరికి విశేషాధికారాలు ఉంటాయి. మొన్న మా సభ్యుడు రామలింగారెడ్డి గారు చనిపోయారు. దయచేసి అందరూ గమనించాలి, బయట ప్రజలు కూడా వింటున్నారు. ఆ జిల్లా సభ్యుడు మరణిస్తే, కనీసం మా సహచర ఎమ్మెల్యేలు మాట్లాడలేదు. అది bad omen అవుతుంది.

మాట్లాడుకుంటూ మాట్లాడుకుంటూ టైమ్ అయిపోయింది. మెదక్ జిల్లా సభ్యులు ఇద్దరు మిగిలిపోయారు. వాళ్లంతా నా ఛేంబర్లోకి వచ్చి నా మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమి సార్, మేము వంద మందిమి ఉన్నాం, మేము సభలో లేమా, మాకు సమయం ఇవ్వరా అని అన్నారు. నేను తమరిని బిఏసి మీటింగులోనే రిక్వెస్టు చేశాను. నేను ఎక్కడో మీ ఛేంబర్లోకి వచ్చి చీకట్లో మాట్లాడలేదు. I humbly requested you in the BAC meeting itself. ఏమైనా విషయం ఉన్నపుడు నేనే ఆఫర్ చేశాను. అది ఇంపార్టెంట్ సబ్జెక్టు అనుకున్నప్పుడు Opposition can bring it to your notice. This is very serious subject, we want to spend more time, we want to share some ideas అని చెప్పవచ్చు. Then you may gracefully allot some more time to them. It is upto your grace. మా మెంబర్స్‌కి కూడా equal opportunity రావాలి. మా మెంబర్ మాట్లాడకపోతే, అసెంబ్లీలో నువ్వు పడుకున్నావా, నువ్వు కనబడవా అని ప్రజలు అడిగితే ఏమి చెప్పాలి? మావాళ్లు కూడా మాట్లాడాలి కదా!

ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలను కవర్ చేయడానికి విలేకర్లను రానీయడం లేదు. ప్రెస్ గ్యాలరీలో మెంబర్స్‌ను కూర్చోబెడుతున్నారు. క్వశ్చన్ అవర్ లేదు, జీరో అవర్ లేదు, ఏమీ లేదు. దానికి భిన్నంగా తమరితో నేను పర్సనల్‌గా మాట్లాడి, సార్ క్వశ్చన్ అవర్ ఉండనీయండి, అది సభ్యుల యొక్క democratic right. జీరో అవర్ ఉండనీయండి, అది కూడా సభ్యులకు ఉండాలి సార్, కంపల్సరీ సభ్యులు మాట్లాడాలని అన్నాను. దయచేసి విలేకర్లను రానీయండి, గ్యాలరీలో కూర్చోనీయండి. వాళ్లు లైవ్ టెలికాస్ట్ చేయాలి, వార్తలన్నీ లైవ్ రికార్డు చేసుకోవాలి, అనుమతించండని మిమ్మల్ని నేను అభ్యర్థించాను. Democratic form లో పోతున్నాం, మేము అన్‌డెమోక్రటిక్‌గా బిహేవ్ చేయడం లేదు. On behalf of the TRS Party, my humble request to the Chair is - దయచేసి మా సభ్యులకు ఇన్‌జస్టిస్ చేయకండి. ఈక్వల్ టైమ్ ఇవ్వండి, మా వాళ్లు కూడా పార్టిసిపేట్ అవుతారు. ఈరోజు అందరూ చదువుకున్న వాళ్లే ఉన్నారు. అందరూ కూడా అవగాహన శక్తి ఉన్న వాళ్లే ఉన్నారు. సమస్యల పట్ల అందరికీ కన్‌సర్న్ ఉంది. జనరల్‌గా బిల్లు పెడితే ఫటాఫట్ పాస్ చేసుకొని వెళ్లిపోతారు. ఈరోజు రెవెన్యూ డిపార్టుమెంటు బిల్లు పెట్టాం, రెండు రోజుల పాటు స్టడీ చేయమని చెప్పాం, తమరి ముందే ఒప్పుకున్నారు. ఈరోజు నేను బిల్లులో కూడా అలాగే చెప్పాను. ఈరోజు, రేపు చదువుకొని రండి, శుక్రవారం డిస్కస్ చేసి పాస్ చేసుకుందామన్నాను. ఎంత రాత్రయినా ఫర్వాలేదు, లేట్ అవర్స్ కూర్చుందామన్నాను. మాగ్జిమమ్ సపోర్టు చేయమన్నాం. సభ్యులకు కూడా దయచేసి ఎక్కువ టైము ఇవ్వండి. అక్బర్ గారికి కావాలంటే గంట టైము ఇవ్వండి, రెండు గంటల టైమైనా ఇవ్వండి, because it is a big subject. I request all the Hon'ble Opposition Members also. Whenever you feel that on a particular subject you want more time, please approach the Hon'ble Speaker. As the leader of the House, I will also support.

నిన్న పి.వి. నర్సింహారావు గారి మీద సభలో మాట్లాడాము. భట్టి గారికి అవకాశం ఇచ్చారు, కానీ వేరే విషయాలు మాట్లాడారు టైముకి మించి. తర్వాత శ్రీధర్‌బాబు గారికి అవకాశం ఇచ్చారు. శ్రీధర్ బాబు గారి కుటుంబానికి, పి.వి. గారి కుటుంబానికి ఉన్న అనుబంధం నాకు తెలుసు. ఇంకా పర్టినెంట్ అంశం ఏమంటే Sridhar Babu represents Manthani constituency, which was represented by P.V.Saab. కాబట్టి ఆయన మాట్లాడడం సముచితంగా ఉంటుంది, అవకాశం ఇవ్వమని లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ద్వారా తమరికి కబురు పంపించాను. ఆయనకు టైము ఇచ్చారు. ఇలా మోడరేట్‌గా ఉంటాం కానీ హార్డ్ అండ్ ఫాస్ట్‌గా లేము. ప్రతిపక్షాల గొంతు నొక్కితే మాకేమి వస్తుంది, నాకు అర్థం కావడం లేదు. మాకే పెద్ద గొంతు ఉంది, వంద మందివి ఉన్నాం మేము. మీ గొంత చిన్నగైంది, మేమేమి చేయాలి. అధ్యక్షా, as far as I remember that in the same House, ఇప్పుడు సబితా ఇంద్రారెడ్డి గారు కూర్చున్న సీటు వెనకాల నేను కూర్చునేవాడిని. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిఆర్ఎస్

పక్షాన శాసన సభ్యుడిగా నేను ఒక్కడినే గెలిచాను. ఆరోజు నేను అక్కడ కూర్చునే వాడిని. ఒక బిఏసి మీటింగుకి పిలిస్తే నేను వెళ్లాను. ఒక సబ్జెక్టు మీద మాట్లాడడానికి నాకేమైనా అవకాశం ఇస్తారా అని ముఖ్యమంత్రిని అడిగాను. మొత్తం సెషన్‌లో నీకు 15 నిమిషాల టైము ఇస్తాం, ఏదైనా సబ్జెక్టు మీద మాట్లాడుకో అని చెప్పారు. నేను దానికే రీస్ట్రిక్ట్ అయ్యాను. ఎందుకంటే నా సంఖ్య ఎంతో నాకు తెలుసు. ఆరోజు నేను వీరంగం చేసి టేబుల్ ఎక్కితే అవకాశం ఇస్తారా? కాబట్టి సభలో మన సంఖ్య ఎంత ఉంటుందో దాన్ని బట్టి మనం మసలుకోవాల్సి ఉంటుంది. I have undergone that problem. తెలంగాణ ఉద్యమంలో నేను పది లక్షల మందిని ఉద్దేశించి రెండు గంటల పాటు ఉపన్యాసాలు చేశాను.

2.40 మ. ఇది శాసనసభ. దీనికి ఒక రూలు, పద్ధతి, నియమం ఉంటుంది. ఈ రూల్స్ నేను పెట్టింది కాదు, సభాపతి గారు పెట్టింది కాదు, పరంపర కొనసాగుతూ వస్తున్నది. గతంలో వారు కూడా పరిపాలన చేశారు. కాబట్టి మేమెవరి గొంతు నొక్కం, మాకు అలాంటి అలవాటు కూడా లేదు. ప్రతిపక్ష సభ్యుల గొంతు మంచిగుండాలి. మంచి సలహాలు చెబితే మేం వాటిని పరిశీలిస్తామని చెప్పిన విధంగా పరిశీలిస్తాము. కాదని ఎందుకంటామండీ? We have no alliance. మాకు అవసరం లేదు. Already, we are very large, very big in number. We are not small in number. I only want that our Members also should get equal opportunity. గవర్నమెంటు వేరు. పార్టీకి సంబంధించి మాత్రం I represent TRS party. మా పార్టీ సభ్యులకు కూడా సభలో మాట్లాడే అవకాశం రావాలి కదా? క్వశ్చన్స్ గానీ షార్ట్ డిస్కషన్స్ గానీ డిబేట్ చేసినప్పుడు మా పార్టీ సభ్యుల పార్టిసిపేట్ కాకపోతే ప్రజలు మమ్మల్ని తప్పుగా అర్థం చేసుకుంటారు. కాబట్టి దయచేసి మాకు అవసరమున్నప్పుడు మేం ఛైర్‌ను రిక్వెస్ట్ చేస్తాము, గవర్నమెంటు బిజినెస్ ఉంటే సార్ ఫలానా టైం పెట్టమని చెప్పడంతోబాటు ప్రతిపక్షాలను కూడా అడగమని చెబుతాం. అలాగే ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడా రిక్వెస్ట్ చేసుకోవాలి.

రెవెన్యూ చట్టం గురించి లిబరల్‌గా చర్చించడానికి ప్రతిపక్ష సభ్యులను ఆహ్వానిస్తున్నాం. శుక్రవారం రోజు రెవెన్యూ చట్టం గురించి చర్చలో భాగంగా ఎన్ని గంటలైనా మాట్లాడండి. అది మంచి బిల్లు కాబట్టి ఎవరూ మాట్లాడొద్దని చెప్పరు. నేను ఇంకొక అడుగు ముందుకేసి ప్రతిపక్ష సభ్యులు కొత్త రెవెన్యూ చట్టం ప్రతిని బయట కూడా నిపుణులకు చూపించి సలహాలు తీసుకొని మాకు సభలో తెలియజేసినట్లైతే మేం వాటిని తప్పనిసరిగా సదరు బిల్లులో ఇన్‌కార్పోరేట్ చేస్తామని సభాపతి గారి ముందే చెప్పాము. ఎవరి గొంతో నొక్కాలి అంటే ఆ నొక్కుడు మాకు అలవాటు లేదు. అటువంటి పద్ధతి కూడా లేదు. కాబట్టి దయచేసి అనవసరమైన భేషజాలకు పోకుండా ప్రతిపక్షాలు ప్రభుత్వానికి కో ఆపరేట్ చేస్తే ప్రభుత్వం కూడా ప్రతిపక్షాలకు కో ఆపరేట్ చేస్తుంది. పద్ధతి ప్రకారం ముందుకు పోదాం. ముఖ్యమైన చర్చ వచ్చినప్పుడు సభాపతి గారే కన్సిడర్ చేస్తారు. ఇందులో హార్డ్ అండ్ ఫాస్ట్ రూల్ ఉండదు. కానీ ఒక నియమం ఉంటుంది అంటే సభ్యుల సంఖ్యను బట్టి సమయం కేటాయిస్తూ ఒక బులెటిన్‌ను విడుదల చేయడం జరిగింది. We have to adjust within that. All the parties, whichever the party it is. Beyond that nobody can help and if there is a special case, any special issue, then they can make a request to you, which you can consider accordingly. Thank you Sir.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank you very much for giving me this opportunity. At the same time I thank the Hon'ble Chief Minister Saab for giving a detailed reply. However, there were many issues, which I could not raise or mention because of the very short time of six minutes that was allotted. Before putting forward my questions for clarifications, I want to come on record and say that I whole heartedly and fully support what Hon'ble Chief Minister Saab has said about giving ample chance to the treasury benches. Yes Sir, you should give them more chance. We are for it and we also want all the Members to participate in any discussion. At

the same time, even if it is a lone voice, it carries importance. People have elected the Government and given the responsibility to rule the State for five years. They have the majority. With the majority they have the authority to take decisions, make law and do whatever they think is best for the State and the country.

At the same time, the opposition also has a role to play. People have elected the Government with hundred seats. Yes, through hundred seats they have the majority. People have elected us only with seven seats. Yes, this is right but it is a fact that we have won in our place, you have won in your place and Congress won in their place. Everybody has a voice and everybody should get an opportunity. This is my fifth term as a Legislator and I have led my party for almost fifteen years. Now, it is going to be twenty years. I used to sit there, where Mr.Etela Rajendra Sir is sitting. From there my journey has come here but I know that for sure my journey will never end there nor I am interested to sit there or be there. I am very happy to be here but the only request is that we were given chance when Assembly was 295. When the Members were 295, I used to speak much longer than what I speak in this Telangana Legislative Assembly.

Sir, we say that we criticize the Government but criticism is not to let the Government down. It is the criticism for the sake of betterment of the people of the State. I am saddened, I am very sad to say that our tolerance levels are going down. Why can't we tolerate each other? Why can't we tolerate the criticism? You want to criticize me, criticize me. I am here to take it.

جناب اسپیکر صاحب (MR.SPEAKER): اکبر صاحب! آپ clarifications پوچھئے۔

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): دو منٹ دیجئے صاحب، یہ بولنا ضروری ہے کیونکہ سی ایم صاحب بھی اس سلسلہ میں بولے ہیں تو میں بھی بولنا چاہتا ہوں۔ اگر آپ اجازت دیں تو آپ کی بڑی مہربانی ہوگی۔

I want to say that -

آپ چھ منٹ، پانچ منٹ، ایک منٹ جو دے رہے ہیں، اس میں میں آپ سے درخواست کروں گا کہ بے شک ممبروں کی strength کے حساب سے وقت دیا جانا چاہئے اور treasury benches کو زیادہ وقت دیا جانا چاہئے۔ لیکن opposition benches کا بھی خیال کیا جانا چاہئے۔

Sir, is it realistic? Can I speak in five minutes? Can a Member speak in one minute? No Sir. Kindly understand that. My request to you is that give some realistic time. It is a very important issue. That is why I am not against it and I never criticize. I am the ally of the Government. I wanted to come for the rescue of the Government. I was saying that the Government has done many good things which have not been mentioned, that means am I criticizing the Government? No, I wanted the Government to showcase what they have done in this testing time. I wanted the Government to show how much hard work Hon'ble Minister for Health and Health Department have done.

I never criticize but at the same time I need some clarifications. Hon'ble Chief Minister Saab had given a long clarification but I need few more clarifications. The first and foremost thing, which I want to know from Hon'ble Chief Minister Saab is that what was the assistance provided by the Government of India to the State to fight against Covid-19 disease? What was the equipment given and what was the financial help given by the Government of India to the State? This is very important Sir.

Secondly, Hon'ble Chief Minister had spoken about Osmania Hospital. I want to reiterate my demand once again. We are against the demolition of Osmania Hospital.

عثمانیہ دواخانہ ہماری پہچان ہے۔ ہماری شان ہے۔ حیدرآباد کی ناک ہے۔ آپ خدا کے لئے عثمانیہ دواخانہ کو منہدم مت کیجئے۔ کئی پرانے heritage structures کو ہم زندہ رکھ سکتے ہیں۔ آج عثمانیہ دواخانہ کو منہدم کردیا جائے تو کیا کل باقی

کورٹ کو بھی منہدم کر دیں گے؟ وہاں بازو میں کھلی زمین ہے، اس پر نئی تعمیر کروائیے۔ وہ ایک heritage structure ہے، ایک پہچان ہے۔ میں کہوں گا کہ وہ پرانے شہر کا ایک jewel ہے۔ میں دردمندانہ اپیل کرتا ہوں اور درخواست کرتا ہوں کہ آپ عثمانیہ دواخانہ کو منہدم مت کیجئے۔ اس کی تزئین نو کیجئے اور اس کو زندہ رکھئے۔ اس کی عظمت کو بحال کیجئے۔ اس کی شان و شوکت جو ویران ہو چکی ہے، اس کو دوبارہ بحال کیجئے۔

Sir, I would also like to know from the Hon'ble Chief Minister about Bharat Biotech. It is in the second stage of the Covid-19 vaccine research. Sir, through you I would like to request the Hon'ble Chief Minister to call for a meeting and discuss about the share of vaccine for Telangana State.

ورنہ پھر حکومت ہند کی باتیں بولے گی اور ہمارے پاس سے سب کچھ چلا جائے گا۔ یہاں ٹیکہ بن رہا ہے، اس پر محنت ہو رہی ہے، یہاں سے نکل رہا ہے، لیکن ہم کو کچھ نہیں ملے گا۔ تو آپ بھارت بائیوٹیک والوں کو بلا کر بات کیجئے۔ ان کے ساتھ اجلاس طلب کیجئے۔

They are doing very good work. We should appreciate them for the work and research, which they are doing.

بھارت بائیوٹیک والوں نے تلنگانہ کو صحت کے نقشہ پر لایا ہے۔

It is a very big achievement Sir.

The fourth clarification is most important one. The Government has done whatever possible they could to fight against Covid-19 disease and treat patients. They have done so much and Hon'ble Chief Minister Saab has also said that but the people are losing confidence in the Government hospitals. We need to build up the confidence of the poor people for going and getting treated in Government hospitals. It is very important. Why is it that a covid-19 patient has the fear and scare to go to Government hospitals for treatment? We all need to work and build up the confidence and say not go to private hospitals and go to Government hospitals as they are treating well and good. We need to build up this confidence. This is very important Sir. Sir, I want to ask a major clarification.

2.50 మ. I thank the Hon'ble Chief Minister for saying that he would consider including of Covid treatment under Arogya Sree package. At present, Covid treatment is not included under the Arogya Sree package. If any patient goes to the hospital on some health problem, the doctors are scared to touch him. If they have to put a stent or perform any surgery they are postponing it until the Covid Screening report comes. Not the antigen test report, real RT-PCR report. I request you to kindly include some amount in that. This is very important. One more request I want to make is that many patients affected with Covid have lost their lives and they lost their savings as well because of the treatment in private hospitals. Any BPL person...

سی ایم ریلیف فنڈ سے اگر آپ غریبوں کے لئے کچھ رقم مقرر کر کے دے دیں گے تو انہیں بہت فائدہ ہوگا۔ آج غریب لوگ معاشی طور پر بہت پریشان ہیں۔ انہیں کھانے کو کھانا نہیں ہے۔ انہیں نوکری نہیں ہے۔ وہ قرضوں میں مبتلا ہیں۔ ان کی بچت چلی گئی ہے۔ اگر آپ ایسا کریں تو ان کی کچھ مدد ہو سکتی ہے۔

Sir, during this covid period, there was crisis and crisis was being created.

کہا گیا کہ دواخانوں میں آکسیجن کی قلت ہوگی۔

If second wave comes, we should see that oxygen shortage does not take place. Lastly, I would like to say that -

آپ مجھ سے بولیں گے کہ اکبر صاحب تنقید کر رہے ہیں۔ میں تنقید نہیں کر رہا ہوں۔ میں یہ بتانا چاہ رہا ہوں کہ کیا attitude ہے۔ آپ دیکھئے منسٹر صاحب کے Statement میں صفحہ نمبر 2 پر آکسیجن بیڈس کے بارے میں کہا گیا ہے کہ

10,000 oxygen beds have been created.

Medical and Health Bulletin, which we submit in the High Court and also to the Press. The total oxygen beds are 5861.

آپ اپنے نوٹ میں 10,000 بول رہے ہیں۔ ہائی کورٹ کو ہم روزانہ جو دے رہے ہیں، اس میں 5,000 بتا رہے ہیں۔ آپ بتائیے کہ اس میں صحیح کون سا ہے۔

I am sure that it is not the mistake of the Minister or the Government. It is the mistake of the bureaucrats sitting there. They embarrass the Government. They do not take it seriously.

تو میں یہ بات کہنا چاہ رہا ہوں۔ آپ نے کام کیا ہے، لیکن آپ اس کام کو بیان کیوں نہیں کرتے؟ آپ نے اس دور میں جو خدمت کی ہے، اس کو بیان کیوں نہیں کرتے؟

Speaker Sir, through you I would like to request the Hon'ble Chief Minister, we have many municipal markets.

لاک ڈاؤن کے عرصہ میں یہ بازار بند تھے۔ اس عرصہ کا کرایہ ادا کرنے کے لئے ان کو مجبور کیا جا رہا ہے۔

Please exempt that rent. Sir, in this lockdown period, with regard to power tariff bill, because of the lockdown, the meter readers of Electricity department did not visit the houses for meter reading and issued power bills. It is their mistake that they did not come but they made the consumers pay the penalty due to change in slab rate. This is unfair.

اس کو پورا slab بنا دیا گیا جو آگے بڑھ کر چلا گیا۔ غریب کی نوکری نہیں ہے۔ اسے کھانے کو کھانا نہیں ہے۔ چھوٹے سے گھر میں جہاں پر 500, 800, 1,000 روپئے کا بل آتا تھا، وہاں پر چار، چار ہزار روپئے کا بل آیا، اور بعض کو دس ہزار، بیس ہزار اور ایک لاکھ روپئے کا بھی بل آیا۔

Kindly look into that Sir. It is very important.

صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے ایک اور گزارش کروں گا کہ ٹیکسی والوں کو روڈ ٹیکس وغیرہ ادا کرنا پڑتا ہے۔

The Governments' in other states have exempted them.

یہ بھی غریب لوگ ہیں۔ ان کی ٹیکسیاں بند تھیں۔ ابھی بھی وہ لوگ ٹیکسی نہیں چلا رہے ہیں۔ اوبر ہونے دیجئے، اولا ہونے دیجئے، یہ جتنے بھی ٹیکسی والے ہیں، ان کے جو بھی ٹیکس ہیں، اگر آپ ان کو معاف کر دیں گے تو بہت اچھا ہوگا۔ میں پھر سے آپ سے یہی کہوں گا کہ آپ بھارت بائیوٹیک والوں کو بلائیے۔ میں سی ایم صاحب سے کہوں گا کہ میں نے تنقید نہیں کی۔ میری تنقید ہر وقت برائے تعمیر رہتی ہے۔ آپ میرے دوست ہیں۔ میں آپ کی عزت اور آپ کا احترام کرتا ہوں۔ ہم آپ کو قدر کی نظر سے دیکھتے ہیں۔ آج میں ریکارڈ میں آ کر کے ٹی آر صاحب کا شکریہ ادا کروں گا۔ اس واسطے کہ۔۔۔

I made a representation to him a year back stating that -

یہ اوقافی زمین ہے تو کے ٹی آر صاحب رنگا ریڈی کلکٹر صاحب سے بات کر کے ہم کو پچاس ایکڑ زمین دلوائے تھے۔ کوویڈ سے مرنے والوں کو لوگ قبرستانوں میں دفنانے نہیں دے رہے تھے۔ اس وقت یہی قبرستان جو کے ٹی آر صاحب نے دلوایا تھا، وہ کام آیا۔ ہم نے اس میں 310 مسلم میتوں کی تدفین کی۔ میں اس کے لئے ان کا شکریہ ادا کرتا ہوں۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بات بھی بتانا چاہتا ہوں کہ آپ ہمارے ہیں اور ہم آپ کے ہیں، ہم برابر لڑیں گے اور تنقید کریں گے، لیکن اس کا مطلب یہ نہیں ہے کہ ہم آپ سے دور ہوں گے۔ آج میں ریکارڈ میں آ کر کہتا ہوں کہ ہر کوئی کہتا تھا کہ سکریٹریٹ کی دونوں مساجد نہیں بنیں گی۔ لیکن مجلس کو، میرے صدر بیرسٹر اویسی صاحب کو اور مجھ کو یقین تھا کہ وہ دونوں مساجد بنیں گی اور ہمارا سی ایم ان مسجدوں کو بنائے گا۔ ہم نے جا کر ملاقات کی تو انہوں نے ایک منٹ نہیں لیا اور کہا کہ جو بھی ہوا، غلط ہوا، مجھے افسوس ہے اس بات کا اور مجھے خراب لگا۔ پورے حالات بتائے اور بولے کہ آپ کہاں بنوانا چاہتے ہیں بولئے۔ ہم نے کہا کہ صاحب! وہ دونوں مساجد جہاں تھیں، ہم وہیں بنانا چاہتے ہیں۔ تو سی ایم صاحب نے کہا کہ بالکل بنائیے، جہاں وہ مسجدیں تھیں، وہیں بنائیے۔ غلطی ہوئی، مجھے افسوس ہے۔ پھر اس کے بعد سی ایم صاحب نے کہا کہ اکبر بھائی، ایک مسجد ادھر تھی اور ایک مسجد ادھر تھی۔ دونوں کے درمیان جگہ ہے۔ درمیان میں کچھ نہیں آنا چاہئے۔ آپ پوری زمین لے لیجئے۔ تو ہم جانتے ہیں کہ کسی کو یقین ہو یا نہ ہو، ہم کو یقین ہے کہ آپ برابر مسلمانوں کے ساتھ انصاف کریں گے، آپ ہماری آواز کو سنیں گے اور جو صحیح چیز ہے، اس کو قبول کرتے ہوئے اس پر عمل کریں گے۔ اگر آج آپ کہیں کہ میں حکومت پر تنقید کر رہا ہوں تو نہیں، میں حکومت پر تنقید نہیں کر رہا تھا، اس واسطے کہ یہ حکومت میری ہے اور میں آپ کے ساتھ ہوں۔ حکومت کی کامیابی کو بتانے میں جو ناکامی ہوئی، اس کو اجاگر کر رہا تھا۔ تو میں امید کرتا ہوں کہ سی ایم صاحب میرے اٹھائے گئے مسائل پر ضرور توجہ دیں گے اور یہ بھی امید کرتا ہوں کہ آپ آروگیہ سری، بی پی ایل خاندانوں، ٹیکسی والوں اور بلدیہ کے کرایوں کے بارے میں ہمدردانہ غور کریں گے۔ شکریہ صاحب۔

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆర్థిక సహాయం గురించి అడిగారు. దీని గురించి తెలుగులో కరెక్ట్ చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి వచ్చిన ఆర్థిక సహాయం ఏమిటంటే, శుష్క ప్రియాలు – శూన్య హస్తాలు.

3.00 మ.

اس کو اگر اردو میں بولیں تو مرکزی حکومت سے ہمیں کوئی خاص تعاون نہیں ملا۔ اس دوران جو پیسے نیشنل ہیلتھ مشن کی جانب سے جاری ہوئے، وہ عام releases ہیں۔ وہ صرف 256 کروڑ روپئے ہیں۔ 90 کروڑ روپئے الگ سے دئے گئے ہیں۔ معلوم نہیں کہ آیا اس کی کٹوتی کی جائے گی یا اس کو ہمارے بجٹ کے ساتھ جوڑا جائے گا۔ وہ آخر میں معلوم ہوگا۔ اس کے سوا کچھ نہیں ہے۔ اس کے علاوہ کچھ تعاون نہیں ملا۔ اس وقت ہمارے ملک میں نہ مرکز کے پاس اور نہ کسی ریاست کے پاس، کہیں پر بھی وینٹی لیٹرس نہیں تھے۔ ہم نے اپنی کوشش سے 700-800 وینٹی لیٹرس خرید لئے۔ مرکزی حکومت نے 647 وینٹی لیٹرس دئے۔ وہ اس کی قیمت ہمارے بجٹ میں سے لے رہے ہیں۔ اس طرح سے ہمیں الگ سے کچھ بھی نہیں دیا گیا۔ ایک بھی مفت میں نہیں دیا گیا۔ تو اس طرح مرکز کی جانب سے ہم سے وصول کیا جا رہا ہے۔ پتہ نہیں آخر میں وہ کیا کرنے والے ہیں۔ یہ ایک حقیقت ہے۔ These are accounts which are auditable. اس میں کوئی جھوٹ بھی نہیں بول سکتے۔ What assistance is received, will go to the CAG also. وہ حقیقت میں نہیں کے برابر ہے۔ کچھ نہیں آیا ہے۔ باتیں بہت کی گئیں، لیکن پیسہ کچھ بھی نہیں ملا۔ ہم نے کچھ راستے بتائے تھے لیکن ان کو بھی ماننے سے انکار کر دیا گیا۔ ہم نے کچھ اضافہ کرنے کی بات کی تھی، لیکن اس کو بھی نہیں مانا گیا۔ ہم نے loan restructuring کرنے کی درخواست کی گئی، لیکن اس کو بھی بالکل نہیں مانا گیا۔ ناک کھینچ کر ہم سے وصول کیا جا رہا ہے۔ ریاست پر جتنے بھی بینکوں کا قرضہ ہے، ان کو restructure کرنے کے لئے بھی نہیں مانا گیا۔ ہم نے FRBM بڑھانے کی بات کی، لیکن اس کو بھی نہیں مانا گیا۔ بڑھائے لیکن اس میں ایک شرط لگا دی کہ آپ power reforms پر عمل کرو تب ہی ہم دیں گے۔ فلاں کام کرو تو دے دیں گے۔ اس پر بھی پابندیاں لگا دی گئیں۔

కేంద్ర ప్రభుత్వం నుండి మనకు అందిన సహాయం గురించి గౌరవ సభ్యులు అడిగారు. వారు చేసిన సహాయం ఏమీ లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే శుష్క ప్రియాలు – శూన్య హస్తాలు. వాళ్లు ఇచ్చింది కేవలం రూ.265 కోట్లు. అది కూడా మామూలుగా మనకు రావలసిన వాటా క్రిందనే. ఇంకొక రూ.90 కోట్లు ఇచ్చారు. దానికి కూడా లెక్క అడుగుతారు. వెంటిలేటర్స్ ఇచ్చారు, మళ్లీ మన కోటాలో కట్ చేశారు. మనం సొంతంగా 200 వెంటిలేటర్లు కొనుక్కున్నాము. కేంద్రం అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లే మనకు కూడా ఇచ్చారు. అంతే తప్ప, తెలంగాణకు ప్రత్యేకంగా ఏమీ ఇవ్వలేదు. మనకు రావలసిన గ్రాంటు నుండి ఆ మొత్తాన్ని కట్ చేస్తున్నారు. అంతకు మించి కేంద్రం ఏమీ సహాయం చేయలేదు. ఇప్పటివరకు ఏమీ చేయకపోగా, ఉల్టా ఇక్కడికి వచ్చిన కేంద్ర మంత్రులు కథలు చెప్పి, పోతుంటారు. అలా చేయకుండా ఉంటే మంచిది. వాళ్ల పరువే పోతుంది. ఎందుకంటే లెక్కలు అడిగినప్పుడు మేము అన్ని వివరాలు బయటపెడతాము కాబట్టి that is the assistance which has come, nothing else.

ہم جو بھی کر رہے ہیں، ہمارے بل پر اور ہماری طاقت پر کر رہے ہیں۔ اس طرح سے کام چل رہا ہے۔ ہم ضرور بھارت بائیو ٹیک سے بات کریں گے۔ وہ لوگ ہم سے مل کر بھی گئے۔ ضرور اگر home state میں ٹیکہ بنتا ہے تو پہلی ترجیح ہمیں ملے گی۔ اس میں کوئی شک نہیں ہے۔ We are ensuring that. بھٹی وکرمارکا صاحب نے بھی آروگیہ شری کے بارے میں کہا ہے۔ ہمارے ممبرس بھی اس کے بارے میں کہہ رہے تھے۔ میں ضرور اس کو examine کرتا ہوں۔ It is a very sympathetic matter. لیکن آپ نے جو بات کہی، وہ اچھی بات ہے کہ اگر غریب سے غریب لوگ بھی خانگی دواخانوں میں علاج کروائیں تو ان کی برداشت سے باہر ہے۔ اگر آپ کے علم میں کوئی ایسا معاملہ ہو تو ہمارے پاس بھیجئے۔ ہمارے ایم ایل ایز روزانہ درخواست دیتے رہتے ہیں۔ آپ بھی اسی طرح بھیجئے۔ سی ایم ریلیف فنڈ میں پیسے ہیں۔ میں liberally دیتا ہوں، یہ آپ جانتے ہیں۔ آپ کی نظر میں ایسا کچھ ہے تو آپ میرے پاس بھیج دیجئے۔ میں وہ فیصلہ اس کو منظور کروں گا کیونکہ وہ میرے اختیار میں ہے۔ آکسیجن میں کمی کسی بھی قیمت پر نہیں آنے دی جائے گی۔ ہم اس کو یقینی بنائیں گے۔ باہر جو بھی کہا جا رہا ہے وہ غلط ہے۔ ہو سکتا ہے کہ وہ خانگی لوگوں کا کام ہو۔ میں اس طرح سے سمجھتا ہوں۔ وہ غلط بات ہے۔ ہم پوری طرح سے تیار ہیں۔ آپ نے آکسیجن بیڈس کی بات کی۔ مارچ سے لے کر اب تک ہم

8,000 آکسیجن بیڈس بنائے۔ اس سے پہلے کچھ تھا ہی نہیں۔ Show-piece کی طرح تھا۔ What I told the Department is کہ صرف کورونا ہی نہیں، کل کو کوئی اور بیماری جیسے سوائن فلو یا موسمی بخار وغیرہ آسکتا۔ اگر ہم نے infrastucture بڑھایا تو ہم فائدہ ہی میں رہیں گے۔ تو میں نے بڑھاتے جانے ہی کے لئے کہا۔ ہائی کورٹ میں بھی اسٹیج والا معاملہ تھا۔ ہم دونوں کو الگ الگ کرکے بتا رہے ہیں۔ خاص کورونا وارڈس کے لئے آکسیجن بیڈس کتنے ہیں، باقی جو دوسری بیماریوں کے لئے علاج ہے، اس میں کرنے کے لئے کتنے ہیں، دونوں کو ملا کر اگر کہا جائے تو آج ان کی تعداد دو ہزار سے زیادہ ہے۔ میں آپ کو یقین دلاتا ہوں کہ آگے بھی ہم ایسے ہی کریں گے۔ میں نے تو پرائمری ہیلتھ سنٹرس میں بھی آکسیجن بیڈس کا انتظام کرنے کے لئے کہا تاکہ کسی بھی قیمت پر اگر کوئی بھی وبا آجاتی ہے تو ہم اس سے مقابلہ کرنے کے قابل رہیں گے۔ میں آپ کو اس بات کا بھی یقین دلاتا ہوں کہ اگلے بجٹ میں جیسا کہ مرکز اور ساری ریاستوں کی سرکاروں نے محسوس کیا، صحت کے بجٹ میں اضافہ کیا جائے گا۔ مرکز کیا کرتا ہے، مجھے نہیں معلوم، لیکن ریاستوں میں ہیلتھ کے بجٹ میں اضافہ کرنے کی کافی مانگ ہے اور اس کی سخت ضرورت بھی ہے۔ ہم اسی طرح اس کو دیکھیں گے اور بجٹ میں اضافہ کرنے کی پوری کوشش کریں گے۔ دوسری بات یہ ہے جو آپ زیادہ بہتر جانتے ہیں کہ حیدرآباد میں ہم نے بستی دواخانے شروع کیے It is a very good initiative.- حیدرآباد میں ایک بھی بستی دواخانہ نہیں تھا، صرف پچاس ہیلتھ سنٹرس تھے۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్ష, చాలా అంశాల గురించి వివరణ ఇచ్చారు. అయితే ఈ కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించి ఒక సూచన చేశాను. కార్పొరేట్ ఆసుపత్రులలో బిల్లును వేయడానికి రాష్ట్రంలో ఉన్న సీనియర్ అధికారితో ఒక "Bills Fixation Committee", అంటే టాస్క్‌ఫోర్స్ లాంటి కమిటీ వేసి, నిరంతరం పర్యవేక్షిస్తుంటే తప్ప, లాభం లేదు. ఎందుకంటే అక్కడ విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. నిన్ననో, మొన్ననో పేపర్లో వచ్చింది. శ్వేతారెడ్డి అనే ఒక గ్రూప్-2 అధికారికి వైద్యం చేసినందుకు యశోదా ఆసుపత్రివాళ్లు 29 లక్షల రూపాయలు రాబట్టి, చివరికి ఒక శవంగా ఆమెను బయటకు పంపించారని. కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే ఈ కరోనా మూలంగా నష్టపోయినటువంటి ప్రైవేటు టీచర్లు, చిరు వ్యాపారులు, మెకానిక్‌లు, డ్రైవర్లు వంటి వారందరికి కొంత ఆర్థిక సహాయం చేసే విషయంలో కొంత ఆలోచన చేసి, వారి కొరకు కొంత ప్యాకేజి లాంటిది ప్రకటిస్తే కొంత మేలు జరుగుతుంది. ఈ రెండు అంశాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

3.10 మ. **శ్రీ కె. చంద్రశేఖర రావు:-** అధ్యక్షా, మల్లు భట్టి విక్రమార్కగారు సూచించిన రెండు సూచనలు చాలా అమూల్యమైనవి. పాజిటివ్‌గా చెప్పారు. అందులో ఏమీ నెగిటివ్ లేదు. కార్పొరేట్ ఆసుపత్రుల మీద నిఘా ఉండాల్సిందే. వైద్యశాఖ మంత్రి రాజేందర్‌గారి మీద నేనే ఒకరోజు కోపం చేసి ఇక్కడ ఏమైనా ఉంటే నేనే ఎదుర్కొంటానని చెప్పి రెండు రోజులు హుజూరాబాదు వెళ్లి రమ్మని పంపించాను. మనిషి మూడీ అయిపోయి మైండ్ కరాబ్ అయిపోతుందేమోనని అందరూ భయపడ్డారు. పొద్దున లేస్తే, పడుకునే వరకు కరోన కరోన అనే పరిస్థితుల్లో ఆయన ఉంటే, రెండు రోజులు నీ నియోజకవర్గానికి వెళ్లి వస్తే, కొంచెం ఫ్రీ అవుతావని చెప్పి పంపించాను. ఆయనకు దేవుడు ఎంత శక్తి ఇస్తే అంత శక్తి మేరకు పని చేశారు. ప్రైవేటు ఆసుపత్రులు చికిత్స అందించే విషయంలో కొన్ని రోజులు ఆపడం జరిగింది. హైకోర్టు తీర్పు వచ్చాక ప్రైవేటు ఆసుపత్రులు కరోన చికిత్స అందించడం మొదలు పెట్టారు. సభ్యులు మల్లు భట్టి విక్రమార్కగారు చెప్పినట్టుగా ప్రైవేటు ఆసుపత్రుల వారు దుర్మార్గంగా డబ్బులు సంపాదించి ఏం చేస్తారో అర్థం కావడంలేదు. బాధ కూడా కలుగుతుంది. ఇటువంటి విపత్కరమైన పరిస్థితుల్లో వారి బాధ్యతను నిర్వర్తించాల్సింది పోయి, ఈ సమయంలో శవాలను పెట్టుకుని గందరగోళం చేసి ప్రజల నుండి లక్షలకు లక్షలు పీడించడం ధర్మం కాదు. భట్టి విక్రమార్కగారికి తప్పకుండా నేను హామీ ఇస్తున్నాను. ఎవరైనా గానీ, ఏ ఆసుపత్రి అయినా గానీ, తప్పకుండా కఠినమైన చర్యలు తీసుకుంటాము. లోకమంతా అల్లాడి చస్తూ ఉన్న సమయంలో డబ్బులు సంపాదించడానికి ఈ

బీమారే దొరికిందా? ఇది చాలా దుర్మార్గం. ఈ విషయంలో మంత్రిగారు కూడా కొన్ని చర్యలు తీసుకున్నారు. భట్టి గారు ఇచ్చిన సలహా వందశాతం అమూల్యమైనది. ఒక సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌తో టాస్క్‌ఫోర్స్ వేసి వాళ్ల రిపోర్టు కూడా తీసుకుంటాము. తప్పకుండా వాటి ఫలితాలను వారానికి ఒకసారి ప్రతిపక్ష పార్టీలకు పంపించమని వైద్యారోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ విధంగా అన్ని పార్టీల నేతలు తనిఖీలు చేయడం వలన ప్రైవేటు ఆసుపత్రుల వారికి కొంత భయం కూడా ఉంటుంది. టాస్క్‌ఫోర్స్ వేసి, టాస్క్‌ఫోర్స్ చేసిన అబ్జర్వేషన్లను సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీగారికి, మల్లు భట్టి విక్రమార్క గారికి రాజాసింగ్ గారికి వైద్య శాఖా మంత్రిగారు అధికారికంగా వారానికి ఒకసారి నివేదిక పంపిస్తారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు సూచించిన మరో సూచన కూడా చాలా మంచిది. కరోన విషయంలో నష్టపోయిన వారికి కొంత చేయూతను ఇస్తే మంచిదని వారు అన్నారు. ఈ విధంగా చేయడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కేంద్రం నుండి 20 లక్షల కోట్ల రూపాయల ప్యాకేజి వస్తుందని ఎదురు చూస్తూ ఉన్నాము. చూసీ చూసీ కళ్లు పోతున్నాయి. ఆ ప్యాకేజి వస్తే ఎవరికైనా ఇద్దామని అనుకున్నాము. నిన్న కూడా మున్సిపల్ మంత్రిగారు వీరంతా ''ముద్ర'' రుణాల గురించి రెవ్యూ జరిపినట్లున్నారు. అది అంత సంతృప్తికరంగా జరుగుతుందని నాకు కనపడడంలేదు. నేను విసిగిపోయి వదిలేశాను. కానీ, శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు చెప్పారు కాబట్టి, దానిని మరల ఒకసారి రెవ్యూ చేస్తాం. అందులో పస ఏమైనా ఉందా లేదా అనే విషయాన్ని చూడాలి. నేను అక్బరుద్దీన్ ఒవైసీ గారిని కోరినట్టే భట్టి విక్రమార్కగారిని కూడా కోరుతున్నాను. మీరు కూడా ఒక ఉత్తరం పంపించండి. ఏమి చేయాలనే విషయంలో ఒక ఆలోచన వస్తే, ఆ మ్యాటర్‌ను నేను ఎగ్జామిన్ చేయించి ఎంతో కొంత, మనకు ఉన్నంతలో కొంతైనా సహాయం చేయడానికి ప్రయత్నం చేద్దాం. సహాయం చేయడానికి మీ దృష్టిలో ఏ స్థాయి వారు ఉన్నారు, ఎవరు ఉన్నారు, అంటే, పూర్తిగా ఆర్థిక పరిస్థితుల వలన పూర్తిగా కోలుకోలేకుండా ఉన్నారా, ఒకవేళ ఆ విధంగా ఉంటే గనుక వారిని మానవతా దృక్పథంతో ఆలోచిస్తాం. తప్పకుండా ఈ రెండు మంచి సూచనలు చేశారు. ఈరోజు సాయంత్రం సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్‌తో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రతి ఏడవ రోజు అన్ని పార్టీలకు Health Minister will send a Report.

మీరందరూ సమాజం పట్ల బాధ్యత ఉన్నవాళ్లే. లేదని మేము అనడంలేదు. కానీ, ఇప్పుడు మీరు మాట్లాడిన విధంగా మాట్లాడితే బాగుంటుంది. మేము కూడా చేయడానికి సిద్ధంగా ఉంటాము. కానీ, మొత్తమే కాలిపోయింది, కాలిపోయింది, కథ అయిపోయింది అని బయట అనేటప్పటికీ, మంత్రి, సిబ్బంది నర్వస్ అయిపోతారు. ఈ సమయంలో మనం ఒకరికొకరు ధైర్యం చెప్పుకుని, సమాజానికి కూడా ధైర్యం చెప్పి ముందుకు తీసుకుపోవాల్సిన సమయమిది. ఈ వ్యాధి అనేది ఒక రాష్ట్రానికి, ఒక దేశానికి రాలేదు. The entire human Community is suffering. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోనే వస్తే, మీరు చెప్పింది సబబు. కానీ, కాదు. Definitely, Telangana State is on the better footing. I once again reiterate that Telangana State is on the better footing in controlling this pandemic. అందువలన మనకు మనమే తక్కువ చేసుకునే అవసరం లేదు. ఎమ్ఐఎమ్, కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీల వారు వైద్యారోగ్య శాఖ మంత్రిగారిని అప్రిషియేట్ చేశారు. అందుకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. సమయం మూడు గంటలు దాటింది. షుగర్ లెవెల్ తగ్గితే కష్టమౌతుంది. కాబట్టి, దయచేసి తమరు విముక్తి కలిగించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Short Discussion on Coronavirus is over.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY): صاحب! سکریٹریٹ کی مساجد کے تعلق سے اگر اعلان کیا جائے تو مہربانی ہوگی۔

جناب کے۔ چندر شیکھر راؤ(JANAB K.CHANDRASHEKAR RAO): جہاں پہ مساجد تھیں، ان لوگوں نے یا نقصان پہنچانے کا کسی کا منشا نہیں تھا۔ یہ میں صاف بتا رہا ہوں۔ وہاں ایک مندر بھی تھا۔ ان عمارتوں کو منہدم کرنے کا ہمارا منشا نہیں تھا۔ میں سب سے بڑا بھگت ہوں اور بھگوان کو مانتا ہوں۔ یہ دنیا جانتی ہے۔ ایک بھگوان کو ماننے والا دوسرے مذہب کے بھگوان کو مانتا ہے۔ یہ بھی دنیا جانتی ہے۔ میں نے جہاں دو مساجد تھیں، دونوں مساجد وہیں پہ بنائیں گے۔ اس کا میں باضابطہ تیقن دیتا ہوں۔ وہی نہیں بلکہ کچھ زیادہ زمین بھی دے رہے ہیں۔ دونوں مساجد کے بیچ میں جو خالی جگہ ہے، وہ بھی میں وہاں کے امام صاحب کے لئے الاٹ کرتا ہوں اور اس کو وقف بورڈ کے حوالے کر دیتا ہوں۔ جلد سے جلد دو مسجد پھر بنیں گی۔ ان شاء اللہ first class بنیں گی۔ اور مندر بھی بنے گا۔ اس دوران ہمارے عیسائی بھائی بھی آئے اور کہا کہ سکریٹریٹ ہے اور وہاں ہمارے لوگ بھی ہیں تو ہمارے لئے بھی چرچ بنا کر دو، ہم بھی عبادت کریں گے۔ میں نے کہا کہ بالکل بھائی۔ کرسچن بھائیوں کے لئے ایک چرچ بھی بنایا جائے گا۔ اس طرح سے وہاں پر ایک مندر اور ایک چرچ بنے گا اور جو دو مساجد تھیں، بلاشبہ دونوں کے دونوں بنیں گی۔ اس میں کسی کو شک کرنے کی ضرورت نہیں ہے۔

MR.SPEAKER:- The House is adjourned to meet at 10.00 A.M. tomorrow i.e., on Thursday, the 10th September 2020.

(The House then adjourned at 3.15 P.M. to meet again at 10.00 A.M. on Thursday, the 10th September 2020)

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."